The Largest Circulated Telugu Daily

వరంగల్ వార్త



మంగళవారం 9, మార్చి 2004 20 పేజీలు

## రఘునాథపల్లిలో ర్యాలీ

రఘునాథపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఇక్కడ మహిళల ర్యాలీ నిర్వహించారు. ఎంపిటిసి ఎడ్ల బాలమ్మ మాట్లాడుతూ మహిళలకు చట్ట సభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ర్యాలీని సర్పంచ్ శంకర్‌రావు ప్రారంభించగా రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం, వెలుగు సమాఖ్య మహిళలు గాదె జసింత, వెలుగు సి.సి బిక్షపతి, హైస్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## బ్యాంక్ తోడ్పాటుతో మహిళాభివృద్ధి : కెజిబి చైర్మన్

జనగామ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త) : రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందుతోందని, తమ బ్యాంక్ ద్వారా వారికి యేటా మార్చి 8న వ్యాపార రుణాలు ఇస్తూ తోడ్పాటు అందిస్తున్నామని కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ జగన్మోహన్ అన్నారు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో వేలాదిమంది మహిళలతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం కార్యాలయ ఆవరణలో సొసైటీ అధ్యక్షురాలు మేకల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ఇప్పటికి ఈ సొసైటీకి రూ.3.19 కోట్లు రుణంగా ఇచ్చామన్నారు.

నాబార్డ్ ఎజిఎం మాట్లాడుతూ స్త్రీలు సాధించాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు జలపతిరావు, ఆదినారాయణలు మాట్లాడుతూ మహిళా రైతులకు మెళకువలను వివరించారు. సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ టి.ఎస్ రావు, రామారెడ్డి, కృష్ణారావు, డిఆర్.రావు, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మర్రి పాపిరెడ్డి, అఖిల భారత ప్రజాతంత్ర డివిజన్ కార్యదర్శి అహల్య, సంస్థ సిఇఓ సుంకరి యాదగిరి, కో ఆర్డినేటర్ లక్ష్మణ్, బ్యాంక్ మేనేజర్ పోగుల కవిత, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

28-11-2003


# ఈనాడు వరంగల్

శనివారం 29 నవంబరు 2003 ★ 16 పేజీలు

శనివారం 29 నవంబరు 2003 ఈనాడు వరంగల్


## కరవు ప్రాంత ప్రజలకు పాడి పరిశ్రమ చక్కటి జీవనోపాధి

### డి.ఆర్.డి.ఎ. పి.డి. చిరంజీవులు

జనగామటౌన్, నవంబరు 28 (న్యూస్‌టుడే): నిత్యం కరవుతో అలమటిస్తున్న జనగామ లాంటి ప్రాంత ప్రజలకు పాడి పరిశ్రమ చక్కటి జీవనోపాధినిస్తుందని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ టి.చిరంజీవులు అన్నారు. శుక్రవారం శామీర్‌పేట శివారులో జరిగిన రుద్రమదేవి మహిళ మాక్స్ సొసైటీ ప్రతినిధుల సమావేశానికి ఆ సొసైటీ అధ్యక్షులు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రుద్రమ దేవి మాక్స్ నిర్వహిస్తోన్న అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంత పొదుపు సంఘాలకు మంచి స్ఫూర్తినిస్తోందన్నారు. మహిళలు పొదుపు చేయడం వరకే పరిమితం కాకుండా నిధుల్ని ఖర్చు చేసి మరింత ఆర్థికాభివృద్ధి సాధించే విధానాల్ని తెలుసుకోవాలన్నారు. జనగామ ప్రాంతంలో మహిళల్ని పాడి పరిశ్రమ పట్ల ప్రోత్సహించేందుకు కృషి చేయాలని రుద్రమదేవి సంస్థ నిర్వాహకుల్ని కోరారు. పాడి గేదెల్ని కొనుగోలుకు డి.ఆర్.డి.ఏ నుంచి రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. జిల్లాలో మినీ డెయిరీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించనున్నామన్నారు. జిల్లా కేంద్రంలో రు.3 కోట్లతో పాల పౌడర్ తయారు చేసే పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల పాల మార్కెటింగ్‌కు సజావుగా జరుగుతోందని తెలిపారు. రుద్రమాదేవి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధాశ్రమ భవనానికి ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రయత్నిస్తానన్నారు. రుద్రమాదేవి పొదుపు సంఘ సభ్యులకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షను అందేలా చూస్తానన్నారు. ఈ సమావేశంలో ఆ సంస్థ సీఈవో యాదగిరి, కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, బ్యాంకు మేనేజర్ కవిత, బోర్డు డైరెక్టర్లు సూపర్‌వైజర్లు కవిత, ఇందిర, వరలక్ష్మి, వసంత, సుజాత, శోభ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డిఏ పీడీ చిరంజీవులు

28-11-2003

# ఈనాడు వరంగల్

శనివారం 29 నవంబరు 2003 ★ 16 పేజీలు

శనివారం 29 నవంబరు 2003 ఈనాడు వరంగల్

## కరవు ప్రాంత ప్రజలకు పాడి పరిశ్రమ చక్కటి జీవనోపాధి

### డి.ఆర్.డి.ఎ. పి.డి. చిరంజీవులు

జనగామటౌన్, నవంబరు 28 (న్యూస్‌టుడే): నిత్యం కరవుతో అలమటిస్తున్న జనగామ లాంటి ప్రాంత ప్రజలకు పాడి పరిశ్రమ చక్కటి జీవనోపాధినిస్తుందని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ టి.చిరంజీవులు అన్నారు. శుక్రవారం శామీర్‌పేట శివారులో జరిగిన రుద్రమదేవి మహిళ మాక్స్ సొసైటీ ప్రతినిధుల సమావేశానికి ఆ సొసైటీ అధ్యక్షులు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రుద్రమ దేవి మాక్స్ నిర్వహిస్తోన్న అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంత పొదుపు సంఘాలకు మంచి స్ఫూర్తినిస్తోందన్నారు. మహిళలు పొదుపు చేయడం వరకే పరిమితం కాకుండా నిధుల్ని ఖర్చు చేసి మరింత ఆర్థికాభివృద్ధి సాధించే విధానాల్ని తెలుసుకోవాలన్నారు. జనగామ ప్రాంతంలో మహిళల్ని పాడి పరిశ్రమ పట్ల ప్రోత్సహించేందుకు కృషి చేయాలని రుద్రమదేవి సంస్థ నిర్వాహకుల్ని కోరారు. పాడి గేదెల్ని కొనుగోలుకు డి.ఆర్.డి.ఏ నుంచి రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. జిల్లాలో మినీ డెయిరీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించనున్నామన్నారు. జిల్లా కేంద్రంలో రు.3 కోట్లతో పాల పౌడర్ తయారు చేసే పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల పాల మార్కెటింగ్‌కు సజావుగా జరుగుతోందని తెలిపారు. రుద్రమాదేవి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధాశ్రమ భవనానికి ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రయత్నిస్తానన్నారు. రుద్రమాదేవి పొదుపు సంఘ సభ్యులకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందేలా చూస్తానన్నారు. ఈ సమావేశంలో ఆ సంస్థ సీఈవో యాదగిరి, కోఆర్డినేటర్ తాళ్ళ లక్ష్మణ్, బ్యాంకు మేనేజర్ కవిత, బోర్డు డైరెక్టర్లు సూపర్‌వైజర్లు కవిత, ఇందిర, వరలక్ష్మి, వసంత, సుజాత, శోభ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు

12/03/04

వార్త

# 'రుద్రమ' ద్వారా రూ.10.85 లక్షల రుణాలు

నర్మెట, మార్చి 11(ప్రభాతవార్త) : జనగామ రుద్రమ మాక్స్ సొసైటీ ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు రూ.10,85 లక్షలు రుద్రమ మహిళా పొదుపు గ్రూపులకు రుణాలు పంపిణీ చేసినట్లు నర్మెట ఏరియా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం ఇక్కడ ఆమె 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మండలంలోని అమ్మాపురం, ఆగాపేట, నర్మెట, హన్మంతాపూర్, బొమ్మకూర్, వెల్దండ, అక్కరాజుపల్లి, పోతారం, మచ్చుపహాడ్, గండిరామారం గ్రామాలకు గొర్రెలు, పాడిగేదెలు, పండ్ల దుకాణాలు, కిరాణం షాపుల వంటి జీవనోపాధి సౌకర్యాలకు రుణాలను అందించినట్లు తెలిపారు.

ఈనాడు
వరంగల్

★ 16 పేజీలు

బుధవారం 19 నవంబరు 2003



# సంక్షేమ పథకాల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్

జనగామ, నవంబరు 18 (న్యూస్‌టుడే):జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్‌ల ద్వారా జనగామ నియోజకవర్గంలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ పథకాల ప్రగతిని జిల్లా కలెక్టర్ శివశంకర్ మంగళవారం పరిశీలించారు. రఘునాథపల్లి మండలం మేకలగట్టులో, లింగాలఘనపురం మండలం వడిచర్లలో పాడి పరిశ్రమ అభివృద్ధి-స్వయం. పోషకతలో భాగంగా పంపిణీ చేసిన యూనిట్లను పరిశీలించారు. అనంతరం జనగామ పాలశీతలీకరణ కేంద్రంలో రైతు భవనాన్ని పరిశీలించారు. పాలశీతలీకరణ కేంద్రం ప్రగతిని సమీక్షించారు. ఆ తరువాత స్థానిక డి.ఆర్.డి.ఎ. శిక్షణా కేంద్రం భవనంలో మహిళల స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలను గురించి అడిగి తెల్సుకున్నారు. 'రుద్రమ' మాక్ సొసైటీ నూతనంగా నిర్మించుకున్న భవనాన్ని సందర్శించి, పొదుపు, స్వయం ఉపాధి పథకాలు, సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాంకు పనితీరును తెల్సుకున్నారు. రుద్రమ మాక్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ కోఆర్డినేటర్లు సుంకరి యాదగిరి, టి. లక్ష్మణ్‌లతో కలెక్టర్ సమావేశమయ్యారు. రు.కోటి ముప్పయి లక్షల పొదుపు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమం ద్వారా రు.3 కోట్లు వరకు రుణాలు పొంది 10 వేల మంది మహిళా సభ్యులు ఆర్థిక స్వావలంబనకు, స్వయం సమృద్ధికి సంఘం చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు. డి.ఆర్.డి.ఏ. ద్వారా భవన నిర్మాణ నిధిని సమకూర్చుకుని, ఎరువుల డిపోను, చిన్న వ్యాపారాలను నిర్వహించుకుంటున్న 'రుద్రమ' సభ్యులను కలెక్టర్ ప్రశంసించారు. కె.జి.బి. ద్వారా రుణాలు ఎక్కువ వడ్డీకి తీసుకోవాల్సి వస్తోందని, వాణిజ్య బ్యాంకుల మాదిరిగా తక్కువ వడ్డీకి రుణ సదుపాయం కల్పిస్తే సభ్యులకు మరింత సహకారిగా ఉంటుందని నిర్వాహకులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. భవన ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి స్వహస్తాల మీదుగా జరిపించాలని సభ్యులందరూ కోరుతున్నారని తగిన సహకారం అందించాలని కోరారు. ఆ తరువాత స్థానిక వీవర్స్ కాలనీలో చేనేత శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. దీనదయాళ్ చేనేత శిక్షణ కార్యక్రమం ద్వారా కార్మికులు పొందిన నైపుణ్యాన్ని గురించి కలెక్టర్ వారిని అడిగారు. వారు స్వయంగా నేసిన 'పోచంపల్లి' రకం పట్టు చీరను పరిశీలించారు. డిజైనింగ్‌లో వైవిధ్యం ఉండేలా శిక్షణా కార్యక్రమాలు ఉంటే బాగుండేదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. శిక్షణ పొందిన వారు యూనిట్‌ను ప్రారంభించేందుకు ఎంత ఖర్చు అవుతుందో తెల్సుకుని తగిన సహకారం ఇస్తామని చెప్పారు. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు, వెలుగు పథకం ఎ.పి.ఓ. వసుమతి, జనగామ ఆర్డీఓ దామోదర్ రావులు పాల్గొన్నారు.



రుద్రమ మ్యాక్ సొసైటీ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్

వరంగల్

శుక్రవారం 25 జులై 2003 ★ 16 పేజీలు

ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవానికి

# ముస్తాబవుతున్న 'రుద్రమ' మాక్‌సొసైటీ భవనం

జనగామ, జులై 24 (న్యూస్‌టుడే):మహిళా సంఘటిత శక్తికి ప్రతీకగా, పొదుపు ఉద్యమానికి ప్రతి రూపంగా నిల్చిన జనగామలోని రుద్రమ మాక్ సొసైటీ విజయాల బాటలో ముందుకు సాగిపోతోంది. 50 మంది మహిళలతో పొదుపు సంఘంగా ప్రారంభమైన 'రుద్రమ' 8 సంవత్సరాలలోనే బ్యాంకు స్థాయికి ఎదిగిన వైనం



భవననిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు

ఆదర్శం... ఆచరణీయం. జనగామ కేంద్రంగా చేర్యాల,జనగామ నియోజక వర్గాలలోని 5 మండలాల్లో 63 గ్రామాల్లో రుద్రమ మహిళా పొదుపు సంఘాలు విస్తరించాయి. ఆర్థిక స్వయం ప్రగతి, స్వావలంబన, వివిధ రంగాల్లో మహిళా సాధికారిత లక్ష్యంగా ముందుకు వెళ్తున్న రుద్రమ మహిళా పొదుపు సంఘం మాక్ సొసైటీగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం 10వేల 81మంది మహిళా సభ్యులతో జిల్లాలో ఒక రకంగా రాష్ట్రంలోనే అతిపెద్ద మహిళా పొదుపు సంఘంగా విరాజిల్లుతోంది. కిరాయి భవనంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఈ 8 సంవత్సరాల్లో సభ్యులు రు. 11732745లను (కోటి పదిహేడు లక్షల ఏడువందల నలభై ఐదు రూపాయలు) పొదుపు చేసి రికార్డు సృష్టించింది. మహిళా శక్తిని మరింత వినియోగించేందుకు వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు సొంత భవనం కట్టుకోవాలని 10వేల సభ్యులు అనుకున్నారు. రుద్రమ పొదుపు సంఘ వ్యవస్థాపకులు సహకార ఉద్యమానికి వారధులు సుంకరి యాదగిరి(సీఈఓ), టి.లక్ష్మన్(కో-ఆర్డినేటర్), పొదుపు ఉద్యమానికి వారధి వ్యవస్థాపక అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మలు సభ్యుల స్వప్నాన్ని సాకారం చేసేందుకు నడుం బిగించారు. జనగామ రోడ్డు ఓవర్‌బ్రిడ్జి సమీపంలో 4.10లక్షల రూపాయలతో 36 గుంటల స్థలాన్ని సేకరించారు. రుద్రమ మాక్ సొసైటీ సంఘటితశక్తి, విజయాలు గురించి తెల్సిన, అప్పటి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు భవన నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. సభ్యులందరి నుంచి రు. 20చొప్పున మొత్తం రెండు లక్షల రూపాయలను భవన నిధిగా జమచేసి మళ్లీ అధికారులను కలిసారు. వారి కృషి, పట్టుదల చూసి డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు ట్రైజం-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ స్కీం కింద రు.17లక్షలు భవన నిర్మాణం కోసం పూర్తి గ్రాంటుగా ఇచ్చేందుకు అంగీకరించారు. ఇందులో రు. 10లక్షలు నగదుగాను, మరో 7లక్షల రూపాయల బియ్యం రూపేణ మంజూరు చేశారు. మొత్తం 10వేల చ.అ. విస్తీర్ణంలో చూడముచ్చటగా, అన్ని సౌకర్యాలలో భవనం రూపుదిద్దుకుంది. వీరనారి రుద్రమ విగ్రహాన్ని భవనంపై స్ఫూర్తి కలగేలా ఏర్పాటు చేస్తున్నారు. కింది అంతస్తులో విశాలమైన సమావేశం హాలు, పైన కార్యాలయం హాల్, బ్యాంక్ కార్యకలాపాల నిర్వహణకు మరోహాల్ ఎరువుల డిపో కేంద్రానికి, సరకుల నిల్వ కోసం గోదాముకు ప్రత్యేక గదులు నిర్మించారు. భవనం ముందు రుద్రమదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో రుద్రమ మహిళా సంఘ సభ్యుల నెలవారి సమావేశాలను ఇక్కడే నిర్వహిస్తామని, వివిధ అంశాలపై శిక్షణ ఇస్తామని అధ్యక్షులు చిర్ర సుగుణమ్మ, సిఈవో యాదగిరి, కోఆర్డినేటర్ లక్ష్మన్‌లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మొత్తం 22 మంది సిబ్బందితో రుద్రమ ఆర్థిక ఆర్థికేతర కార్యకలాపాలను నిర్వరిస్తూ పారదర్శకతను పాటిస్తూ ముందుకెళ్తున్నారు.

**లక్ష్యసాధనలో ముందడుగు : డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు:**

నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు 'రుద్రమ' సభ్యులు, సారధులు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారని డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు అన్నారు. భవన నిర్మాణం పనులను పరిశీలించేందుకు గురువారం ఇక్కడకు వచ్చిన సందర్భంగా ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. 10వేల చదరపు అడుగుల భవన నిర్మాణానికి కేవలం 20 లక్షల రూపాయల వ్యయం మాత్రమే కావడం ఆశ్చర్యం, ప్రశంసనీయమన్నారు. డీఆర్‌డీఏ నుండి రు.17లక్షల గ్రాంటును ఇచ్చేపుడు ప్రభుత్వ ఏజన్సీల ప్రమేయం లేకుండనే ఇచ్చామన్నారు. రుద్రమ మహిళా సంఘ సభ్యుల భర్తలు, వారి కుటుంబ సభ్యులు వివిధ రకాల నైపుణ్యం కల్గిన వారు నిర్మాణం పనులు చేస్తుండటం వారి నిబద్ధతకు నిదర్శమన్నారు. భవనానికి కావల్సిన ఇటుకను వారే తయారు చేసుకుని ఖర్చు తగ్గించుకున్నారని 10వేల చదరపు అడుగుల భవనం ప్రభుత్వ శాఖల పర్యవేక్షణలో జరిగితే నిబంధనల ప్రకారం రు.35 నుంచి 40 లక్షలు వ్యయం అవుతుందన్నారు. రుద్రమ దేవి మాక్ సొసైటీ కేవలం రు.20లక్షలతోనే భవన నిర్మాణం పూర్తి చేయడం అద్భుతమన్నారు. ఆగస్టు 10నాటికి హంగులు పూర్తవుతాయని తెలి

# ఈనాడు

## వరంగల్

గురువారం 28 జూన్ 2001 ★ 12 పేజీలు


## ఉత్తమ నిర్వాహక మాక్స్ సొసైటీగా 'రుద్రమదేవి'కి అవార్డు

జనగామ, జూన్ 27(న్యూస్‌టుడే): గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు పొదుపు ప్రాధాన్యం వివరించి పొదుపు ఉద్యమంలో ప్రాక్టికల్స్ నేర్పిన జనగామ రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార సంఘానికి నాబార్డు రాష్ట్రస్థాయిలో ఉత్తమ బహుమతి అందజేసింది. 2000-2001లో బ్యాంక్ లింకేజి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నాబార్డు నుంచి 1,04,000 గ్రూపులకు రూ.176 కోట్లు రుణాలివ్వగా తిరిగి బ్యాంకుకు చెల్లించడంలో జనగామ రుద్రమదేవి మాక్స్ సొసైటీ ప్రతిభ కనబరిచిందని, రాష్ట్రస్థాయిలో ఉత్తమ నిర్వాహక సొసైటీగా ఎంపిక చేసి, సొసైటీ ఛైర్మన్ చిర్ర సుగుణమ్మకు గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.సి.రే జ్ఞాపికను అందజేశారు. హైదరాబాద్ వైస్రాయ్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఇ.షణ్ముగం, ఆంధ్రబ్యాంకు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బి.వసంతన్‌లు పాల్గొని మాట్లాడారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించినందుకు సొసైటీకి ప్రశంసాపత్రం లభించింది.



కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.సి.రే నుంచి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంటున్న చిర్ర సుగుణమ్మ

వరంగల్ వార్త



గురువారం 8, మార్చి 2001 12 పేజీలు


# పొదుపులో ఎదురులేని 'రుద్రమ'

## కోటి రూపాయలు పొదుపు చేసిన మహిళా సంఘం

(జనగామ, ప్రభాతవార్త)

మహిళలు క్రమశిక్షణగా పొదుపు చేసుకొని తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని తిరిగి చెల్లించి ఒక సంఘంగా పనులు చేసుకుంటే ఏ మేరకు అభివృద్ధి చెందవచ్చునో నిరూపిస్తోంది రుద్రమాదేవి మహిళా పొదుపు సంఘం. 1994లో ప్రారంభమైన ఈ సంఘం నేడు కోటి రూపాయల పొదుపు మూడు కోట్ల రూపాయల రుణాలిచ్చి అతిపెద్ద సంఘంగా ఎదిగింది. కాకతీయ గ్రామీణ బ్యాంక్, నాబార్డు, డి.ఆర్.డి.ఎ, పాడి పరిశ్రమ శాఖల పూర్తి సహకారంతో ప్రస్తుతం ఆరున్నర వేల మంది సభ్యులకు పైగా ఉండి ప్రతి నెల లక్షా 70 రూపాయల వడ్డీని వసూలు చేస్తూ బ్యాంకులకు మార్గదర్శకంగా ఈ సంఘం పనిచేస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరో 30 లక్షల రూపాయలను కాకతీయ బ్యాంక్ నుండి లింకేజీ ప్రోగ్రాం కింద రుణంగా తీసుకుంటున్న ఈ సంఘం గురించి వివరాల్లోకి వెళితే... జనగామ, లింగాలఘణపురం, బచ్చన్నపేట, రఘునాథపల్లి మండలాలలోని 48 గ్రామాలలో సుమారు 6500 మంది సభ్యులతో ఈ సంఘం నడుస్తోంది. ప్రతి సభ్యురాలిచే మొదట 20 రూపాయల చొప్పున పొదుపు చేయించి వారికి 2 రూపాయలకు వడ్డీ చొప్పున రుణాలు ఇస్తూ మొదలు పెట్టిన ఈ సంఘం తర్వాత కాకతీయ గ్రామీణ బ్యాంక్‌తో లింకేజీ కార్యక్రమం కింద 10 లక్షల రూపాయలతో వాటిని సభ్యులకు పాడిగేదెలు కొనుగోలు చేయించి ఆ డబ్బును తిరిగి కేవలం 9 నెలల్లో చెల్లించిన ఘనత ఈ సంఘానికే దక్కింది. అనంతరం సంఘం కృషి, పట్టుదల తిరిగి చెల్లిస్తున్న విధానం బ్యాంక్‌ను ఆకర్షించడంతో తర్వాత కాలంలో 500 మంది



సంఘం చైర్మన్ చిత్ర సుగుణమ్మ

సభ్యులకు మనిషికి 10 వేల రూపాయల చొప్పున కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ హస్తీశ్వర్‌రావు ప్రత్యేక శ్రద్ధతో 50 లక్షల రూపాయలను రుణంగా ఇవ్వడం జరిగింది. రోజు రోజుకూ పెరుగుతున్న సభ్యులు, పనిభారంతో ఉన్న సంఘానికి డి.ఆర్.డి.ఎ ఒక కంప్యూటర్‌ను కూడా మంజూరు చేయడంతో ఈ సంఘానికి మంచి గుర్తింపు లభించింది. అంతేకాకుండా జనవరి 26న మంచి సంఘంగా గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ ఆధిత్యనాథ్ దాస్ ఈ సంఘం చైర్మన్ చిత్ర సుగుణమ్మకు ఒక ప్రశంసా పత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ముందుకు పోతున్న రుద్రమాదేవి సంఘానికి మహిళా దినోత్సవం సందర్భంగా మరో 30 లక్షల రూపాల తో ప్రతి గ్రామం నుండి ఇద్దరు, ముగ్గురికి చొప్పున చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు 10, 20 వేల రూపాయలు రుణంగా ఇవ్వడానికి గురువారం జిల్లా కలెక్టర్ ఆధిత్యనాథ్ దాస్ జనగామకు విచ్చేయనున్నారు. ఈ విధంగా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్న ఈ సంఘంలో వంద రూపాయలతో డ్రాస్ సభ్యత్వం పొంది ఏడాది పాటు సమావేశాలలో పాల్గొన్న సభ్యులు మరణిస్తే వారి కుటుంబాలకు 5 వేల రూపాయలు అందిస్తున్నారు. ఈ విధంగా ఇప్పటికే 16 మందికి 78 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అలాగే గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు సరైన విధంగా సకాలంలో వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

వారు.
ప్ర: మీ వారి గురించి చెప్పలేదు.

ప్ర: ఒక విధంగా చూస్తే మీరు చాలా అదృష్ట వంతులే. ఎక్కడా పోరాడాల్సిన అవసరం

వచ్చేసరికి చాలా మార్పులు జరిగాయి. ఆ సమ యంలోనే కొఠారి కమిషన్ ఏర్పడింది. యుజిసి

ప్ర: కమిటీలో మీరు పోషించిన పాత్ర ప్రశంస లందుకుంది కదా?

# ఒకరికొకరు తోడుగా... ప్రగతి వెంట ఠీవిగా...




అది దాదాపు ఒక బ్యాంకే... కానీ లాభాల కోసం తాపత్రయం లేదు. మొండి బకాయిలు లేవు... అందులో రుణాలను పొందడానికి ఎవరి పరపతీ అవసరం లేదు. తాము చేసుకున్న పొదుపే వారికి అత్యవసర సమయాల్లో రుణ సౌకర్యం కల్పిస్తోంది. ఒకరికొకరు తోడుగా, కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉండటానికి ఒక్కో గ్రామంలో ఏర్పాటైన మహిళాసంఘాలు కలిసి సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లా, జనగామ కేంద్రంలో ఉన్న దాని కార్యాలయం ఒక గ్రామీణ బ్యాంకులాగే ఉంటుంది. ఎవరి నుంచీ పైసా సాయం తీసుకోకుండా వారు కొనసాగిస్తున్న పరస్పర సహకారం ప్రశంసనీయం. ప్రస్తుతం ఆ సంఘాల సమాఖ్య వార్షిక టర్నోవర్ కోటి రూపాయలు. ఇలా ఒక సమాఖ్యగా ఏర్పడిన నలభై మూడు గ్రామాల్లోని, నలభై ఎనిమిది మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్య 5382. రఘునాథపల్లి, జనగామ, లింగాల ఘనపురం మండలాల్లో మొదట్లో ఏ సంఘానికి ఆ సంఘమే విడిగా కార్యక్రమాలను నిర్వహించుకునేది. ఫలితంగా కొన్ని సొసైటీల్లో సొమ్ము మిగిలిపోయేది. మరికొన్ని సొసైటీల్లో అవసరాలకు అది సరిపోయేది కాదు. ఆ పరిస్థితుల్లో జనగామ కేంద్రంగా పనిచేసే 'వీకర్ సెక్షన్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ సొసైటీ' అనే స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ జోజి వారికో మార్గాన్ని సూచించారు. తాను స్వయంగా సహకారమందించారు. దాంతో 48 సంఘాలు కలిసి సమాఖ్యగా ఏర్పడి 'రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం'గా రూపుదిద్దుకున్నాయి. ప్రతి నెలా ప్రతి మహిళా తప్పనిసరిగా



తంచనుగా ప్రతినెలా సమావేశమయ్యే డైరెక్టర్లు

రూ. 20 చొప్పున చేసిన పొదుపు మొత్తాలు కలిసి ఆ సంఘానికి రూ. 50 లక్షల షేర్ క్యాపిటల్‌ను సమకూరింది. 1995లో పెద్దరామంచర్లలో సంఘాలు ఏర్పాటు ప్రారంభమైంది. కాగా 1998లో అన్ని సంఘాలు ఒక్కటయ్యాయి. ఒక్కో సంఘంలో 80 నుంచి 240 మంది వరకూ సభ్యులతో సమాఖ్య సభ్యత్వం 5382కు చేరుకుంది. ఆ కార్యాలయంలో క్యాషియర్లు, క్లర్కులున్నారు. ఒక కంప్యూటర్‌ను కూడా సమకూర్చుకున్నారు. అయిదుగురు సూపర్‌వైజర్లు, అయిదుగురు అసిస్టెంట్లు, ముగ్గురు కోఆర్డినేటర్లు సిబ్బందిలో భాగంగా నియమితులయ్యారు. దరిమిలా ఈ బ్యాంకు పొదుపు మొత్తాల కలెక్షన్లు, రుణాల రికవరీల కోసం పది మోపెడ్లను తమ మహిళా ఉద్యోగులకు సమకూర్చింది. 8 నుంచి 10 గ్రామాలను ఒక ఏరియాగా విభజించి, ఒక్కో ఏరియాలో రుణాలివ్వడానికి ముగ్గురు డైరెక్టర్లకు చెక్‌పవర్‌ను ఇచ్చిందని సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ 'వసుంధర'కు చెప్పారు. ప్రతినెలా వారికి లక్ష రూపాయలు పొదుపు రూపేణా సమకూరుతూనే ఉంది. పొదుపు మొత్తాలకు మూడు రెట్ల వరకూ రుణాలనిస్తారు. గేదెల కొనుగోలు, ఫంక్షన్లు, పంట రుణాలు, ఆరోగ్య

సమస్యలకు మహిళా సభ్యులు ఎక్కువగా రుణాలను తీసుకుంటున్నారు. వారు చేసిన డిపాజిట్లపై 12 శాతం వడ్డీని లెక్కించి వారి డిపాజిట్లకు కలుపుతారు. రుణాలపై మాత్రం 24 శాతం వడ్డీని తీసుకుంటారు. ఇప్పటివరకూ ఒక్క డిఫాల్టర్ కూడా లేరని, వంద శాతం రికవరీ ఉందని జోజి చెప్పారు.

## సొంతంగా బీమా ఏర్పాటు

ఇతర కంపెనీల్లో బీమా చేయడంవల్ల ప్రయోజనం కనిపించకపోవడంతో సభ్యులందరూ కలిసి తలా వంద రూపాయలను జమ చేసుకుని ప్రత్యేకంగా ఒక నిధిని సమకూర్చుకున్నారు. ఈ డబ్బు నుంచి సైతం రుణాలనిచ్చి ఆ వడ్డీలను ప్రత్యేకంగా ఒక ఖాతాగా పరిగణిస్తున్నారు. 'మరణ విపత్సహాయ హామీ పథకం'గా పిలిచే ఈ కార్యక్రమంలో తమ సభ్యుల్లో ఎవరైనా చనిపోతే వెంటనే రూ. 5 వేలు ఇవ్వడమే కాకుండా, దహన సమయంలో ఆ ఏరియా సంఘసభ్యులే బంధువులై కాటివరకూ సాగనంపుతారు. తమ సభ్యుల్లో ఎవరికైనా ఏ విషయంలో అన్యాయం జరిగినా, అందరూ ఒక్కటవుతారు. ప్రతినెలా నిర్ణీత తారీఖుల్లో తంచనుగా సమావేశమవుతారు. గ్రామ సొసైటీ లెక్కలను విడిగా చూసుకోవడంతో పాటు, ప్రతి సభ్యురాలి ఖాతాను సరిచూసుకుంటారు. దాంతో పాటు ఈ సంఘాల సమాఖ్య లెక్కలను కూడా డైరెక్టర్లు కూర్చుని పరిశీలిస్తారు.

## సర్కారు సాయం ఎట్లా...?

సొంతంగా కోటి రూపాయల టర్నోవర్ కలిగిన ఈ సమాఖ్యను మరింత విస్తరించాలనే ఆలోచన సభ్యుల్లో ఉంది. నిండా పదిహేను లక్షల రూపాయల షేర్‌క్యాపిటల్ కూడా లేని సంఘాలు మహిళా బ్యాంకులను ఏర్పాటు చేసుకుని, ప్రైవేటుగా డిపాజిట్లను తీసుకుంటున్న నేపథ్యంలో, ఇతర డిపాజిట్లను సేకరించకుండా మరింత ఎలా విస్తరించాలనేది ఇప్పుడు ఆ సంఘం ఆలోచిస్తోంది. గత సంవత్సరం వరంగల్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న శాలినీ మిశ్రా సమాఖ్య కార్యాలయాన్ని ప్రారంభించి, ఎలా సాయపడగలనో ఆలోచిస్తానని



సమాఖ్య అధ్యక్షురాలు సుగుణమ్మ

హామీ ఇచ్చారు. విడిపోయి విడివిడిగా డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుంచి రివాల్వింగ్ ఫండ్‌ను ఇప్పిస్తామని డీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. కేవలం పొదుపు సంఘాలుగా విడివిడిగా ఉన్నాగానీ నాబార్డు నుంచి ఇతర బ్యాంకులకు అనుసంధానిస్తామని నాబార్డు అధికారులు సూచిస్తున్నారు. ఇలా జిల్లాలో ఇప్పటికే వేయి గ్రూపులను వివిధ బ్యాంకులతో అనుసంధానించి ఆర్థికసాయం చేశారు. కానీ కలిసిఉంటేనే అద్భుత ప్రగతిని సాధిస్తున్నం దున తిరిగి చిన్న చిన్న సంఘాలుగా విడిపోయేది లేదంటూ సభ్యులు భీష్మించుకున్నారు. ఇప్పుడిది కేవలం మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీల కింద నమోదై ఉంది. నాబార్డు లేదా ఇతర ఆర్థిక సంస్థల ద్వారా గానీ ఈ సమాఖ్యకు మరికొంత నిధిని ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నానని జనగామ శాసనసభ్యుడు పొన్నాల లక్ష్మయ్య చెప్పారు. ఇప్పుడు తక్షణ సమస్యల కోసం ఎక్కువగా రుణాలను పరస్పరం ఇచ్చుకుంటున్న సంఘాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే ఉపాధి రంగంలోనూ రుణాలనిస్తుందని తద్వారా ఈ సహకార భావనకు మరింత స్ఫూర్తి లభిస్తుందని ఆయన అభిప్రాయం. విడివిడిగా ఉన్న పొదుపు సంఘాలకు ఏదోరీతిన ప్రోత్సాహమిస్తున్న ప్రభుత్వం సంయుక్తంగా ఉండే సంఘాలకు మాత్రం ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వడంలేదనేది ఆ మహిళ సభ్యుల ఆరోపణ.



రుణాల వసూళ్లకు మోపెడ్లపై దూసుకెళ్తున్న మహిళా సిబ్బంది

– మంచాల శ్రీనివాసరావు

న్యూస్‌టుడే, వరంగల్

తొంది.
ప్ర: రెండేళ్లకోసారి నిర్వహించే జాతీయస్థాయి – పద్మశ్రీ

టపాకాయలు కాల్చేటపుడు చేతులూ సహాయం పొందాలి.


# J.K. Helene Curtis Limited

జెకెగ్రామ్, థాణె-400 606. ఫేక్స్: 91-22-5344018.

**ప్రియమైన రిటెయిలర్లకు,**

కొత్త సహస్రాబ్దికి స్వాగతం పలకడానికి, జెకె హెలీన్ కర్టిస్ లిమిటెడ్ జనవరి, ఫిబ్రవరి 2000 నెలలలో తమ ఉత్పాదనల శ్రేణులకు ఈ కింది ఆకర్షణీయమైన **పథకాలను** ఎంతో సంతోషంగా ప్రకటిస్తున్నారు.

## ప్రీమియమ్®

| | | పథకాలు |
|---|---|---|
| **పర్ఫ్యూమ్ స్ప్రే** | - కబోల్, సరెండర్, ఓలేర్, ఎక్స్‌టసీ **80 మి.లీ.** | 6 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| | - మేగ్నెట్, సిగ్నెట్ **50 గ్రా + 15 గ్రా.** అదనం | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **సోప్** | - లక్జరీ **100 గ్రా.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| | - డియో ఫ్రెష్/శాండల్/రెగ్యులర్ **150 గ్రా.** | 24 పీసెస్ కొనండి - పొందండి 1 ప్రీమియమ్ టాల్క్ 400 గ్రా. **ఉచితంగా** |
| | - నీమ్ నేచురల్ **75 గ్రా.** | 4 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **టాల్క్** | - **400 గ్రా./100 గ్రా.** | 6 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **రూమ్ ఫ్రెషనర్** | - రోజ్ డ్యూ, మస్క్ మొమెంట్స్, బ్రట్ పేషన్, లేవండర్ లేస్, మోగ్రా మేజిక్, జాస్మిన్ డిజైర్ **160 గ్రా.** | 4 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **షేంపూ** | - బ్రహ్మి అండ్ జస్వంద్, హెన్నా అండ్ ఆమ్లా, షికాకాయ్ అండ్ అలో వెరా **500 మి.లీ.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **షేవింగ్ ప్రొడక్ట్స్** | - క్రీమ్ **70 గ్రా.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 ప్రీమియమ్ టాల్క్ 100 గ్రా. **ఉచితంగా** |
| | - క్రీమ్ **30 గ్రా.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| | - బ్రష్ | 6 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **యు డి కొలోన్** | - **100 మి.లీ./50 మి.లీ.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |

## పార్క్ ఎవెన్యూ®

| | | |
|---|---|---|
| **బాడీ డీఓడరెంట్** | - **50 గ్రా.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **టాల్క్** | - **400 గ్రా./100 గ్రా.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |
| **సోప్** | - **150 గ్రా.** | 24 పీసెస్ కొనండి - పొందండి 1 పీ.ఎ. టాల్క్ 40 గ్రా. **ఉచితంగా** |

## ట్రూ-టోన్®

| | | |
|---|---|---|
| **హెయిర్ డై** | - రెగ్యులర్/జెల్ **40 మి.లీ.** | 12 పీసెస్ కొనండి - పొందండి 3 గ్రా. టి.టి. పౌడర్ హెయిర్ డై గల 6 కార్టన్స్ (18 సాషేస్) **ఉచితంగా** |
| | - రెగ్యులర్/జెల్ **18 మి.లీ.** | 12 పీసెస్ కొనండి - పొందండి 3 గ్రా. టి.టి. పౌడర్ హెయిర్ డై గల 4 కార్టన్స్ (12 సాషేస్) **ఉచితంగా** |
| | - స్టిక్ **10 గ్రా.** | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |

## ఇంగ్లీష్ గార్డెన్

| | | |
|---|---|---|
| **రూమ్ ఫ్రెషనర్** | - లేవండర్, శాండల్‌వుడ్, పీచ్, వైల్డ్ ఫ్రూట్స్, రోజ్, జాస్మిన్ **237 గ్రా.** | 6 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |

## పూజా


| | | |
|---|---|---|
| **అగరబత్తి** | - జాస్మిన్, శాండల్, ఇంటిమేట్, రోజ్ | 12 పీసెస్ కొనండి - పొందండి 1 **ఉచితంగా** |

**ఈ సువర్ణావకాశాన్ని సాధ్యమైనంత ఎక్కువగా ఉపయోగించుకోండి!**

**సహస్రాబ్ది శుభాకాంక్షలు**

IMPULSE/1402/00/TEL

వరంగల్
ఆంధ్రజ్యోతి



9 మార్చి 2003 ఆదివారం 16 పేజీలు



# డ్వాక్రా, పొదుపు సంఘాలతో మహిళల్లో చైతన్యం





మహిళా దినోత్సవ సభలో పాల్గొన్న మహిళలు, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న సుగుణమ్మ

హన్మకొండ టౌన్, మార్చి 8 (ఆన్‌లైన్): మహిళల సర్వతోముఖాభివృద్ధి మహిళాభ్యుదయం కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్న రీతిలో ప్రవేశపెట్టిన మహిళా స్వయం సహాయక పొదుపు సంఘాలు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళలు సంఘటితమై ఆర్థిక స్వాలంభనతో పాటు సాంఘీక, సామాజిక, రాజకీయ రంగాలలో మరింత చైతన్యంతో ముందంజ వేయడానికి ఉద్యుక్తులవుతున్నారని రాష్ట్ర భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి కడియం శ్రీ హరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించా రు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. జనగామ, పెద్ద రాంచర్లలో పదివేల మంది సభ్యులతో దాదాపు రెండు కోట్ల రూపాయలకుపైగా పొదుపుతో నడుస్తున్న రుద్రమదేవి మహిళా పొదుపు సం ఘం అధ్యక్షురాలు సుగుణమ్మ జ్యోతి ప్రజ్వలనతో సభా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎ.బస్వారెడ్డి, నగర మేయర్ డా క్టర్ టి.రాజేశ్వర్‌రావు, వరంగల్ పార్లమెంట్ సభ్యులు బి.వెంకటేశ్వర్లు, హ న్మకొండ శాసనసభ్యులు ఎం.ధర్మారావు, పరకాల శాసనసభ్యులు బి.రాజయ్య, జిల్లా పరిష త్ ఉపాధ్యక్షులు సమ్మారా వు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ నాగమణి, ప్రాంతీయ ఉప సంచాలకులు సిద్దమ్మ, ప్రము ఖ న్యాయవాది రేవతి, తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణం అధికారి పద్మజ, వరంగల్ జి ల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.చిరంజీవులు, ఐసి డిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి. రాజమౌళి, షమీలా సుల్తానా తదితర మహిళాభివృద్ది శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వల్లే మహిళల్లో రాజకీయ చైతన్యం

హన్మకొండ టౌన్, మార్చి 8 (ఆన్‌లైన్): తెలుగుదేశం పార్టీని స్థాపించి మహిళల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని రాష్ట్ర భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హన్మకొండలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళ అధ్యక్షురాలు పాడి కల్పనాదేవి అధ్యక్షతన జిల్లా తెలుగు మహిళా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్ ఎర్రబెల్లి దయాకర్‌రావు, జెడ్పీ చైర్మన్ ఎ.బస్వారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ సాంబారి సమ్మారావు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి ప్రేమలతా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోలా నటరాజ్, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గుండు సుధారాణి, ఐసిడిఎస్ రీజినల్ ఆర్గనైజర్ నాగవాణి, ఆకుల అరుంధతి, జూపూడి శైలజారావు, వెంకట్రాం నర్సయ్య, కవితారెడ్డి, వనజారెడ్డి, రమాదేవి, హేమలత, కమలమ్మ, జెడ్పీటిసీలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, మహిళా కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పా ల్గొన్నారు.

# వరంగల్

ఆదివారం 9 మార్చి 2003 ★ 16 పేజీలు


## పొదుపు సంఘాలతో మహిళల ఆర్థిక స్వావలంబన

వడ్డేపల్లి, మార్చి 8(న్యూస్‌టుడే): మహిళలు సర్వతోముఖాభివృద్ధి, మహిళాభ్యుదయానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్నరీతిలో ప్రవేశపెట్టిన మహిళా స్వయంసహాయక సంఘాలు, డ్వాక్రా, సంఘాల ఏర్పాటు ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని రాష్ట్ర భారీ మధ్య తరహా నీటిపారుదల శాఖామంత్రి కడియం శ్రీహరి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ మండలం వేదరాయచర్లలో 10 వేల మంది సభ్యులతో, దాదాపు కోటి రూపాయల పొదుపులతో, మరో రెండు కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీలతో ముందుకు సాగుతున్న రుద్రమ మహిళా పొదుపు సంఘం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మహిళలకు ఆర్థిక పరమైన స్వాతంత్ర్యం పొదుపు సంఘాల ద్వారా ఏర్పడుతుందన్నారు. జిల్లా 23350 మహిళా సంఘాలతో 70 కోట్ల కార్పస్‌ఫండ్‌తో రాష్ట్రంలోనే కాక దేశంలోనే మూడోస్థానాన్ని ఆక్రమించిందని శ్రీహరి తెలిపారు. జిల్లా పరిషత్తు చైర్మన్ ఎడబోయిన బస్వారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులకన్నా ముందున్నా సమాజంలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా 33 శాతం రిజర్వేషన్ కోసం, తమ హక్కులను సాధించడానికి కృషి చేయాలన్నారు. నగర మేయర్ డాక్టరు టి.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ మహిళలే లింగవివక్షను పాటించటం సరికాదన్నారు. వరంగల్‌లో రాణిరుద్రమాదేవి విగ్రహ ప్రతిష్ఠ ప్రధాన కూడలిలో చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేషన్‌లో స్వర్ణజయంతి షహర్ రోజ్‌గార్ పథకం ద్వారా 2 వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చామని, 15 లక్షల రూపాయల వ్యయంతో మహిళా భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రుద్రమాదేవి మహిళా సంఘం అధ్యక్షురాలు సుగుణమ్మ మాట్లాడుతూ 1994లో 80 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన సంఘం ఈ 10 వేల మంది సభ్యులతో నడుస్తుందన్నారు.

### మంత్రి కడియం శ్రీహరి

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వవిప్ ఎర్రబెల్లి దయాకరరావు, వరంగల్ ఎంపీ బి.వెంకటేశ్వర్లు, హన్మకొండ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, పరకాల ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ నాగవాణి, చైర్మన్ సిద్ధమ్మ, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు చిరంజీవులు, మహిళ ప్రాంగణం అధికారిణి పద్మజ, న్యాయవాది రేవతి, జిల్లా పరిషత్తు వైస్‌చైర్మన్ సమ్మారావు తదితరులు మాట్లాడారు. ముందుగా రుద్రమాదేవి మహిళ సంఘం అధ్యక్షురాలు సుగుణమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి సభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకతీయ గ్రామీణ బ్యాంకు రుద్రమాదేవి మహిళ పొదుపు సంఘానికి 45 లక్షల రూపాయల చెక్కును శ్రీహరి అందజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 60 మహిళా స్వయం సంఘాలకు 21 లక్షల 5 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ద్వారా వివిధ పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు 6 లక్షల రూపాయల ఒక వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాలికాసంరక్షణ పథకం కింద 70 మంది బాలికలకు 35 లక్షల రూపాయలను 5 వేల చొప్పున బ్యాంకులో జమచేసి పాస్‌బుక్‌లు అందజేశారు. బాలిక కిసాన్ పథకం 100 మంది 50 వేల రూపాయలను జీవనోపాధి అవకాశాలు కల్పనకు 8 గ్రూపుల లబ్ధిదారులకు రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లాలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు అవార్డులను శ్రీహరి అందజేశారు. ఈ సమావేశంలో మహిళలను జాగృతం చేసే విధంగా వల్లంపట్ల నాగేశ్వర్‌రావు బృందం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ముందుగా ఉదయం 11 గంటలకు హన్మకొండ పబ్లిక్‌గార్డెన్‌లో మహిళ ర్యాలీని మంత్రి కడియం శ్రీహరి, జిల్లా కలెక్టరు కె.ప్రభాకర్‌రెడ్డి, చైర్మన్ బస్వారెడ్డిలు ప్రారంభించారు. అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

## మహిళల ర్యాలీ

రఘునాథపల్లి, మార్చి 8 (ఆన్‌లైన్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శనివారం మహిళలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎడ్ల బాలమ్మ, రుద్రమదేవి సూపర్‌వైజర్ బి.కల్పన, పాలకవర్గ సభ్యురాలు భూలక్ష్మి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ తిరుపతమ్మ, వార్డు సభ్యురాలు జ్యోతి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మహిళా ర్యాలీలు

నర్మెట్ట, మార్చి 8 (న్యూస్ టుడే): మహిళల పట్ల ప్రభుత్వాలు చూపుతున్న వివక్షను విడనాడాలని నినదిస్తూ నర్మెట్ట మండలంలోని గ్రామ గ్రామాలలో మహిళలు ర్యాలీలు నిర్వహించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం(జనగామ) గౌతమి మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో నర్మెట్ట, ఆగాపేట, మచ్చుపహాడ్, వెల్దండ తదితర గ్రామాలలో భారీగా మహిళలు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో 'ఇంటికి దీపం ఇల్లాలు' 'మహిళా వివక్షత మానండి', 'స్త్రీ శక్తి ప్రగతి గుర్తు' వంటి నినాదాలతో ప్లకార్డులు

చారు. అనంతరం నర్మెట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గౌతమి పొదుపు సంఘ మండల కన్వీనర్ దేవులపల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశంలో నర్మెట్ట ఎంపీపీ భవాని, రుద్రమదేవి పొదుపు సంఘం మండల పరిశీలకులు ఆవుల వసంత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి(అమ్మాపురం), తేజ(ఆగాపేట), గాయత్రి(నర్మెట్ట), సూర్యోదయ(హన్మంతాపురం), జనని(బొమ్మకూర్), కల్పతరువు(వెల్దండ) మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(న్యూస్‌టుడే): మహిళా దినోత్సవ సందర్భంగా జనగామ మండలం ఎల్లంల గ్రామంలో రుద్రమాదేవి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సూపర్‌వైజర్ కమల అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచి దేవనూరి చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుందన్నారు. ఈ సమావేశంలో నవచైతన్య యువజన సంఘం కార్యదర్శి చేకూరి యాదగిరి, బి.రవి తదితరులు

కాకతీయ శిల్పాల కాణా

# వరంగల్ ఆంధ్రప్రభ



ఈ బిచ్చగాడి పేరు - త్యాగాలి!

వివరాలు చివరి పేజీలో

ఆదివారం 9 మార్చి 2003 12 పేజీలు

# ...మహిళా ప్రగతికి ప్రత్యేక ప్రణాళికలు: మంత్రి కడియం

(ఆంధ్రప్రభ విలేఖరి)

...కొండ, మార్చి 8: మహిళలు ఆత్మవిశ్వాసంతో మౌలిక సమ...ష్కారంకోసం ప్రభుత్వం అందిస్తున్న చేయూత కార్యక్రమం ద్వారా ...ప్రణాళికలను రూపొందించుకోవాలని రాష్ట్ర భారీ మధ్యతరహా నీటి ...శాఖ మంత్రి కడియం శ్రీహరి సూచించారు. కేంద్ర , రాష్ట్రప్రభు... మహిళల కోసంప్రత్యేకంగా రూపొందిస్తున్న కార్యక్రమాలు సద్విని...యోగం చేసుకోవడానికి మహిళా దినోత్సవాల సభలు వేదికలుగా మారాల... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ శనివారం హనుమ... అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమానికి మంత్రి శ్రీహరి ముఖ్య ...హాజరైనారు.

...సమావేశాలు, ఉపన్యాసాలకు పరిమితం కాకుండా ఆర్థిక స్వావ...లంబన సాధించే దిశగా ఉపోయగ పడేలా దృష్టి సారించాలన్నారు. కొందరి ...విజయాలను, అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేసేం...దుకు మహిళలు నడుంబిగించాలని చెప్పారు. పిల్లల చదువు, కుటుంబ ...ం, పొదుపు చర్యలు ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చెందిన దేశా... మహిళల్లాగా స్వయం నిర్ణయాధికారంతో ముందుకు సాగాలని ... అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందని దేశాల్లో మహిళలు వెను...కబడి ఉండడానికి కారణబూతమైన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ... ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. విచార వదనాలు ...ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతున్న మహిళల్లో పొదుపు చర్యలు ...కావడమే కారణమన్నారు.

...సమ్మకాలు, అంటరానితనం, బాల్య వివాహల వంటి అనేక మౌలిక ... సమస్యల పరిష్కారం కోసం మహిళలు చైతన్యులైనారని, అన్ని... అవగాహన పెంపొందించుకుని మహిళా శక్తిని తక్కువగా అంచనా ...ఆగ్రహవేశాలకు గురి కాక తప్పదని నిరూపించే రీతిలో ఎదగాలని ...యంలో దేశంలోని రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో వరంగల్ జిల్లా తృతీయ స్థానంలో ఉండడానికి మహిళల పొదుపు మహిళల చర్యలే నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారానికి విద్య ఒక్కటే మార్గమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలు అక్షరాస్యతపై దృష్టి నిలుపాలని కోరారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా తెలుగుదేశం పార్టీ రాజకీయ గుర్తింపునిచ్చిందన్నారు.

జిల్లా పరిషత్ చైర్మెన్ ఎడబోయిన బస్వారెడ్డి మాట్లాడుతూ 55 సంవత్సరాల స్వాతంత్ర్య అనంతరం మహిళలకు సమాన హక్కులు లేవని మాట్లాడుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ శక్తిని తక్కువ అంచనా వేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మాక్ సొసైటీలు ఏర్పాటు చేసుకుని ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. అత్యాచారాల నిరోధానికి మహిళా సంఘాల ద్వారా పోరాటం సాగించాలని బస్వారెడ్డి సూచించారు. పురుషులతో సమానంగా మహిళలకు ఉన్న హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగర మేయర్ డాక్టర్ టి. రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ పురుషాదిక్య సమాజంలో హక్కుల గురించి పోరాడాల్సిందేనని అన్నారు. తాము తక్కువ అనే ఆలోచన ధోరణి మార్చుకుని ఆర్థిక సామాజిక సమస్యలను అధిగమించేందుకు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో మహిళల 33వ శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా అడ్డుకుంటున్న రాజకీయ పార్టీలను మహిళలు నిలదీయాలని, వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయమని హెచ్చరికలు జారీ చేసిఅయినా,పోరాటాలు సాగించి అయిన హక్కులను సాధించుకోవాలని అన్నారు. పోరాట వనిత, మహిళల స్ఫూర్తి, వీరవనిత రాణీ రుద్రమ దేవి విగ్రహాన్ని వరంగల్‌లో ఏర్పాటు చేయాలని, వచ్చే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి ఏర్పాటయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హనుమకొండ ఎంఎల్‌ఏ మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ రాజకీయ...దించి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ కె. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వంటగదులకు మాత్రమే పరిమితమైన మహిళల్లో చైతన్యం రావడమే కాకుండా పొదుపుపై దృష్టి సారించి అబలలం కాదు సబలలమని నిరూపించి పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఆలోచనాశక్తిని పెంపొందించుకోవాలన్నారు. కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదన్నారు. మహిళ శిశుసంక్షేమ శాఖ ఖమ్మం జిల్లా ప్రాంతీయ డైరెక్టర్ శ్రీమతి నాగవాణి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు కావాలని పిలుపునిచ్చారు. సాంఘిక దురాచారాలను విడనాడాలని, ఉద్యమాలకు పరిమితం కాకుండా రాజకీయ సామాజిక గుర్తింపుకోసం పోరాడాలన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎంఎల్ఏ బొజ్జపల్లి రాజయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సమ్మారావు, అడ్వకేట్ రేవతి, వరంగల్ మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీమతి సిద్ధమ్మ, డిఆర్‌డిఏ పిడి చిరంజీవులు, జనగామకు చెందిన రుద్రమదేవి మహిళా మండలి నిర్వాహకురాలు శ్రీమతి చిర్రు సుగుణమ్మ ప్రసంగించారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ ఎంపి బి. వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి రాజమౌళి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పోలా నటరాజ్, బాలమహిళా ప్రాంగణం అధికారిణి శైలజ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి రాజలింగం, మహిళా ప్రాంగణం అధికారి షమీం సుల్తానా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులకు, ఎస్ఎస్‌సి లో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు మంత్రి శ్రీహరి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు వల్లంపట్ల ఆర్ట్స్ అకాడమి రూపొందించిన మహిళా చైతన్య గీతాలు ఆడియో క్యాసెట్లను ఆవిష్కరించారు. అలాగే జనగామకు చెందిన రుద్రమదేవి మహిళా...

...న్నారు.

## రఘునాథపల్లిలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సం...ర్భంగా శనివారం మండల కేంద్రంలోను వివిధ గ్రామాలలోను మహిళా సంఘాలు పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరిగాయి. రుద్రమ దేవి పరస్పర సహాయ సహకార సంఘం సభ్యులు వివిధ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. రుద్రమ దేవి బ్యాంక్ సూపర్‌వైజర్ బి.కల్పన, పాలకవర్గ సభ్యురాలు భూలక్ష్మి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.తిరుపతమ్మ, ఎంపిటిసి ఎర్ర బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో

బచ్చన్నపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధరణి మహిళా పొదుపు సంఘం బచ్చన్నపేట ఆధ్వర్యంలో మండల కేంద్రంలోను, తమ్మడపల్లి, ...రాంపల్లి, కట్కూరు, సళ్ళబాని గూడెం, బసి...రెడ్డిపల్లి గ్రామాలలో ర్యాలీలు...లు నిర్వ...హించారు.

వార్త

9, మార్చి 2003 ఆదివారం ప్రత్యేకం 10 పేజీలు

# 'దేశం' హయాం నుండే మహిళా చైతన్యం

**మంత్రి కడియం శ్రీహరి**

(ప్రభాతవార్త ప్రతినిధి)

వరంగల్, మార్చి 8 : స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత 1987లో స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారని, దేశంలోనే ప్రథంగా మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదేనని రాష్ట్ర భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, అతిథులుగ హాజరైన ప్రభుత్వ విప్ ఎర్రబెల్లి దయాకర్‌రావు, జెడ్పీ ఛైర్మన్ బస్వారెడ్డి, ఎంపీ వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈసందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ టిడిపి హయాంలోనే మహిళలు ఆర్థికంగా, సామాజిక, రాజకీయ చైతన్యానికి నాంది ప్రస్తావన జరిగిందన్నారు. స్పీకర్, ముఖ్య కార్యదర్శి వంటి కీలక పదవుల్లో మహిళలనే తమ ప్రభుత్వం నియమించిందని ఆయన గుర్తు చేశారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాలను సం ఘటితంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు. మహిళా చైతన్యాన్ని తక్కువ అంచనా వేసే ఏప్రభుత్వానికైనా మనుగడ ఉండదన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా, సాంఘీకంగా వెనుకబడిన మహిళలను మరింత చైతన్యవంతులను చేయాలని ప్రభుత్వం వినూత్న రీతిలో వెలుగు పథకాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తుందని కడియం పేర్కొన్నారు. పురుషాధిక్యత కలిగిన సమాజంలో మహిళలు ఎక్కువ పనిగంటలు పనిచేసి కుటుంబ భారాన్ని మోస్తున్నారని ఆయన చెప్పారు. జనాభాలో సగం భాగమేకాక ఉత్పత్తిలో సగం కంటే ఎక్కువగా చేస్తున్నారని శ్రీహరి తెలిపారు. చదువులో కూడా బాలికలు ముందుంజలో ఉన్నారని, అందువల్ల లింగవివక్ష చూపరాదని మహిళలకు ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే సభలు, సమావేశాలు భవిష్యత్‌లో మహిళల ప్రగతికి, ప్రణాళికల తయారుకు దోహదం చేయాలన్నారు. పెదరామచర్లలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం 10 వేల సభ్యులతో రూ.కోటికి పైగా పొదుపు, రూ.2కోట్లకు పైగా బ్యాంకు లింక్‌తో ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం పొదపు సంఘాల ద్వారా ఏర్పడుతుందన్నారు. పొదుపు సంఘాల చైతన్యంతోనే ప్రస్తుతం అక్షరాస్యత, కుటుంబ నియంత్రణలో గణనీయమైన అభివృద్దిని సాధిస్తున్నామని కడియం కొనియాడారు. రాష్ట్రంలో అక్షర సంక్రాంతి కార్యక్రమం ద్వారా అనేక మంది గ్రామీణ మహిళలు అక్షరాస్యులయ్యారని. (మిగతా 8వ పేజీలో)

## 'దేశం' హయాం నుండే...

(మొదటి పేజీ తరువాయి)

బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించేందుకు కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జిల్లాలో 27 వేల పొదుపు సంఘాలు రూ.70 కోట్ల కార్పస్ ఫండ్‌తో దేశంలోనే తృతీయ స్థానంలో ఉందన్నారు. ఆర్థిక స్వావలంభనతో మహిళలు సామాజికంగా గౌరవం పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తున్నారని మంత్రి శ్రీహరి వివరించారు. జిల్లా కలెక్టర్ కె. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను లక్ష్యాలను వివరించారు. ఈసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు పురుషులకంటే అగ్రభాగంలో ఉన్నారన్నారు. మేయర్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ లింగ వివక్షత మహిళలే పాటించడం సరికాదని హితువు పలికారు. వరంగల్‌లో రాణి రుద్రమాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ గతంలో కుందేల్లాలాగా ఉన్న మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారన్నారు. ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించడానికి ప్రధాని చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, ఇతర రాజకీయ పార్టీలు స్వార్థంతో అడ్డుకుంటున్నాయన్నారు. జెడ్పీ వైస్ ఛైర్మన్ సమ్మారావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాంతాయ ఉపసంచాలకులు సిద్ధమ్మ, డిఆర్‌డిఏ పిడి చిరంజీవులు, ఐసిడిఎస్ పిడి రాజమౌళి, రీజినల్ ఆర్గనైజర్ నాగమణి, న్యాయవాది రేవతి, షమీం సుల్తానా, పలువురు మహిళా సంక్షేమ శాఖ అధికారులు మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. కాగా తొలుత జనగామ, పెదరాంచర్లలో 10వేల మంది సభ్యులతో నడుస్తున్న రుద్రమాదేవి పొదుపు సంఘం అధ్యక్షురాలు సుగుణమ్మచే జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళా సాధికారితపై వల్లంపట్ల రచించిన పాటల ఆడియో క్యాసెట్‌ను మంత్రి కడియం ఆవిష్కరించి, విడుదల చేశారు. 2003లో రుద్రమాదేవి పొదుపు సంఘానికి బ్యాంకుల నుంచి మంజూరైన రూ.45 లక్షల చెక్కును ఆయన సంఘం అధ్యక్షురాలు సుగుణమ్మకు అందజేశారు. జిల్లా మహిళల్లో అధిక మార్కులను సాధించిన పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ఆటల పోటీల్లో ప్రతిభా పాటవాలను కనపరిచిన మహిళలకు, మహిళా శిశు సంక్షేమ శాఖలో అత్యుత్తమ సేవలను అందించిన ఆశాఖ ఉద్యోగులకు మంత్రి, సభకు హాజరైన ఇతర ప్రముఖులు బహుమతులను ప్రధానం చేశారు. డిఆర్‌డిఏ, బ్యాంకుతో అనుసంధానం చేసిన 60 డ్వాక్రా సంఘాలకు రూ.21.5 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ద్వారా వివిధ పథకాలకు ఎంపిక చేసిన లబ్దిదారులకు రూ.6 .1 లక్షలను అందజేశారు. దీనిలో బాలిక సంరక్షణ పథకం కింద 70 మంది బాలికలకు రూ.35 లక్షల రూపాయలను, రూ.5 వేల చొప్పున బ్యాంకులోజమ చేసిన పాస్‌పుస్తకాలను అందజేశారు. ఈసమావేశంలో సుమారు ఐదు వేలమంది మహిళలు, బాలికలు, విద్యార్థులు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లంలలో మహిళల ర్యాలీ

ఎల్లంల (జనగామ టౌన్) మార్చి 8 (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ఎల్లంల గ్రామంలో జనగామకు చెందిన రుద్రమదేవి మహిళా పొదుపుసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవునూరి చంద్రయ్య మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే గౌరవింపబడుతారో అక్కడ దేవతలు పూజింపబడుతారనే ఆర్యోక్తిని ప్రతి ఒక్కరు గుర్తు ఉంచుకొని మహిళలను గౌరవించాలని అన్నారు. మహిళలు సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కుర్రెం శ్రీనివాస్ గౌడ్, బాల్నె రవీందర్, బక్క శ్రీను, నవచైతన్య యూత్ సంఘం కార్యదర్శి యాదగిరి, పొదుపు సంఘం సూపర్‌వైజర్ కమల, టీరెళ్ళి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

మహిళా కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి దూపటి రాజేశ్వరి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సక్కుబాయి, జిల్లేల సుజాత, మట్ట రామక్క, గుడిపాటి వెంకటలక్ష్మి, దిడిగం నాగలక్ష్మి, గౌసియాబేగం, బండారి విజయలక్ష్మి, చంద్రకళ, జానకమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చౌడారం గ్రామంలో

## కుందారంలో...

లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో మహిళలు మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ

## ఎల్లంలలో...

ఎల్లంలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## ఓబుల్‌కేశ్వాపురంలో...

ఓబుల్‌కేశ్వాపురం గ్రామంలో ఆదర్శ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

# వరంగల్ వార్త



ఆదివారం 22, డిసెంబర్ 2002 16 పేజీలు


## పాడి గేదెల కొనుగోలుకు రూ.45 లక్షల రుణం

జనగామ, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) : జనగామ పట్టణంలోని రుద్రమా దేవి మహిళా పొదుపు సంఘం సభ్యులకు కాకతీయ గ్రామీణ బ్యాంక్ ద్వారా పాడి గేదెల కొనుగోలు కోసం రూ.45 లక్షల రుణాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.డి చిరంజీవులు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐక్యంగా ఉండి తీసుకున్న రుణాన్ని తీర్చేందుకు కృషి చేయాలని అన్నారు. కాగా రుద్రమాదేవి మాక్స్ సొసైటీకి భవన నిర్మాణానికి గాను డిఆర్‌డిఎ నుండి జిల్లా కలెక్టర్ రూ.12 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ భవన నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్.డి.ఓ మాణిక్ రావు, కెజిబి ఛైర్మన్ జగన్మోహన్, నాబార్డు ఏజిఎం సత్యప్రసాద్, పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రవీందర్ బాబు, అధ్యక్షుడు పాపిరెడ్డి, ఎం.ఆర్.ఓ గోవిందరాజులు, కెజిబి మేనేజర్ అప్పారావు, న్యూ ఇండియా ఇన్సురెన్స్ మేనేజర్ ఫణికుమార్, ఎ.ఇ భాస్కర్, సుంకరి యాదగిరి, టి.లక్ష్మన్ రుద్రమాదేవి అధ్యక్షురాలు మేకల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం 22, డిసెంబర్ 2002

## పొందిన రుణాలు చెల్లిస్తే మరింత ఆర్థిక సహాయం

జనగామ, డిసెంబరు 20 (న్యూస్ టుడే):పొదుపు సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకన్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే మరింత ఆర్థిక సహాయం చేయడానికి బ్యాంకులు ముందుకు వస్తాయని డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవులు సూచించారు. శుక్రవారం పట్టణంలోని



చెక్కులు అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు

రుద్రమదేవి సొసైటీకి రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి సంఘం గౌరవ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి.డి. మాట్లాడుతూ మహిళలు పొదుపు సంఘాల ద్వారా సంఘటితమై ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని, దానికి రుద్రమదేవి పొదుపు సొసైటీయే నిదర్శనమన్నారు. ఒకప్పుడు మహిళలను ఒక వేదిక పైకి తీసుకరావడం చాలా

ళలు చైతన్యవంతులై సమాజ మార్పులో ముందు ఉండటం, సంతోషదాయకమన్నారు. మహిళలు కేవలం పొదుపు కార్యక్రమానికే పరిమితం కాకుండా సమాజంలోని రుగ్మతలైన నిరక్షరాస్యత, మూఢనమ్మకాల నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతను నిర్వర్తించి, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని సూచించారు. మహిళల ఐక్యత కోసం కృషి చేస్తున్న రుద్రమదేవి మహిళా సొసైటీని అభినందిస్తూ డి.ఆర్.డి.ఎ. తరపున రుద్రమ మాక్స్ సొసైటీ సొంత భవనానికి 12 లక్షల రూపాయలు జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తారని భూమి పూజ కార్యక్రమం జరిపి నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిపారు. కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మెన వి.జగన్‌మోహన్ మాట్లాడుతూ రుద్రమదేవి సొసైటీ సభ్యులు తీసుకున్న రుణాలు పూర్తిస్థాయిలో చెల్లిస్తున్న దృష్ట్యా మరో 45 లక్షల రూపాయల చెక్కును సొసైటీ గౌరవ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మకు అందజేశారు. ఈ

వాటా కింద చెల్లించాల్సి ఉంటుందన్నారు. నాబార్డు ఎ.జి.ఎం. సత్యప్రసాద్ మాట్లాడుతూ రుద్రమదేవి మాక్స్ సొసైటీ ఇప్పటి వరకు కోటి రూపాయలు పొదుపు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పాలశీతల కేంద్రం మేనేజర్ ఎన్.రవీంద్రబాబు, పాడి గేదెల పెంపకం, ఎంపికలో తీసుకోవల్సిన జాగ్రత్తలు మెళుకువల గురించి వివరించారు. సమావేశంలో ఆర్డీఓ మాణిక్‌రావు, పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు మర్రి పాపిరెడ్డి, కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ టి.డి.కె.అప్పారావు, ఎమ్మార్వో గోవిందరాజులు, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ డెవలప్‌మెంట్ అధికారి టి.కె.ఫణికుమార్, సి.ఇ.ఓ.లు సుంకరి యాదగిరి, తాళ్ళ లక్ష్మణ్, ధరణి మ్యాక్స్ సొసైటీ సి.ఇ.ఓ. పన్నీరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు.




వరంగల్

ఆంధ్రభూమి

శనివారం 21, డిసెంబర్ 2002

8 పేజీలు


# పొదుపు సంఘాల మహిళలకు రుణాల పంపిణీ

జనగామ, డిసెంబర్ 20: జనగామ రుద్రమదేవి మహిళ పొదుపుపరపతి సంఘం మహిళలకు పాడిగేదల కొనుగో లుకు 45లక్షల రుణాలను శుక్రవారం సాయంత్రం కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వి.జగన్‌మోహన్ అంద జేసారు. ఈసందర్భంగా జరిగిన సమా వేశానికి సంఘం చైర్మన్ చీర్ర సుగుణ అధ్యక్షత వహించగా, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు ముఖ్యఅతిథిగా హాజరయాయ్యారు. అదేవిధంగా 2003సంవత్సరం క్యాలెండర్‌ను కూడా ఆయన ఆవిష్కరించారు. సమావేశంలో నాబార్డు ఎజిఎం సత్యప్రసాద్, పాల కేంద్రం మేనేజర్ ఎస్.రవీంద్రబాబు, మర్రి పాపిరెడ్డి, ఆర్డీఓ మాణిక్‌రావు, ఎమ్మార్వో గోవిందరాజులు, రుద్రమ దేవి సంఘం సిఇఓ సుంకరి యాదగిరి, కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, ధరణి సొసైటీ సిఇఓ పన్నీరు సత్యం, రుద్రమ సంఘం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ఈనాడు వరంగల్

ఆదివారం 7 డిసెంబరు 2003 ★★ 16 పేజీలు


# డ్వాక్రా మహిళలకు 'స్వరక్ష'

★ ప్రీమియం రూ. 40లు ★ బీమా మొత్తం రూ. 25 వేలు

★ పీడీ చిరంజీవులు సరికొత్త ప్రయోగం



(న్యూస్‌టుడే వరంగల్)

అసంఘటితంగా ఉన్న అబలలు అనతి కాలంలోనే స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి ప్రబల శక్తిగా...

సంస్థగా ఎది

గారు. వ్యాపార, వాణిజ్య రంగాలలో ఆరి తేరుతున్నారు. వాణిజ్య బ్యాంకుల రంగంలోనూ కాలుమోపారు. అనుకోని దుర్ఘటనలోనో... సహజంగానో... తనువు చాలిస్తే వారికి ముట్టేది ఆయా రంగాల్లో వారికొచ్చే వాటానే. అంతకు మించి రూపాయి కూడా అదనంగా చెల్లించే అవకాశం లేదు. అటువంటి వారికి ఏదో రూపంలో అదనంగా ఆదాయాన్ని అందించాలి. ఆమె మృతి చెందిన... ఆమెపై ఆధారపడిన కుటుంబం ఆర్థికంగా కూడా నిలదొక్కుకోవాలి. జిల్లా గ్రామీణాభివృద్ధి, వెలుగు సంస్థల ప్రాజెక్టు డైరెక్టర్ టి.చిరంజీవులు మదిలో అదే ఆలోచన మెదిలింది. ఆ ఆలోచనల్లోంచి రూపుదిద్దుకుంటున్నదే

స్వరక్ష...

కాకతీయుల వారసత్వంగా రూపాంతరం చెందిన 'రుద్రమ స్వరక్ష. జిల్లాలో మొత్తం డ్వాక్రా సంఘాల్లో మూడు లక్షల మంది మహిళలకు సభ్యత్వం ఉంది. వారందరికి బీమా సదుపాయం కల్పించాలన్న ఆలోచన తట్టింది. భారతీయ స్టేట్ బ్యాంక్ ఇప్పటికే అటువంటి బీమా పథకాన్ని ఒకదాన్ని అమలుపరుస్తోంది. కాకతీయ గ్రామీణ

బ్యాంకు ఎస్బీఐ సాయంతోనే అలాంటి పథకాన్ని వెలుగులోకి తెచ్చింది. ప్రీమియం మొత్తం మాత్రం రూ. 180లు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 25 వేలు బీమా మొత్తం అందిస్తారు. సహజంగా మరణించిన వారికి అది వర్తిస్తుంది. జీవిత బీమా సంస్థ 'జీవన శ్రీ' పథకాన్ని అమలు చేస్తోంది. కోటి వరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రిక్షా కార్మికులకు అందిస్తున్న బీమా సదుపాయం కూడా ఆ పథకం కిందనే. దానికి కూడా ప్రీమియం మొత్తం కనిష్ఠంగా నూరు రూపాయలు. కానీ సవా లక్ష నిబంధనలు. బీమా మొత్తం చేతికందేసరికి పాలసీదారులు ఎన్నో ఇబ్బందులను ఎదు

ర్కో వాలి. బీమా సంస్థను సొంతంగా నిర్వహించాలంటే ఇన్స్యూరెన్స్ రెగ్యులేట్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఇర్డా)నుంచి అనుమతి తీసుకోవాలి. ఆ సంస్థకు రూ. 100 కోట్ల బ్యాంక్ గ్యారంటీని సమర్పించాలి. అది సామాన్య విషయం కాదు. మరి ఏ విధంగా జిల్లాలో ఉన్న డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలందరికీ బీమా సదుపాయాన్ని వర్తింపజేయాలి? పీడీ చిరంజీవులను ఆలోచనల సుడిగుండంలో పడిపోయారు. జిల్లాలో ఉన్న డ్వాక్రా మహిళలందరికి సొంతంగానే ఒక బీమా పథకాన్ని అమలు చేయిస్తే ఎలా ఉంటుందన్న పరిష్కారంతో చిరంజీవులు ఆలోచనల ఒడ్డుకు చేరుకున్నారు. జిల్లాలో మొత్తం మూడు లక్షల మంది డ్వాక్రా మహిళలున్నారు. వారి ఒక్కొక్కరి నుంచి రూ. 40లు ప్రీమియం మొత్తం వసూలు చేస్తే రూ. 1.2

(మిగతా 6వ పేజీలో)

## డ్వాక్రామహిళలకు 'స్వరక్ష'

(మొదటిపేజీ తరువాయి)

కోట్లు వసూలు అవుతుంది. జిల్లాలో మరణాల రేటు 1.5 శాతం. అంటే ప్రతీ వెయ్యి మందికి ఏటా 15 మంది చనిపోతుంటారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాల్లో ఉన్న సభ్యుల వయస్సు 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు. ఆ వయసు వారి మరణ రేటు పాయింటు అయిదు శాతానికంటే తక్కువగానే ఉంటుంది. అంటే మూడు లక్షల మంది మహిళలలో 150 మంది ఏటా తనువు చాలిస్తుంటారని అంచనాకొచ్చారు. ఆ లెక్కన ఏటా ఒక్కొక్కరికి పాతికవేల వంతున చెల్లించాల్సి వచ్చే బీమా మొత్తం రూ. 37.5 లక్షలు. గరిష్ఠంగా రూ. 40 లక్షలుగా లెక్కేసుకున్నా... ఏటా మూడు లక్షల మంది డ్వాక్రా సభ్యుల నుంచి ప్రీమియం రూపేణ వసూలు చేసే మొత్తంలో రూ. 80 లక్షల వరకు మిగులుతుంటుంది. ఆ మొత్తాన్ని ఏ వాణిజ్య బ్యాంకులోనో కాకుండా... పోస్టాఫీసులోనే డిపాజిట్ చేస్తే గ్యారంటీ కూడా ఉంటుంది. ప్రీమియం మొత్తాన్ని డ్వాక్రా సంఘాలు ఆ సంఘంలో పొదుపు చేసుకొన్న... లేదా ఇతరత్రా వ్యాపారాల ద్వారా నిర్వహించిన లాభాల లోంచే మండల సమాఖ్యకు... అక్కడ నుంచి సమాఖ్యకు జమ చేయాల్సి ఉంటుంది. డ్వాక్రా మహిళలెవరైనా సహజంగా గానీ, ప్రమాదవశాత్తు గానీ మృతి చెందితే ఎలాంటి జాప్యం లేకుండా అక్కడికక్కడే... అప్పటికప్పుడే రూ. పాతికవేల బీమా మొత్తాన్ని చెల్లించాలన్నది ఆ పథకం ఉద్దేశం. జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని పీడీ చిరంజీవులు యోచిస్తున్నారు. ఏటేటా ప్రీమియం మొత్తం ద్వారా పెరిగే మొత్తం ఆధారంగా భవిష్యత్తులో ప్రీమియం మొత్తాన్ని కనిష్ఠంగా తగ్గించేందుకు కూడా వీలవుతుందని ఆయన భావిస్తున్నారు.

సామ్రాట్

# కన్నుల పండుగగా రుద్రమ తృతీయ మహాసభ

(సామ్రాట్ ప్రతినిధి)

స్థానిక జనగామ మండలం లోని రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ జనగామలో తృతీయ మహాసభ, ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో తేది 7-9-2002 శనివారం రోజున మధ్యాహ్నం 2-30 గం॥లకు గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి గా॥శ్రీ పొన్నాల లక్ష్మయ్య శాసన సభ్యులు ముఖ్య అతిథిగా శ్రీమతి సి.ఎస్. రామలక్ష్మి ఐ.ఎఫ్.ఎస్., కమీషనర్ ఉమెన్ ఎండవర్‌మెట్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ హైదరాబాద్ గారు సమావేశానికి చాలా ఆలస్యంగా వచ్చినా గాని మహిళలు, జనగామ రఘునాథపల్లి లింగాలఘణపురం నర్మెట మండలాల్లోని 63 గ్రామాల నుండే వేలాదిగా సభాస్థలానికి ఉ॥ 10-30 గం॥ల నుండి ఆటోలలో, జీపులలో, ట్రాక్టర్‌లలో, డి.సి.ఎం.లలో స్వచ్ఛందంగా విచ్చేసినారు.

రుద్రమదేవి మ్యాక్స్ గత 9 సంవత్సరాల నుండి చేస్తున్న కార్యక్రమాల పని తీరును పలువురు ప్రశంశించారు. రుద్రమ ఈ సంవత్సరం 5 మండలాలను ఆరు ఏరియాలుగా 15 మంది మహిళా సూపర్‌వైజర్స్‌గా ఒక సి.ఈ.ఓ., ఒక కోఆర్డినేటర్, 1 కంప్యూటర్ ఆపరేటర్, 1 అసిస్టెంట్ సహాయంతో కె.జి.బి. నుండి 89,86,657లు ఋణం తీసుకొని ఈ సంవత్సం నాటికి 81,58,501 రూపాయల పొదుపులతో 4,04,472 రూ॥ లాభాలలో ఈ జూన్ మాసం నాటికి చూస్తే 1 కోటి రూ॥ పొదుపు డిపాజిట్లను దాటినామని చెప్పటంలో సందేహం లేదు.

ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ గారిని నిర్వాహకులైన సంస్థ కోఆర్డినేటర్ నుంకరి యాదగిరి మరియు తాల్క లక్ష్మణ్ గార్లను సిబ్బంది కమీషనర్ రామలక్ష్మి గారు అభినందించారు. రామలక్ష్మిగారిని సభ్యులంతా కలిసి మా సభ్యులకు గ్యాస్ పొయ్యిలు ఇవ్వాల్సిందిగా కోరగా సభ్యుల కోరిక మేరకు మేడమ్‌గారు స్థానిక డీలర్ వద్ద నుండి ఇప్పించే ఏర్పాట్లు చేస్తామని వీరికి ఇచ్చే వీలుగా పి.డి. డి.ఆర్.డి.ఏ., గారికి సభాముఖంగా తెలియజేశారు.

రుద్రమదేవి మహిళా సంఘం ప్రస్తుతం ఇస్తున్న లోన్ 25 వేల నుండి 30 వేల వరకు ఇచ్చేటట్లు మహాసభలో తీర్మాణించుకొన్నారు.

అప్పు ఎక్కువగా అవుతున్న దృష్ట్యా ప్రతి సభ్యురాలు తాను తీసుకున్న అప్పుకు 10 వేలు అప్పు తీసుకొంటే రూ॥ 500/- భీమా క్రింద చెల్లించాలని తీర్మాణించుకున్నారు.

మరణించిన సభ్యురాండ్లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ 70 సంవత్సరాలు నిండిన 8 మంది మహిళా సభ్యురాండ్లను సత్కరించి పొదుపు అప్పు డి.ఆర్.డి.ఏ., విరమణ సభాముఖంగా చేయటం జరిగింది.

అంతేకాకుండా గ్రామాలలో 2 సంవత్సరాల క్రితము సంఘం నుండి విరమించుకొన్న సభ్యురాండ్లను మళ్ళీ పొదుపు సభ్యులుగా తీసుకొనుటను మహాసభ తీర్మానించనైనది.

మహాసభ జనగామ డివిజన్‌లోని అన్ని మండలాల్లో రుద్రమపొదుపు కార్యక్రమాల్ని ప్రారంభించాలని కూడా తీర్మాణించినది. ప్రస్తుతం పనిచేస్తున్న రఘునాథపల్లి, నర్మెట, మండలాల్లో సబ్ ఆఫీసులు పెట్టి అక్కడ జరిగే ఏరియా పాలక వర్గాలను అక్కడే జరుపుతూ కార్యక్రమాలు నిర్వహించాలని సభ తీర్మాణించినది. భవిష్యత్‌లో కాకతీయ గ్రామీణ భ్యాంక్ నుండి మళ్ళీ 500 మందికి క్రొత్త వారికి పాడి గేదెల ఋణం తీసుకొని సభ్యులకు ఇవ్వాలనే ఆలోచన ప్రస్తుతం ఉన్న ఫర్టిలైజర్ షాపు కాకుండా అప్నా బజార్‌లను మండల స్థాయిలో నెలకొల్పుతున్నట్లు సంస్థ సి.ఈ.ఓ., గారు తెలిపారు.

సంస్థలోని దాదాపు 8500 మంది యొక్క పూర్తి సమాచారం కంప్యూటరీకరణ చేయటం కూడా జరిగినది. ఇందుకు గాను సంస్థకు డి.ఆర్.డి.ఓ., వరంగల్ వారు 1 కంప్యూటర్ కాకతీయ గ్రామీణ బ్యాంకు హన్మకొండ వారు 1 కంప్యూటర్‌ను ప్రదానం చేశారు. ఇంకా భవిష్యత్‌లో ఎక్కువ భాగం గ్రూప్‌లపై దృష్టి సారించి గ్రూపు ప్రతిష్టత, గ్రూప్ లీడర్స్‌కి శిక్షణలు మరియు ఎవరి గ్రూపులు వారే సమర్థ వంతంగా నిర్వహింపజేసుకొనుటకు తగిన సహకారంను అందించాలని ఇంకా నాబార్డ్/ఎస్.ఐ.డి.బి.ఐ./ఆర్.యం.కె./ ఎవరైనా ముందుకు వచ్చి మ్యాక్స్ సొసైటికి లోన్ నేరుగా అతి తక్కువ వడ్డీకి ఇచ్చినట్లయితే రానున్న 2 సంవత్సరాలలో సభ్యుల నుండి వసూలు చేసే వడ్డీ రేటు కూడా తగ్గించ వచ్చునని సంస్థ అధికారులు తెలిపారు.

జిల్లాలోని అన్ని మాక్స్‌లకు ఆదర్శంగా ఇతర జిల్లాలకు మరియు రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటు మన వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని, మీరు మేము సంఘంలోని సభ్యులందరు సహాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకుందాము.

ఈ సమావేశానికి చిర్రా సుగుణ అధ్యక్షత వహించగా శ్రీ ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా వార్షిక నివేదిక శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు ఆవిష్కరించారు అంతే కాకుండా ఈ సమావేశానికి శ్రీ వి. జగన్ మోహన్ కె.జి.బి. చైర్మన్ శ్రీ టి. చిరంజీవులు, పి.డి. డి.ఆర్.డి.ఓ.,, పి.ఎన్. ప్రత్యప్రసాద్, ఎ.జి.యం. నాబార్డ్ పి. జోజి చైర్మన్ డబ్లుఎస్.డి.ఎస్.ఎస్. పి. కరుణాకర్‌రాజు చైర్మన్, జి. ప్రేమలతారెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్, ఆర్డీఓ మాణిక్‌రావు, యం.ఆర్.ఓ., గోవిందరాజులు, క్రబ్‌కో ఏరియా మేనేజర్ ఎస్. రామిరెడ్డి, మర్రి పాపిరెడ్డి, యస్.రవీంద్రబాబు మేనేజర్ ఎ.పి.డి.డి.సి. జనగామ, అప్పారావు మేనేజర్ కె.జి.బి., పి. బిక్షపతి సహకార డివిజనల్ అధికారి, కాయ్యెడి అరుణ బరోడా బ్యాంక్ మేనేజర్ ఎం.పి.పి. బొల్లవల్లి వసంత, జనగామ ఎం.పి.డి.ఓ., సరిత సంస్థ చైర్మన్ మేకల వెంకటలక్ష్మి, బోర్డాఫ్ డైరెక్టర్స్ మరియు కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, మేనేజర్ పోగుల కవిత సిబ్బంది సభకు 7000 ల మంది హాజరైనారు.

జనగామ, సెప్టెంబరు 3(వి.వి): జనగామ పట్టణంలోని రుద్రమ దేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ తృతీయ వార్షికోత్సవ మహాజన సభ ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు సంస్థ సి.ఇ.ఓ సుంకరి యాదగిరి తెలిపారు. సోమవారం జనగామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాక్స్‌ల కంటే ముందుగా తమ సంస్థ పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేసి కోటి రూపాయల పొదుపుతో, రెండున్నర కోట్ల టర్నోవర్‌తో ఎదుగుతున్నదని తెలిపారు. జనగామ, రఘునాథ పల్లి, లింగాల ఘణపురం, నర్మెట, బచ్చన్నపేట మండలాల్లోని 58 గ్రామాల్లో 8550 మంది మహిళలు సభ్యులుగా వున్నట్లు యాదగిరి వివరించారు. 7న

# 7న పొదుపు సంఘం 'మహాజన సభ'

జరిగే మహాజన సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా స్వయం ఉపాధి శాఖ కమిషనర్ సి.యస్.రామలక్ష్మి జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య, డి.ఆర్.డి.ఎ పి.డి చిరంజీవులు, వెలుగు పి.డి నిర్మల, కె.జి.బి చైర్మన్ జగన్మోహన్, నాబార్డు ఎ.జి.ఎం సత్యప్రసాద్, డి.సి.ఓ నర్సింహాచారి, మున్సిపల్ చైర్మన్ కరుణాకర్ రాజు, మార్కెట్ చైర్మన్ ప్రేమలతా రెడ్డి, డి.ఎస్పీ స్వామినారాయణ్ పవార్, ఆర్డీఓ మాణిక్ రావు ఎమ్మార్వో గోవిందరాజులు తదితరులు పాల్గొంటారని సంస్థ సి.ఇ.ఓ సుంకరి యాదగిరి వివరించారు. ఈ సమావేశంలో తాల్క లక్ష్మణ్, చిర్ర సుగుణ, పొగుల కవిత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
4-9-02

... వారు ఆశిస్తున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

6/9

జనగామ సెప్టెంబరు 2(వి.వి): లింగాల ఘణపురం మండలంలోని స్వర్ణ భారతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలైన కుర్రెం అనసూర్య తేలు కాటుతో ఆదివారం మృతి చెందినందున వారి కుటుంబానికి 5వేల నగదు ఆర్థిక సహాయం అందజేసినట్లు రుద్రమ మాక్స్ సొసైటీ నిర్వాహకులు సుంకరి యాదగిరి, తాల్క లక్ష్మణ్ లు తెలిపారు. సోమవారం బాధితుల కుటుంబానికి నగదు అందజేసిన అనంతరం మాట్లాడుతూ మృతురాలు రుద్రమ మాక్స్ సభ్యురాలిగా నెలవారి పొదుపు క్రమం తప్పకుండా చెల్లించి, సంస్థ నిబంధనలను పాటించినందున ఆమెకు రావలసిన సహాయం అందించామని వారు తెలిపారు. అనసూర్య మృతి పట్ల గ్రామ అధ్యక్షురాలు సోమలక్ష్మి, కార్యదర్శి అరుణ తదితరులు సంతాపం ప్రకటించారు.

విశాలాంధ్ర.

Ph: 23059(R), 23140(O).

# రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్,

Regd No.: AMC/WGL/DCO/98/98

ఇ.నెం. 5-4-112, అంబెద్కర్‌నగర్, జనగామ, జి॥ వరంగల్. 506 167.

లేఖ సంఖ్య :

తేది ..............................

ప్రచురణార్థం

## మహిళల ఐక్యతకు నిదర్శనం "రుద్రమ"

- పి.డి. చిరంజీవులు

ఒక్కటి కాలేని మహిళలు పొదుపు సంఘాల ద్వారా ఒక్కటై అనుకున్నది సాధించడం, ఐక్యతగా ముందుకు వెల్లడం సమాజ మార్పుకు దోహదపడుతుందని ఇందుకు నిదర్శనమే రుద్రమ మ్యాక్స్ సోసైటి అని డి.ఆర్.డి.ఎ. పి.డి, టి. చిరంజీవులుగారు అన్నారు.

శుక్రవారం రోజున జనగామలో రుద్రమదేవి సోసైటికి కాకతీయ గ్రామీణ బ్యాంక్ జనగామ శాఖ ద్వారా 45 లక్షలు పాడిగేదల ఋణ పంపిణి కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ గౌరవ అధ్యక్షురాలు చిర్ర సుగుణ సభాధ్యక్షత వహించగా ఈ సందర్భంగా పి.డి మాట్లాడుతూ మహిళలను ఐక్యత పరచాలంటే ఒకప్పుడు ఎంతో కష్టంగా ఉండేదని, స్వయం సహాయక, సంఘాలు, మాక్స్ సోసైటీల ద్వార మహిళలు చైతన్యవంతులై సమాజ మార్పులో ముందు ఉండడము సంతోషదాయకమని, సమాజ రుగ్మతలైన నిరక్షరాస్యత, మూడనమ్మకాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కుటుంబనియంత్రణ, పర్యావరణ పరిరక్షణలో పాలుపంచుకొని మార్పు చెందాలని ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని పేదరిక నిర్మూలన కోసం ఎవరికి వారే తమకు తాముగా కంకణ బద్దులుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళల ఐక్యత కోసం కృషి చేస్తున్న రుద్రమదేవి మహిళా మాక్స్ సోసైటిని అభినందిస్తూ డి.ఆర్.డి.ఎ. తరుపున రుద్రమ మాక్స్ సోసైటి సోంత భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు జిల్లా కల్లెక్టర్ గారు మంజూరు చేసారని తెలుపుతూ భూమి పూజ కార్యక్రమాన్ని భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేసారు. అనంతరం కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామ శాఖ అందిస్తూన్న 45 లక్షల రూపాయల చెక్కును అధ్యక్షురాలికి అందిస్తూ 2003 సంవత్సర రుద్రమ క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ క్రార్యక్రామానికి ప్రధాన వక్తలుగా పాలుగొన్న కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మెన్ వి. జగన్‌మోహన్ మాట్లాడుతూ రుద్రమ మాక్స్ సోసైటికి ఇస్తూన్న ఋణాలన్ని 100 % రికవరీతో తిరిగి చెల్లించడం ఎంతో గర్వకారణంగా ఉన్నదని తీసుకున్న ఋణాలన్ని సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. పి.యన్. సత్యప్రసాద్ నాభార్డ్ ఎ.జియం. మాట్లాడుతు రుద్రమ సభ్యులు తీసుకున్న ఋణాలు సక్రమంగా చెల్లిస్తున్నారు. అంతే కాకుండ గ్రామాల్లో బ్యాంకుల ద్వారా తీసుకున్న ఋణాలు కూడ సక్రమంగా చెల్లిస్తే బ్యాంకులు మరింత ముందుకు వచ్చి ఉదారంగా ఋణాలు అందిస్తాయని తెలిపారు.

ఈ సందర్భాంగా పాడి గేదల ఋణాలు పొందుతున్న మహిళలకు పాడి గేదల పెంపకములో, ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తలను మేలుకవల గురించి పాలశీతల కేంద్ర మేనేజర్ యన్. రవీంద్రబాబు మరియు అధ్యక్షులు మర్రి పాపిరెడ్డిగార్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. యస్. మాణిక్‌రావు కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ బి.డి.కె అప్పారావు జనగామ యం.ఆర్.ఓ. యు. గోవిందరాజులు, న్యూ ఇండియా అస్యూరేన్స్ కంపని డెవలప్‌మెంట్ అధికారి టి.కె. ఫణికూమార్, అసిస్టెంట్ ఎ.ఇ., భాస్కర్, సి.ఇ.ఓ. సుంకరి యాదగిరి కో-ఆర్డినేటర్ తాల్క లక్ష్మన్, ధరణి మాక్స్ సోసైటి సి.ఇ.ఓ., పన్నీరు సత్యం, రుద్రమ అధ్యక్షురాలు మేకల వెంకటలక్ష్మి, రుద్రమ డైరెక్టర్లు, సుపర్‌వైజర్లు, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, గ్రూప్ లీడర్స్ 500 మంది లబ్ధిదార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భవదీయులు

టి. లక్ష్మణ్, కో- ఆర్డినేటర్,

సామ్రాట్

# రుద్రమ దేవి మ్యాక్స్ సొసైటీ మహిళాలోకానికే ఆదర్శం

1994 లో ప్రారంభించ బడిన పొదుపు కార్యక్రమం 1998 వ సంవత్సరంలో అప్పటి గౌరవ కలక్టర్ శ్రీమతి శాలినీమిశ్రా గారి చేతుల మీదుగా ప్రారంభమైన మ్యాక్స్ సంస్థ దినదిన అభివృద్ధి చెందుతూ జనగామ కేంద్రంగా జనగామ, రఘునాధపల్లి, లింగాలఘణపురం మండలాలలోని 52 గ్రామాలలో 8646 మంది మహిళలలో రూ॥ 30/-లు నెలకొక సారి పొదుపు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఈ సంస్థ నేడు 1కోటి రూపాయల పొదుపులలో 2కోట్ల రూపాయలు కాకతీయగ్రామీణ భ్యాంక్ జనగామ శాఖ లింకేజీలో ఈ కార్యక్రమం నిర్వ[illegible]ది.

సంస్థను మొదటగా బలహీన వర్గాల అభివృద్ధి సేవా సంఘం అనే సంస్థ పరిచయం చే[illegible]నా అందులో పురుష కో ఆర్డినేటర్లు అయిన శ్రీ. నుంకరి యాదగిరి. బాల్క లక్ష్మన్‌ల నాయకత్వంలో ప్రారంభమై నేడు 20 మంది మహిళా సూపర్‌వైజర్స్‌తో 5 ఎరియాలుగా పనిచేయిస్తు ఒక్కొక ఎరియాకు 2 చొప్పున పంపించి ప్రతినెలా మొదటి తేదిన పొదుపులు ప్రారంభమై 12వ తేదికి వసూళ్ళు కార్యక్రమం పూర్తి చేసుకొని తిరిగి 15 వ తేది నుండి 2 వ దేది నాటికి తిరిగి గ్రామాలలో సమావేశాల ద్వారా నెలలో వసూలైన మొత్తం అప్పుతీసుకొన్న వారి వివరాలు రాని బాకీల వివరాలు మాట్లాడుకొని హాజరు తీసుకొని కార్యక్రమం ముగించుకొని [illegible]పర్‌వాజర్స్ వస్తుంటారు.

[illegible]మావేశాలు: ప్రతి నెల గ్రామాలలో సమావేశాల ద్వారా సభ్యులను గ్రూపులీడర్స్‌ను కూర్చుండబెట్టి గ్రామస్థాయి సామాజిక అంశాలమీద చర్చలు జరిపి ఎక్కువగా సంఘం యొక్క ఉద్దేశాలు తెలియజేయుచున్నారు.

మరణ విపత్సాహాయక హామీ పథకం:- ఈ పథకంలో ప్రతి సభ్యురాలు రూ॥100/- చెల్లించినట్లైతే ఎద్దైన కారణాల చేత ఆసభ్యురాలు చనిపోతే సంస్థ రూ॥5000/- ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ కార్యక్రమాలు ఇప్పటివరకు 35 మంది మహిళలకు 1,85,000/- రూపాయలు అందించనైనది ఈ కార్యక్రమం కేవలం రుద్రమాదేవికే కాకుండా బచ్చన్నపేట మండలంలోని దరణి మ్యాక్స్ సొసైటికి కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించ చేయటం జరిగింది.

ఫర్టిలైజర్:- సంఘంలో ఉన్న సభ్యులంతా వ్యవసాయం పై ఆధారపడిన వారు కావున వారి యొక్క అభివృద్ధిని ఆకాంక్షించన్తూ గత సంవత్సరం 1000 బస్తాలు, డి.ఏ.పి. యూరియా 600 బస్తాలు కొనుగోలుచేసి సభ్యులకు తక్కువరెట్లపై అందించినారు. ఈ సంవత్సరం మే 12 వ తేదిన రుద్రమదేవి మ్యాక్ సంస్థ డి.ఎ.పి. మరియు క్రిభ్‌కో యూరియా కంపెనీలలో డీలర్‌షిప్ తీసుకొని 13 లక్షల విలువ చేసే ఫర్టిలైజర్స్ కొనుగోలు చేయటం జరిగింది ఇందుకు కాకతీయ గ్రామీణ బ్యాంక్ జనగామ శాఖద్వారా 10 లక్షల ఋణాన్ని మంజూరి చేయటం జరిగింది.

పాడిగేదెలు:- జనగామ మిట్ట ప్రాంతం ఎలాంటి నీటివసతి లేనందున ఇక్కడి మహిళలు పాడిగేదలు కొనుగోలు చేసి వాటి ద్వారా రోజువారి ఆదాయం పెంచే కార్యక్రమంలో వారి జీవణంలో కొంత అభివృద్ధి సాదించవచ్చుననే ఉద్దేశ్యంతో పోయిన సంవత్సరం 2000 ఆగష్టు మాసంలో 45,00,000/- లు తీసుకొని 500 మందికి పాడిగేదలు లోన్ ఇచ్చి 2001 నవంబర్ సంవత్సరంలో 35,51,000/- తీసుకొని మళ్లి 500 మందికి ఋణం ఇచ్చి అన్ని పాడిగెదెలను న్యూ ఇండియన్ అసోసియేషన్ కంపెనీ ఒక్కొక్క గేదె రూ॥ 10,000/-ల క్రింద ఇన్యూరెన్స్ చేయించినారు గత సంవత్సరం 10 గేదెలు చనిపోగా 1,00,000/- ఇన్యూరెన్స్ క్లైమ్‌లు కూడా మంజూరి అయినాయి.

వ్యాపారం అప్పులు:- గ్రామీణ ప్రాంతాలలోని మహిళల యొక్క అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారం చేసుకొనే మహిళలకు చేయూతనిస్తూ ఉన్నద్వాపకాన్ని అభివృద్ధి పరుచుకొనుటకు ఒకొక్క సభ్యురాలికి 10-25,000ల వరకు కిరాణం, హోటళ్లు, బట్టలషాపు, సైకిల్‌షాపు, వాల్కనైజింగ్, టైలరింగ్, మోల్డింగ్, వెల్డింగ్, గాజులు, టెంట్‌హౌజ్‌ల కొరకు ఋణాలు ఇచ్చి 95% రీపె మెంట్‌లో తిరిగి చెల్లిస్తున్నారు. దీనికి అను బందంగా రుద్రమ సూపర్ మార్కెట్ ప్రారంభించాలనే యోచనతో ఎపి.డి.డి..ఇ వారి సుప్రభాతం పాలప్యాకెట్లను కూడా అమ్మటం జరుగుచున్నది. భవిష్యత్‌లో రుద్రమదేవి మాక్స్ సంస్థ నర్మెట, మద్దూరు, పాలకుర్తి దేవపుప్పుల, కొడకండ్ల, మండలాలలో రుద్రమశాఖలను ఏర్పాటు చేసి కార్యక్రమాలను విస్తృత పరుచనున్నది ఇప్పటికే నర్మెట మండలంలో 6 గ్రామాల్లో650 మందితో ఒక బ్రాంచిని ఏర్పాటు చేసి బ్యాంక్ ఆఫ్ బరోడా లో ఖాతాప్రారంభించి పనులు ప్రారంభించినది అని తెలుపుటకు సంతోషిస్తున్నాం.

కంప్యూటర్‌జైషన్:- జిల్లాలోనే మొట్ట మొదటి కంప్యూటరైజెషన్ అయిన మ్యాక్స్ సంస్థ ఈ యొక్క సంస్థలో 2 కంప్యూటర్లద్వారా సభ్యుల లెక్కలన్ని కంప్యూటర్స్ 1) డి.ఆర్.డి.ఎ. వరంగల్ వారు మరొకటి కాకతీయ గ్రామీణ బ్యాంక్ వారు సాయంచేయడం జరిగింది.

అప్పుభీమా:- సభ్యులు ఒక్కొక్కరు 10-25వేల లోను తీసుకొంటున్న దృష్యా ఎద్దైనా జరగరానిది జరిగిన సంస్థ గాని సభ్యురాలుగాని లాస్ కాకుడదనే ఉద్దేశ్యంతో అప్పుబీమా ఏర్పాటు చేయబోతున్నాం. ఇందుకు అప్పుతీసుకొనె ప్రతిసభ్యురాలు 100/- 5 రూ॥ చొప్పున చెల్లించి ఉండాలనెది దీనిలో సభ్యులు లాభపడతారని ఆలోచన. ఇట్టి కార్యక్రమం ఆగష్టు మాసం నుండి ప్రారంభించు చున్నాం. సంస్థ యొక్క పనితీరును పరిశీలించెందుకు ప్రభుత్వం ప్రభుత్వేతర సంస్థల నుంచి చాలామంది జిల్లా నలుమూలలనుండి మరియు బయిటి జిల్లాలనుండి ప్రభుత్వ సంస్థలైన పి.డి.డి.ఆర్.డి.ఎ. ఎమ్.ఈ.డి.హెచ్.సి. నుండి మరియు వారి స్వచ్చంద సంస్థ వరంగల్ నుండి పి.ఇ.ఎ.సి.ఇ భూవనగిరి నుండి కడప నుండి చూసివెళ్ళటం జరుగుచున్నది. అంతే కాకుండా జిల్లాకలెక్టర్ గారి నుండి ఉత్తమ మహిళ సొసైటి నాబాడ్ నుండి రాష్ట్రస్థాయి స్టాఫ్ లెవల్ అవార్డు ఫర్ బెస్ట్ పర్‌ఫామర్స్ అండర్ ఎస్.హెచ్. జి. బ్యాంక్ జూన్ 23, 2001 శ్రీ.పి.సి.రే. ప్రిన్సిపాల్ సెక్రటరీ రూరల్ డెవలప్ మెంట్ నుండి బహుమతి అందుకోవటం జరిగినా ఇంకా ఈ సంస్థ మరింత అభివృద్ధి చెంది ఎంతో మందికి ఆదర్శం కావాలని కోరుకుందాం.

రుద్రమ్మకు అనుబంధంగా రుద్రమ [illegible] నిర్మాణ సంస్థ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలోని మహిళలతో పాటు పురుష సంఘాలను నెలకొల్పాలని ఉద్దెష్యంతో దీనికి అనుబందంగా రిజిష్టర్ చేయించడ[illegible] జరిగింది. దీని ద్వారా పంచాయితి రాజ్ చట్ట[illegible] 73వ రాజ్యాంగ సవరణ గూర్చి ఒక అవగాహ[illegible] సదస్సు ఏర్పాటు చేసినారు. రఘునాథపల్లి జనగాం మండలాల్లోని, లింగాలఘణపురంక[illegible] చెందిన 45 మంది మహిళా,పురుష సర్పంచ్‌ల[illegible] హజరైనారు అంతెకాకుండా ఈ మద్యకాలం[illegible] బి.టి.కాటన్‌పై కుందార్రం, కిష్టగూడెం, కోమ[illegible] కంచనపల్లి పెంబర్తి గ్రామాలలో రైతుల[illegible] అవగాహన సదస్సులు నిర్వహించాయి.దీనిద్వా[illegible] బి.టి. పత్తి వేరుకాకుడదని నిర్ణయించుకున్నా[illegible] భవిష్యత్‌లో ఈ సంస్థ ద్వారా గ్రామాల[illegible] మహిళా, రైతు క్లబ్‌లు ఏర్పాటుచేసిన నూత[illegible] పద్ధతులలో వ్యవసాయం అనే అంశం ద్వా[illegible] సేంద్రీయ ఎరువుల వాడకంతో అధి[illegible] దిగుబడులు తెపించాలనేదే లక్ష్యం.

18-08-2002


Ph: 23140



# రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ లి.

రి.నెం. ఎయంసి/డిసిఓ/డబ్ల్యుజిఎల్ 98/98

సి.ఈ.ఓ.,
శ్రీ సుంకరి యాదగిరి

బాల్క లక్ష్మన్, కోఆర్డినేటర్

కార్యదర్శి
క్యామ్యోడి అరుణ్

గౌ॥ అధ్యక్షురాలు
చిర్ర సుగుణ

అధ్యక్షురాలు
మేకల వెంకటలక్ష్మి

శ్రీమతి పోగుల కవిత
మేనేజర్

డైరెక్టర్లు

| | |
|---|---|
| శ్రీమతి గుంటిపెల్లి భారతి | పసురమట్ల |
| శ్రీమతి ఆవుల ప్రమీలమ్మ | నారాయణపూర్ |
| శ్రీమతి మల్ల అంజమ్మ | గాన్గుపాడ్ |
| శ్రీమతి యెళ్ళ లక్ష్మి | పెద్దరాంచెర్ల |
| శ్రీమతి గొట్టం నిరంజని | మాదారం |
| శ్రీమతి గుడిపాటి పద్మ | వెల్డి |
| శ్రీమతి నీర్మాల శాంతమ్మ | పెంబర్తి |
| శ్రీమతి తమ్మడి మహేశ్వరి | నిడిగొండ |
| శ్రీమతి కొన్నె లక్ష్మి | గోవర్ధనగిరి |
| శ్రీమతి కాచరాజు సరళాదేవి | కుందారం |
| శ్రీమతి కీర్తి లక్ష్మినర్సయ్య | వెంకిర్యాల |
| శ్రీమతి బొమ్మగాని రాజేశ్వర్ | జనగామ టౌన్ |

మరియు
సూపర్‌వైజర్స్



బాల్క లక్ష్మన్
కోఆర్డినేటర్



## రుద్రమ నవ నిర్మాణ సంస్థ

రి.నెం. 7366

అధ్యక్షులు
శ్రీ సుంకరి యాదగిరి

కార్యదర్శి
శ్రీ కె. ఆరోగ్యం

కోశాధికారి
శ్రీ టి. లలిత

సామ్రాట్ సామాజిక, రాజకీయ వార పత్రిక
ప్రారంభోత్సవం మరియు స్వాతంత్ర్య దినోత్సవం
సందర్భం పురస్కరించుకొని చాంబర్ ఆఫ్ కామర్స్,
చేర్యాల వారి శుభాకాంక్షలు

# తడక లింగమూర్తి



అధ్యక్షులు
చాంబర్ ఆఫ్ కామర్స్
చేర్యాల.


18-08-2002

...ా !!

Ph: 08711 - 30820

...ురం),

# మహిళల ఆర్థిక ప్రగతి అభినందనీయం: డిఆర్‌డిఎ పిడి

జనగామ(టౌన్), నవంబర్ 28 (ఆన్‌లైన్): మ్యాక్స్ సొసైటీగా ఏర్పడి మహిళలు ఆర్థిక ప్రగతి సాధిస్తుండటం అభినందనీయమని డిఆర్‌డిఎ పిడి చిరంజీవులు అన్నారు. జనగామ మండలం శామీర్‌పేట గ్రామం సమీపంలో శుక్ర వారం జరిగిన రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ నాల్గవ ప్రాతినిధ్య మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి పథకాల పట్ల అవగాహన పెంచుకొని ప్రభుత్వ పథకాల చేయూత, ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. ఈ ప్రాంతంలో మ్యాక్స్ సొసైటీ ద్వారా నిర్వహించు కార్యక్రమాలకు డిఆర్‌డిఎ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సొసైటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కావలెను

**రుద్రమదేవి మహిళ మ్యాక్స్ సొసైటీ, లిమిటెడ్ నందు అకౌంటెంట్‌గా పనిచేయుటకు అనుభవము కలిగిన మహిళ అభ్యర్థి కావలెను.**

అర్హతలు:- 1. బీ.కాం.లో పట్టభద్రులై, కంప్యూటర్ అకౌంటింగ్‌లో పరిజ్ఞానము కలిగి ఉండవలెను. 2. వివాహిత అయి ఉండవలెను. 3. జనగామ పట్టణ నివాసులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. 4. దరఖాస్తు చేయగోరు మహిళలు ఈ క్రింది అడ్రస్ యందు తేది. 6-8-2003 మధ్యాహ్నం 12:00 గంటల నుండి సా॥ 5.00 గం॥ల వరకు మీ పూర్తి బయోడేటా వివరాలతో సంప్రదించగలరు.

## రుద్రమదేవి మాక్స్ సొసైటీ లిమిటెడ్

బ్రిడ్జి ప్రక్కన, బీరప్ప దేవాలయము రోడ్,

జనగామ. ఫోన్:-223140

వరంగల్

ఆంధ్రభూమి

శనివారం 30, నవంబర్ 2002 12 పేజీలు


# మహిళల స్వావలంభన సమాజాభివృద్ధికి మార్గదర్శి

## జిల్లాకలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి




డ్వాక్రాసంఘాల చైతన్యసదస్సులో ప్రపంగిస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి-

బచ్చన్నపేట, నవంబర్ 29: సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ఐక్యత ద్వారా పొదుపు సంఘాలు ఏర్పరుచుకొని అభివృద్ధి చెందితే సమాజం కూడా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లాకలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బచ్చన్నపేటలో ధరణి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘ, మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ప్రథమ మహాజనసభకు రెడ్డం బాలమణి అధ్యక్షత వహించగా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ పొదుపు సంఘాలు అనే భేదం లేకుండా మహిళలు పొదుపుసంఘాలు సక్రమంగా నడుపుకుని సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని కోరారు. సంఘ సభ్యులు పొదుపుతోపాటు చదువులో రాణించాలని అదేవిధంగా సభ్యుల పిల్లలందరికి చదువు నేర్పించే బాధ్యత తప్పనిసరి అన్నారు. 7సంవత్సరాల క్రింతం ప్రారంభమైన రుద్రమాదేవి మహిళాపొదుపు సంఘం పదివేల మంది సభ్యులతో కోటి రూపాయలు పొదుపు చేయడం జిల్లాలోనే ఆదర్శమన్నారు. పొదుపుసంఘాల్లో సభ్యులు పరిమితి సంతానం పాటించాలని అదేవిధంగా గ్రామాల్లో మహిళలను చైతన్య వంతులను చేసి ఇద్దరు పిల్లలుగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా ప్రోత్సహించాలని, అధిక సంతానం ఉంటే పేదరికం పెరుగుతుందని ఈవిషయాన్ని మహిళలు తూచాతప్పక పాటించాలన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టుడైరెక్టర్ చిరంజీవులు మాట్లాడుతూ జిల్లాలో పొదుపు ఉద్యమం ఒక శక్తివంతమైన ఉద్యమంగా నడుస్తుందని ఇప్పటివరకు 22,927పొదుపుసంఘాలు 3లక్షల 15వేల సభ్యులతో 95కోట్లు పొదుపుతో నడుస్తున్నాయని అన్నారు. చేర్యాల ఎమ్మెల్యే నాగపురి రాజలింగం మాట్లాడుతూ మహిళలు పొదుపులో ముందుండి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో జనగామ రుద్రమాదేవి పొదుపుసంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ, బచ్చన్నపేట ఎంపిపి జయమ్మరమేశ్‌రెడ్డి, ఎంపిడిఓ విజయ్‌స్వరూప్, ఎమ్మార్వో సారయ్య, సర్పంచ్ వేముల లక్ష్మయ్య, రుద్రమాదేవి కో-ఆర్డినేటర్ టి.లక్ష్మన్, సబ్‌డివిజన్ సహాయ అధికారి పి.బిక్షపతి, సిఇఓ ఎస్.యాదగిరి, ప్రజాచైతన్య సేవాసంస్థ కార్యదర్శి వన్నీరు సత్యం, కార్యదర్శి ఎస్.రాధ, కోశాధికారి వంగపల్లి తిరుమల, ఫీల్డ్ సూపర్‌వైజర్ గిరబోయిన సృజన, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు. వైద్యాధికారి శ్రీనివాస్ బదిలీ రద్దు చేయాలని, మహిళా డాక్టరును నియమించాలని ఎంపిటీసి బుర్రా బాలమణి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# ఈనాడు
# వరంగల్

శనివారం 30 నవంబరు 2002 ★ 16 పేజీలు


## మహిళలు ఐక్యతతో అన్నీ సాధించవచ్చు

బచ్చన్నపేట, నవంబరు 29 (న్యూస్ టుడే):పొదుపుతో పాటు మహిళలు ఐక్యంగా ఉంటే అనుకున్నది ఏదయినా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ధరణి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం ప్రథమ మహాజనసభకు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఏడేళ్లలో కోటి రూపాయల లావాదేవీలు నిర్వహిస్తున్న జనగామ రుద్రమదేవి సహకార పరపతి సంఘాల్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి సంఘం అభివృద్ధి సాధించాలన్నారు. ముఖ్యంగా పొదుపు సంఘాల సభ్యులకు ఉన్నత చదువులు లేకున్నా కనీస విద్య నేర్చుకుంటే సంఘాలు లాభాల బాటలో నడుస్తాయన్నారు. జిల్లా డ్వాక్రా గ్రూపులకే కాకుండా మ్యాక్స్ సంస్థ నిర్వహిస్తున్న ప్రైవేటు పొదుపు గ్రూపులకు సైతం దీపం పథకం వర్తింపజేస్తున్నామని ప్రభుత్వం ఆదేశాలు అందాయని చెప్పారు. జనవరి 2 నుంచి అమలయ్యే మధాహ్న భోజన పథకం మహిళ గ్రూపులకే అప్పగిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని సంఘాలకు ప్రభుత్వం సహకారం అందేట్లుగా చూస్తామని పేర్కొన్నారు. డి.ఆర్.డి.ఎ. పి.డి.

### కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

చిరంజీవులు మాట్లాడుతూ పొదుపు ఉద్యమంలో ముందున్న సంఘాలకు తన సహకారం ఉంటుందని చెప్పారు. చేర్యాల, జనగామ ఎమ్మెల్యేలు నాగపురి రాజలింగం, పొన్నాల లక్ష్మయ్యలు మాట్లాడుతూ జనగామ రుద్రమదేవి సంఘం తరహాలో ధరణి రూపుదిద్దుకోవాలని అన్ని సంఘాల డబ్బు ఉంటే ఏ బ్యాంకైన దగ్గరకు తీస్తుందని సూచించారు. ధరణి కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఉచిత స్థలం వచ్చేట్లుగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సభకు ధరణి మహిళా పరపతి సంఘ అధ్యక్షురాలు రెడ్డెం బాలమణి అధ్యక్షత వహించగా ఎంపీపీ జయమ్మ, ధరణి అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ, పి.భిక్షపతి రుద్రమదేవి సి.ఇ.ఒ. ఎస్.యాదగిరి, ప్రజా చైతన్య సేవా సంస్థ కార్యదర్శి పన్నీరు సైతం, రుద్రమ కోఆర్డినేటర్ లక్ష్మణ్ స్థానిక కె.జి.బి. మేనేజర్ నరేందర్ సర్పంచి వి.లక్ష్మయ్య, ధరణిలో భాగస్వాములైన అన్ని పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




ధరణి మహిళా పొదుపుసంఘంసమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌ప్రభాకర్‌రెడ్డి



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

వరంగల్

30, నవంబర్ 2002 — 8 పేజీలు


# స్వయం సహాయక సంఘాలకు 'ధరణి' ఆదర్శం కావాలి : కలెక్టర్

బచ్చన్నపేట, నవంబర్ 29 (ప్రభాతవార్త): బచ్చన్నపేట మండలంలో 11 గ్రామాలలోని పొదుపు సంఘాలన్ని కలిపి ఏర్పాటు చేసుకున్న ధరణి స్వయం సహాయక సంఘం మహిళలు పొదుపులో జిల్లాలోని మహిళా పొదుపు సహాయక సంఘాలకు ఆదర్శంగా నిలువాలని జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బచ్చన్నపేటలోని ధరణి పొదుపు సంఘం ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పొదుపు సంఘం అధ్యక్షురాలు రెడ్డం బాలమణి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జనగామకు చెందిన రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం కోటి రూపాయలు పొదుపు చేసి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిందని, రుద్రమదేవి సంఘం మాదిరిగానే 'ధరణి'పొదుపు సంఘం కూడా అభివృది సాధించాలని ఆయన అన్నారు. సమావేశంలో చేర్యాల, జనగామ ఎమ్మెల్యేలు నాగపురి రాజలింగం, పొన్నాల లక్ష్మయ్యలు మాట్లాడుతూ రూ.10 లక్షల పొదుపుతో ఆదర్శంగా నిలిచిన ధరణి పొదుపు సంఘం మహిళలకు దీపం పధకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం డిఆర్‌డిఎ పి.డి.చిరంజీవులు మాట్లాడుతూ పొదుపు సంఘాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని అన్నారు. జిల్లాలో 22 వేలకు పైగా పొదుపు సంఘాలలో 3 లక్షల 10వేల మంది మహిళలు పొదుపుతో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జయమ్మ, స్థానిక సర్పంచ్ వేముల లక్ష్మయ్య, సబ్ డివిజన్ సహకారం అధికారి బిక్షపతి, కెజిబి మేనేజర్ నరేందర్,సిఐఒ రుద్రమదేవి జనగామ యాదగిరి, లక్ష్మన్, ధరణి, రాధ, పన్నీరు సత్యం, తిరుమల, గిరబోయిన సృజన, ఎంపిడిఓ విజయ స్వరూప్, ఎమ్మార్వో సారయ్య, ఎంపిటిసిలు నాగలక్ష్మి, బుర్ర బాలమణి, పలువురు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ధరణి మహిళా పొదుపు సంఘం ప్రథమ వార్షికోత్సవ బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజలింగం, లక్ష్మయ్య

ఈనాడు
వరంగల్
గురువారం 21 నవంబరు 2002 ★ 12 పేజీలు

## సహకార సంఘాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యం

జనగామటౌన్, నవంబరు 20 (న్యూస్‌టుడే):సహకార సంఘాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమని జాతీయ సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శశిమోహన్ కోరారు. బుధవారం 49వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా పెంబర్తి బ్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి సబ్‌డివిజన్ అధికారి పి.భిక్షపతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శశిమోహన్ మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలు కూడా సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఏ సంఘంలో లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయో ఆ సంఘం సక్రమంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచి ఎం.రామచంద్రం, రుద్రమా మాక్స్ సొసైటీ కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, పెంబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు జనగాం సోమిరెడ్డి, బ్రాస్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఐల అనంతచారి, రుద్రమ మాక్స్ సొసైటీ సి.ఇ.ఓ. యాదగిరి, డైరెక్టర్లు నీర్మాల శాంతమ్మ, సూపర్‌వైజర్లు ఇందిరా, కమల, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సహకార సంఘాల సభ్యులచే గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

ఆంధ్రభూమి
గురువారం 21, నవంబర్ 2002

### ముగిసిన సహకార వారోత్సవాలు

వారంరోజులపాటు జరిగిన 49వ సహకార వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి. పెంబర్తిలో జరిగిన కార్యక్రమంలో సహకారశాఖ సబ్‌డివిజనల్ అధికారి బిక్షపతి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ శశిమోహన్ హాజరయ్యారు. మహిళలు స్వయం సంవృద్ధికోసం జనగామ రుద్రమాదేవి పొదుపు సంఘం సాధించిన విజయాలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.రాంచంద్రం, రుద్రమాదేవి సంఘం సిఇఓ. సుంకరి యాదగిరి, జనగామ విండో ఛైర్మన్ జనగామ సోమిరెడ్డి, సహకారశాఖ అధికారులు ఉపేందర్‌రెడ్డితోపాటు ఐల అనంతచారి, నీర్మాల శాంతమ్మ, రుద్రమ కో-ఆర్డినేటర్ ఆర్.లక్ష్మణ్, ఆడిటర్లు సత్యనారాయణరెడ్డి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 300మంది ర్యాలీ నిర్వహించారు.

**పాలశీతలీకరణ కేంద్రంలో..**

సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా ఇక్కడి పాలశీతలీకరణ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి మర్రి పాపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సహకార అధికారి బిక్షపతి, కేంద్రం మేనేజర్ రవీంద్రబాబు, సోమిరెడ్డి, లక్ష్మణ్, శశిమోహన్, లచ్చయ్య, తాల్క లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఈనాడు
## వరంగల్

గురువారం 24 అక్టోబరు 2002 ★ 16 పేజీలు


### పొదుపు సంఘ సభ్యులు శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనాలి

రఘునాథపల్లి, అక్టోబరు 23 (న్యూస్‌టుడే):పొదుపు సంఘంలోని ప్రతి మహిళా సభ్యురాలు శిక్షణ కార్యక్రమాలలో పాల్గొని అభివృద్ధి పథంలో పయనించాలని క్రిబ్‌కో మార్కెటింగ్ మేనేజర్ జస్వర్‌సింగ్ విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లిలో బుధవారం రుద్రమాదేవి మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులకు శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జస్వర్‌సింగ్, క్రిబ్‌కో సంస్థ అధికారి రామ క్రిష్ణ, రుద్రమాదేవి, మాక్స్ సొసైటీ అధ్యక్షురాలు చిర్ర సుగుణ, ఎంపీటీసీ సభ్యురాలు ఎడ్ల బాలమ్మ, మహిళా పొదుపు సభ్యులను చైతన్యపరిచారు. ఈ సమావేశంలో ఏరియా అధ్యక్షురాలు ఆవుల ప్రమీల, సంస్థ సీఈవో సుంకరి యాదగిరి, కోఆర్డినేటర్ లక్ష్మణ్, పర్యవేక్షకులు సుజాత, కళావతి తదితరులు ప్రసంగించారు.

Ph: 23059(R), 23140(O).

# రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్,

**Regd No.: AMC/WGL/DCO/98/98**

ఇ.నెం. 5-4-112, అంబెద్కర్‌నగర్, జనగామ, జి॥ వరంగల్. 506 167.

లేఖ సంఖ్య : గ్రామాల్లో ప్రచార కార్యక్రమం. తేది 19/10/2007

[illegible]

మహిళా జీవితాన్ని పాడి పశువులు వల్ల ఇబ్బందులు మరియు తొలగించాలని ముందు జాగ్రత్తగా [illegible] తెలియజేశారు [illegible] సహకారులకు కలిసిన [illegible] అని అనిమల్ హస్బెండరీ వరంగల్ జిల్లా [illegible] సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ సి. నర్సింహా తెలిపారు రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ [illegible] ఏరియా సభ్యులకు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "ఏరువాక" కేంద్రం ఏర్పాటు చేసిన [illegible] మహిళా పాడి రైతు అవసరానికి శిక్షణా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పశువులకు ప్రమాదకరమైన జబ్బులు గొంతువాపు, జబ్బవాపు మరియు పొదుగువాపు [illegible] వాటి లక్షణాలు నివారణ చర్యలు, [illegible] చర్యలు [illegible] వివరించారు. 'ఏరువాక కేంద్రం' వరంగల్ [illegible] సెంటర్ అధికారిణి డా॥ బిందు మాధురి మాట్లాడుతూ పశుపోషణలో మహిళల ఆవశ్యకత [illegible] వల్లన [illegible] వివరించారు.

ఈ సమావేశంలో [illegible] సహకార కేంద్రం అధ్యక్షులు [illegible] మాట్లాడుతూ [illegible] పాలకేంద్రం ద్వారా పశువులకు అందుబాటులో [illegible] వివరించారు. ఈ కార్యక్రమానికి [illegible] అధ్యక్షురాలు [illegible] రుద్రమ కార్యదర్శి [illegible] సొసైటీ [illegible] [illegible] 100 మంది మహిళలు పాల్గొన్నారు — [illegible]

ఈనాడు

వరంగల్

మంగళవారం 23 సెప్టెంబరు 2003 ★ 16 పేజీలు

## మహిళలు సంఘటితమైతే సమస్యలు మాయం

జనగామ, సెప్టెంబరు 22 (న్యూస్‌టుడే):మహిళలు సంఘటితమైతే ఎదురు లేని శక్తిగా రూపొందుతారని తద్వారా అన్ని సమస్యలు మటుమాయమవుతాయని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. రుద్రమదేవి మ్యాక్ సొసైటీ-కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామ శాఖ అనుసంధాన(లింకేజీ) కార్యక్రమంలో భాగంగా సోమవారం 'రుద్రమ' భవనంలో సభ్యులకు రు.25 లక్షలను రుణంగా అందించారు. సంస్థ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఒకరితో మరొకరు ఐక్యంగా ఉండరనే మాటకు కాలం చెల్లిందని 'రుద్రమ' సభ్యులు నిరూపించారన్నారు. 10 వేల మంది మహిళలు ఒక్క తాటిపై నిలిచి రు.కోటి ముప్పై లక్షలు పొదుపు చేయడం అద్భుతమన్నారు. గ్రామీణ మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న రుద్రమ మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. ముఖ్యమంత్రి స్వహస్తాలతో సంస్థ నూతన భవనాన్ని ప్రారంభింపజేసేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. క్రిచ్‌కో సంస్థ ఏరియా మేనేజర్ రాంరెడ్డి రుద్రమ సంస్థకు 50 కుర్చీలు, రు.18వేల విలువైన జనరేటర్ అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తొలివిడతగా 130 మంది సభ్యులకు రు.18.62 లక్షలను అందజేశారు. కాకతీయ గ్రామీణ బ్యాంక్ జనగామ శాఖ నిర్వహకుడు (మేనేజర్) బి.డి.కె. అప్పారావు, సంస్థ సమన్వయకర్తలు సుంకరి యాదగిరి, తాల్క లక్ష్మణ్, బ్రాంచి మేనేజర్, ఏరియా సూపర్‌వైజర్లు, గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
శుక్రవారం 28 జూన్ 2002 ★ 16 పేజీలు

# కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్‌కు సీఎం అవార్డు

వరంగల్ టౌన్, జూన్ 27(న్యూస్‌టుడే): స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు అందజేయటంలో రాష్ట్రంలోనే మూడో వరుసలో నిలిచిన కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వి.జగన్‌మోహన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెస్ట్ బ్యాంకర్ అవార్డును ప్రదానం చేశారు. ఈనెల 25న హైదరాబాద్‌లో జరిగిన



సీఎం నుంచి అవార్డు అందుకుంటున్న కేజీబీఛైర్మన్ జగన్‌మోహన్

క కార్యక్రమంలో సీఎం కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వి.జగన్‌మోహన్‌కు అందజేశారు. జిల్లాలోని 3,350 స్వయం సహాయక మహిళా సంఘాల ఉపాధి కల్పనకు రూ. 4 కోట్లు కాకతీయ గ్రామీణ బ్యాంకు రుణంగా అందజేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో కాకతీయ గ్రామీణ బ్యాంకు మూడొవ వరుసలో నిలువ గలిగింది. అదేవిధంగా జిల్లాలోని జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంకు బ్రాంచి నుంచి 640 స్వయం సహాయక మహిళా గ్రూపులు కలిగి ఉన్న రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీకి రూ. 1.3 కోట్లు రుణంగా అందజేసింది. దీంతో పాటు ఆత్మకూరు మండలంలోని ఊరుగొండ కాకతీయ గ్రామీణ బ్యాంకు శాఖ కూడా స్థానికంగా ఉన్న 165 స్వయం సహాయక గ్రూపులకు రూ. 32 లక్షలు రుణంగా పంపిణీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ రెండు శాఖలకు ఉత్తమ బ్రాంచి అవార్డులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రదానం చేశారు.

## జనగామ కె.జి.బి.కి అవార్డు

జనగామ, జూన్ 27 (న్యూస్‌టుడే):గ్రామీణ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించినందుకు రాష్ట్ర స్థాయిలో కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామ శాఖకు రెండవసారి ఉత్తమ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కెజిబి బ్రాంచి మేనేజర్ బి.డి.కె. అప్పారావుకు అవార్డు అందజేశారు. కె.జి.బి. జనగామ శాఖ ఈ సంవత్సరం 538 స్వయం సహాయక గ్రూపులకు రూ.1.47కోట్లు రుణంగా అందజేసింది. బ్యాంకు ప్రత్యక్షంగా 200 గ్రూపులకు రూ.35 లక్షల మంజూరు చేయగా, స్వచ్ఛంధ సంస్థల ద్వారా 275 గ్రూపులకు రూ.1.12కోట్లు మంజూరు చేసింది. రాష్ట్రంలోనే మన జిల్లాలో అత్యధికంగా అంటే 3350 గ్రూపులకుగాను రూ.7.54కోట్లు బ్యాంకు లింకేజి కార్యక్రమం కింద రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అప్పారావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వీలుగా ప్రణాళికలు రూపొందించి రుణాలు మంజూరు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు తమ భర్త సంపాదనపై ఆధారపడుతుండటంతో తమ పిల్లల చదువు, ఇతరత్రా అవసరాల కోసం



సీఎం నుంచి అవార్డు అందుకుంటున్న కేజీబీజనగామశాఖ మేనేజర్ అప్పారావు

అవసరమైన ఆర్థిక సహాయం లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని స్వయం పొదుపు సంఘాలకు ప్రోత్సహించామన్నారు. బ్యాంకు లింకేజి కింద తమ బ్యాంకుకు రాష్ట్రస్థాయి అవార్డు లభించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందని రాష్ట్రస్థాయిలో రెండవసారి అవార్డు పొందిన దృష్ట్యా స్వయం పొదుపు సంఘాలకు ఆర్థిక సహాయం అందజేసే ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

# కాకతీయ గ్రామీణ బ్యాంకు

ప్రధాన కార్యాలయము : హన్మకొండ. జి॥ వరంగల్. ఫోన్: 577880, 568010

## కృతజ్ఞతాభివందనములు

నేటితో కాకతీయ గ్రామీణ బ్యాంకు 20 వసంతాలు దిగ్విజయంగా ముగించుకొని 21 సం॥లోకి అడుగిడుతున్నది. ఈ శుభసంధర్భమున బ్యాంకు అభివృద్ధికి దోహదమైన మా ఖాతాదారులకు, రైతు సోదరులకు, యువతకు, స్వయం సహాయక మహిళా బృందాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు మరియు శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

బ్యాంకుకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు మరియు పాత్రికేయులకు మా కృతజ్ఞతలు.

ఈ శుభ సంధర్భమున మాకు ప్రోత్సాహమిస్తున్న భారతీయ రిజర్వు బ్యాంకు, నాబార్డులకు, బ్యాంకు వాటాదారులైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు భారతీయ స్టేట్ బ్యాంకుకు మా నమస్సుమాంజలి.

ఇదే స్ఫూర్తితో, సమిష్టి కృషితో జిల్లా ఆర్థికాభివృద్ధికి మరియు గ్రామీణ వికాసానికి పునరంకితమవుతూ....

చైర్మన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు సిబ్బంది.

మన జిల్లా — మన బ్యాంకు — మన కె.జి.బి.




# ఇది మహిళా విజయం



సీఎం నుంచి అవార్డు అందుకుంటున్న చిరంజీవులు

క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డును అందుకున్న సందర్భం[illegible]పీడీ చిరంజీవులుతో 'న్యూస్‌టుడే' ముచ్చటించి[illegible] మహిళాభివృద్ధిలో జిల్లా సాధించిన విజయంపై ఆయన్ను ఇంటర్వ్యూ చేసింది....

**ప్ర:** అవార్డు పై మీ స్పందన?

**జ:** ఈ అవార్డు నా ఒక్కనిది కాదు.. ఇది మహిళా విజయం. పొదుపు ఉద్యమంలో భాగస్వాములైన డ్వాక్రా మహిళలకు, వారికి ఆర్థికంగా చేయుతనందించిన బ్యాంక్ అధికారులకు, గ్రూపులను చైతన్యపర్చిన ఎపిఓలకు, ప్రోత్సాహాన్ని అందించిన ఎజీఎం సత్యప్రసాద్‌కు, ఎల్‌బిఓ మధుసూదన్‌కు, అందరిని సమన్వయపరిచి విజయానికి నాయకత్వం వహించిన జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి ఈ కీర్తి దక్కుతుంది. సమష్టికృషితో సాధించిన విజయమిది.

**ప్ర:** ఈ విజయం వెనుక కారణాలు..?

**జ:** కచ్చితమైన ప్రణాళికతో ముందుకు పోతున్నాం. పటిష్టమైన వ్యవస్థను గ్రామస్థాయిలో నెలకొల్పాం. పొదుపుపై మహిళలకు అవగాహన కల్పించటంలో విజయం సాధించాం. గత ఐదు సంవత్సరాలుగా మేం చూపిన ఎఫెర్ట్స్ ఇప్పుడు ఫలితానిచ్చాయి.

**ప్ర:** గ్రామస్థాయిలో ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టారు?

**జ:** 53 సంవత్సరాల స్వాతంత్ర్యానంతర

## డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు

కాలంలో గత ఐదు సంవత్సరాలలో సాధించినంతగా మహిళాభివృద్ధి అంతకముందుకు జరగలేదు. మహిళలను వంటింటికే పరిమితం చేశారు. పొదుపు సంఘాల ఏర్పాటుతో మహిళాభ్యుదయానికి బీజం పడింది. మహిళా సంఘాలు సక్రమంగా నడవటానికి గ్రామదీపిక వ్యవస్థను ఏర్పాటుచేశాం. ఒకరకంగా చెప్పాలంటే రాష్ట్రంలో కచ్చితంగా గ్రామదీపిక వ్యవస్థ అమలు అయ్యింది మన జిల్లాలోనే. నిరంతరంగా శిక్షణా కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామస్థాయిలో నిర్వహించాం. గ్రూపులకు కూడా చెల్లింపులు, వసూళ్లపై క్రమశిక్షణ అలవర్చాం.

**ప్ర:** బ్యాంకుల్లో గ్రూపుల అనుసంధానం గూర్చి వివరించండి..?

**జ:** బ్యాంకుల్లో గ్రూపుల అనుసంధానం అనేది ఒక నోబుల్ పథకం. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగటానికి ఇది దోహదపడుతుంది. తమ అవసరాలను తామే తీర్చుకోగల సాధికారికత మహిళలకు దక్కుతుంది. బ్యాంకుల్లో పొదుపుచేసి రుణాలు పొందటం వల్ల ఆర్థికంగా బలపడి పేదరిక నిర్మూలన సాధ్యమవుతోంది. ఆత్మగౌరవం పెంపొందటమే కాకుండా ఆత్మవిశ్వాసం పెరిగింది. మహిళా సంఘాలు కేవలం పొదుపు ఉద్యమంలోనే కాకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలైన సంపూర్ణ అక్షరాస్యత, కుటుంబ నియంత్రణ, మొదలైనవి విజయవంతం కావటానికి పాటుపడుతున్నాయి. ఇదంతా బ్యాంక్ లింకేజితో సాధ్యమవుతోంది.

**ప్ర:** గ్రూపులకు బ్యాంకుల అనుసంధానంలో మీ పాత్ర ఏమిటి?

**జ:** చిత్తశుద్ధి, అంకితభావంతో వందశాతం పనిచేస్తున్నాం. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో అర్హతగల గ్రూపులను లెక్కించి, వారికి రుణం ఇప్పించేందుకు బ్యాంక్ అధికారులను ఒప్పిస్తున్నాం. గ్రూపులకు రుణాలు అందించటం వల్ల బ్యాంకర్లకు వచ్చే లాభాలను వివరిస్తున్నాం. సెంచరీక్లబ్‌లు ఏర్పాటుచేసి వంద గ్రూపులను అనుసంధానం చేసిన బ్యాంక్ మేనేజర్లకు అవార్డులిస్తున్నాం. మేనేజర్లకు శిక్షణా తరగతులు నిర్వహిస్తూ లింకేజీని సమీక్షిస్తుండటం వల్ల తెలంగాణ జిల్లాలోనే మన జిల్లా విజయపథంలో ముందుంది.

**ప్ర:** మహిళా స్వయం సంఘాలకు ఎటువంటి ఉపాధి అవకాశాలు కల్పించారు?

**జ:** పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం పశువులను అందజేశాం. భూమి కొనుగోలు పథకం, ట్రాక్టర్లు, కిరాణాషాపులు, గొర్రెల పెంపకం, మొదలైన వాటిని ఎక్కువగా (మిగతా 15 పేజీలో)

# ఇది మహిళా విజయం

(మొదటి పేజీ తరువాయి)

అందించాం. పర్వతగిరిలో ఇటీవలనే సుజన మాక్స్ కారంపొడి ఫ్యాక్టరిని నెలకొల్పాం. పాడి పశువులను అభివృద్ధి చేయటానికి పూనేకి చెందిన భారతీయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫెడరేషన్(బేఫ్) సహకారంతో కృత్రిమ గర్భధారణ పద్ధతిని ప్రవేశపెట్టాం. ఇకనుంచి అధిక ఉత్పత్తినిచ్చే పాడిపశువులను ఇక్కడి నుంచే సరఫరా చేయవచ్చు

**ప్ర:** ఇప్పటి వరకు ఎన్ని సంఘాలకు అనుసంధానం చేశారు?

**జ:** జిల్లాలో మొత్తం 22800 మహిళా గ్రూపులు ఉండగా అందులో అర్హత కలిగినవి సుమారు 18 వేల వరకు ఉంటాయి. ఇప్పటి వరకు సుమారు 13 వేల సంఘాలకు బ్యాంక్‌లింకేజి కల్పించాం. కొన్ని సంఘాలకు రెండు, మూడు సార్లు అనుసంధానం చేసిన సందర్భాలున్నాయి. అలా చూస్తే జిల్లాలో సుమారు 20 వేల సంఘాలకు అనుసంధానం చేసినట్లు అవుతోంది. 2001-2002 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం పది వేలు కాగా 10072 సంఘాలకు బ్యాంక్ లింకేజి కల్పించాం.

**ప్ర:** భవిష్యత్ ప్రణాళిక ఏమిటి?

**జ:** ఇంత వరకు లింకేజీ కాని సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో పని పూర్తిచేస్తాం. లక్ష రూపాయాలు దాటిన సంఘాలకు ఆదాయవనరులపై శిక్షణనిచ్చి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తాం. జిల్లాలో బనీయన్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం. 1997-98లో 2 గ్రూపులతో రూ.12 వేలతో ప్రారంభమైన పొదుపు మొత్తం 2001-2002 నాటికి 10,072 గ్రూపులతో 1827.69 లక్షలకు చేరుకుంది. 2002-2003 ఆర్థిక సంవత్సరంలో 12 వేల గ్రూపులు 30 కోట్లు లక్ష్యంగా నిర్ణయించారు. కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమించి ఈసారి ప్రథమ స్థానంలో నిలుస్తాం.

# రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లి., జనగామ

Regd No.: AMC/WGL/DCO/98/98

తేది : 26/6/2002

| గ్రామము : — | ఏరియా : — | సొసైటీ : [illegible] |
|---|---|---|

[illegible] మహిళా పొదుపు సంఘం [illegible]

## వసూళ్ళు - చెల్లింపుల పట్టిక

ర.నెం. ............ నుండి ............ వరకు ............

| వసూళ్ళు | రూ. | పై. | చెల్లింపులు | రూ. | పై. |
|---|---|---|---|---|---|
| వాటాధనము (164) | 1640 | 00 | పొదుపు వాపసులు (59) | 72,767 | 00 |
| పొదుపులు 2066/6146 | 2,36,840 | 00 | DRAS వాపసులు (51) | 5872 | 00 |
| కొత్తవి | | | గ్రామాలలో ఇచ్చిన అప్పులు (43) | 1,42,000 | 00 |
| పాతవి | | | సొసైటీలో ఇచ్చిన అప్పులు (147) | 6,38,900 | 00 |
| మొత్తము 3429/2041 | 7,88,025 | 00 | DRAS ఋణములపై వడ్డీ | 18,400 | 00 |
| అప్పులు 880/538 | 2,34,750 | 00 | DRAS ప్రవేశ రుసుము (155) | 15,500 | 00 |
| అప్పుల అసలు 304/258 | 1,92,350 | 00 | వేతనములు (56) | 3,59,500 | 00 |
| అప్పుల వడ్డీ | 3,27,225 | 00 | సూపర్‌వైజర్ వేతనము | 15805 | 00 |
| ఆలస్య రుసుము | 2902 | 00 | సహాయక సూపర్‌వైజర్ వేతనం | 11410 | 00 |
| దరఖాస్తు రుసుము (43) | 86 | 00 | గ్రామపాలకవర్గ గౌరవ భృతి | 3485 | 00 |
| బ్యాంక్ నుండి తీసినవి | — | | నిర్వహణ ఖర్చులు | 2,96,000 | 00 |
| ~~DRAS ప్రవేశ రుసుము (155)~~ | ~~15,500~~ | ~~00~~ | ప్రయాణ ఖర్చులు | 52,659 | 00 |
| DRAS సొసైటీ డిపాజిట్స్ (51) | 5872 | 00 | ఆఫీసు అద్దె | 2,25,000 | 00 |
| DRAS నుండి ఋణములు | 25,000 | 00 | సమావేశపు ఖర్చులు | 61,671 | 00 |
| పాస్ పుస్తకములు (164) | 1640 | 00 | దండోరా | 3000 | 00 |
| పొదుపులపై జమ చేసిన వడ్డీ | 294 | 00 | ఆతిథ్యము | | |
| సమితి నుండి ఋణములు (57) | 285 | 00 | ప్రింటింగ్ మరియు స్టేషనరీ | | |
| S.B. A/C పై వచ్చిన వడ్డీ (128) | 68,850 | 00 | సొసైటీ పాలకవర్గం ఖర్చు | | |
| [illegible] (64) | 16,320 | 00 | పాలకవర్గ సభ్యుల గౌరవ భృతి | 5000 | 00 |
| ఇతరములు | 150 | 00 | DRAS సమావేశపు ఖర్చులు | 68,860 | 00 |
| | | | ప్రయాణ ఖర్చులు | 16,320 | 00 |
| | | | ఇతరములు | | |
| వసూళ్ళ మొత్తము | 19,17,629 | 00 | చెల్లింపుల మొత్తము | 20,11,939 | 00 |
| ప్రారంభ నిల్వ | 2,38,148 | 00 | ముగింపు నిల్వ | 1,43,838 | 00 |
| పూర్తి మొత్తము | 21,55,777 | 00 | పూర్తి మొత్తము | 21,55,777 | 00 |

1,43,838:00




## జనగామ కె.జి.బికి ఉత్తమ అవార్డు

జనగామ, జూన్ 24 (ప్రభాతవార్త) : రాష్ట్ర స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు చేసిన సేవలకు గాను జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఈ విషయమై ఆ బ్యాంక్ మేనేజర్ బి.డి.కె అప్పారావు సోమవారం ఒక ప్రకటన చేస్తూ మహిళా సంఘాలను ప్రోత్సహించే విషయంలో గ్రామీణ బ్యాంక్‌లు చేసిన సేవలలో భాగంగా తమకు ఈ అవార్డు లభించిందని ఆయన వివరించారు. మంగళవారం హైద్రాబాద్‌లోని వైస్రాయ్ హోటల్‌లో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నామని వివరించారు.


**కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ (ఎంసెట్) కళాశాల**

ద్వారకపేట్ రోడ్, నర్సంపేట, జిల్లా॥ వరంగల్.
ఫోన్. నెం. 30330, 32330 (ఓ), 22255 (రె)

**హార్దిక శుభాకాంక్షలు**

జనగామ ప్రాంతంలోని మహిళా స్వయం సంఘాలకు ఎనలేని సేవలు చేసి ఉత్తమ రాష్ట్ర స్థాయి అవార్డు సాధించి తేది : 25-06-2002 నాడు ముఖ్యమంత్రి **చంద్రబాబు నాయుడు** చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సందర్భంగా **జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్** మేనేజర్ B.D.K అప్పారావు గారికి, అకౌంటెంట్ A. నాగేశ్వర్ రావు గారికి, క్యాషియర్ L. రఘు గారికి మా హార్దిక శుభాకాంక్షలు

అభినందనలతో...

M/S **శ్రీ సాయి వైన్స్**, బస్టాండ్ రోడ్, జనగామ, ఫోన్ : 22113

**కిరణ్మయి చిట్‌ఫండ్ కంపెనీ**, స్వర్ణ కళామందిర్ రోడ్, జనగామ : ఫోన్ : 20939

**డాక్టర్ పి. కరుణాకర్ రాజు**, మున్సిపల్ చైర్మన్, జనగామ : ఫోన్ :

**కరస్పాండెంట్ అండ్ స్టాఫ్**, ఎబివి హైస్కూల్, జనగామ.

**రుద్రమాదేవి మహిళా మాక్స్ సొసైటీ లి.** జనగామ. ఫోన్ : 23140

**అనంతలక్ష్మి చిట్‌ఫండ్ ప్రై.లి.** జనగామ. ఫోన్ : 20105


## జనగామ కెజిబి శాఖకు ఉత్తమ రాష్ట్రస్థాయి అవార్డు

న్యూస్‌ఫ్లాష్

జనగామ, జూన్ 24: జనగామ పట్టణంలోని నెహ్రూ పార్కు వద్దనున్న జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్‌కు ఉత్తమ రాష్ట్రస్థాయి అవార్డు లభించిందని కెజిబి బ్రాంచి మేజర్ ఆర్.డి.కె అప్పారావు తెలిపారు. జనగామ ప్రాంతంలోని వివిధ గ్రామాల్లోని మహిళ స్వయం సహాయక బృందాలకు చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రప్రభుత్వం రాష్ట్రస్థాయి అవార్డును జనగామ కెజిబి శాఖకు ప్రకటించిందని ఆయన వివరించారు. ఈ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా


...ం 25, జూన్ 2002

ఈనాడు వరంగల్




# కలెక్టర్‌కు 'బెస్ట్ లీడర్' అవార్డు

సుబేదారి, జూన్ 24(న్యూస్‌టుడే): స్వయం సహాయక బృందాలను బ్యాంకులతో అనుసంధానం చేయటంలో జిల్లాను రాష్ట్రంలోనే ఉన్నత



స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డికి 'బెస్ట్ లీడర్' అవార్డు ప్రదానం చేయనున్నట్లు నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ జె.ఆర్.సారంగల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం మొత్తంలో లక్షా 17 వేల 352 స్వయం సహాయ బృందాలను బ్యాంకు రుణాలతో అనుసంధానం చేయగా, వీటిలో ఒక్క వరంగల్ జిల్లాలోనే 10,012 బృందాలను బ్యాంకులతో అనుసంధానం చేసి 22 కోట్ల 35 లక్షల రూపాయల రుణంగా అందించారని తెలిపారు. జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపటానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్‌కు బెస్ట్ లీడర్ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు **(మిగతా 15వ పేజీలో)**


## కాకతీయ గ్రామీణ బ్యాంక్ జనగామ శాఖకు
## హార్ధిక శుభాకాంక్షలు

జనగామ ప్రాంతంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు చేసిన సేవలకు కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామ శాఖ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొంది దివి. 25.6.2002 మంగళవారం రోజున హైద్రాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబునాయుడు** గారి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును అందుకుంటున్న శుభసందర్భంగా జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ **B.D.K.అప్పారావు** గారికి, ఎకౌంటెంట్ **ఎ.నాగమల్లేశ్వర్‌రావు** గారికి, మరియు క్యాషియర్ **ఎల్.రఘు** గార్లకు మా హార్థిక శుభాకాంక్షలు.

*Best wishes From...*

★ **దీప్తి ఇంజనీరింగ్ వర్క్స్**, జనగామ.
కత్తుల రాజిరెడ్డి, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు
★ **శ్రీ అనంతలక్ష్మి చిట్‌ఫండ్ ప్రై. లి.** జనగామ.
ప్రొ:- Ln. M.అశోక్ Ph:20105
★ **అవోపా మాక్స్ సొసైటీ లిమిటెడ్**, జనగామ. Ph:23151
★ **హెడ్ మిస్ట్రెస్ & స్టాఫ్**, ప్రజ్ఞన్ ఇన్‌స్టిట్యూట్, జనగామ.
★ **లీలా ఆంజనేయులు**, ఇన్వెస్ట్‌మెంట్ కన్సల్‌టెంట్, జనగామ. Ph: 20571
★ **రుద్రమా దేవి మహిళా మాక్స్ సొసైటీ లి.**, జనగామ.

ఈనాడు జనగామ ఫోన్ 20950


# కలెక్టర్‌కు 'బెస్ట్ లీడర్' అవార్డు

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అందచేస్తారని తెలిపారు. జిల్లా డీఆర్‌డీఏ నాబార్డు ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందచేస్తారని తెలిపారు. వరంగల్ జిల్లాతో పాటు శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల కలెక్టర్లు కూడా అవార్డులు అందుకోనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు కూడా బెస్ట్ డీఆర్‌డీఏ అవార్డును అందుకొంటారని తెలిపారు. జిల్లాలో కమర్షియల్ బ్యాంకు బెస్ట్ కంట్రోలింగ్ ఆఫీస్ విభాగంలో ఆంధ్రాబ్యాంకు వరంగల్ జోనల్ కార్యాలయాన్ని అవార్డును ఎంపిక చేశారు. డైరెక్ట్ ఫైనాన్స్ చేసినందుకు నర్సంపేట, గూడూరు, కేసముద్రం, ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలకు, ఊరుగొండ, జనగామ, కాకతీయ గ్రామీణ బ్యాంకుకు బెస్ట్ బ్రాంచి అవార్డులను ప్రకటించినట్లు తెలిపారు. నాబార్డు ఛైర్మన్ వై.సి.నందా అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులు ప్రదానం చేస్తారని తెలి

# 'బెస్ట్ లీడర్' కలెక్టర్

వరంగల్, జూన్ 24 (ప్రభాతవార్త): స్వయం సహాయక బృందాలను బ్యాంకులతో అనుసంధానం చేయడంలో జిల్లా మూడోస్థానంలో నిలిచినందుకు కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి 'బెస్ట్ లీడర్ అవార్డు'కు ఎంపికయ్యారు. ఆయనతోపాటు బెస్ట్ డీఆర్‌డీఏ అవార్డుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవులు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో నాబార్డ్ ఛైర్మన్ అధ్యక్షతన మంగళవారం జరిగే సమావేశంలో వీరిద్దరు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులందుకోనున్నారు. స్వయం సహాయక బృందాలను బ్యాంకులతో అనుసంధానం చేయడంలో రాష్ట్రంలో తూర్పు గోదావరి జిల్లా మొదటిస్థానంలో, శ్రీకాకుళం జిల్లా రెండోస్థానంలో నిలిచింది. ఆ రెండు జిల్లాల కలెక్టర్లు, డీఆర్‌డీఏ



కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి



బెస్ట్ డీఆర్‌డీఏ చిరంజీవులు

ప్రాజెక్ట్ డైరెక్టలతోపాటు వరంగల్ కలెక్టర్, డీఆర్‌డీఏ పిడికి మంగళవారం అవార్డులు అందచేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.17 లక్షల స్వయం సహాయక బృందాలను బ్యాంకు రుణాలతో లింకేజీ కల్పించగా, వరంగల్ జిల్లాలో 10,012 బృందాలను బ్యాంకులతో అనుసంధానంచేసి రూ.22.35 కోట్ల రుణాలందించారు. జిల్లాలో వాణిజ్య బ్యాంకులలో బెస్ట్ కంట్రోలింగ్ ఆఫీస్ విభాగంలో ఆంధ్రాబ్యాంకు వరంగల్ జోనల్ కార్యాలయానికి కూడా ఈ అవార్డును ఎంపికచేశారు. డైరెక్ట్ ఫైనాన్స్ చేసినందుకు నర్సంపేట, గూడూరు, కేసముద్రం ఆంధ్రా బ్యాంకు శాఖలకు, ఊరుగొండ కాకతీయ గ్రామీణ బ్యాంకు బ్రాంచికి *(మిగతా 6వ పేజీలో)*

## బెస్ట్ లీడర్...

(మొదటి పేజీ తరువాయి)

ఈ అవార్డులను ప్రకటించారు. వీరంతా మంగళవారంనాడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. ఉద్యమ స్ఫూర్తితో పొదుపు సేకరణకు స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించిన డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవులు ప్రత్యేక చొరవతోపాటు, బ్యాంకులు లింకేజీ కల్పించడానికి కలెక్టర్ చేసిన కృషి ఫలించి రాష్ట్రంలో మూడోస్థానంలో నిలిచింది. రానున్న రోజుల్లో బ్యాంకులకు లింకేజీ కల్పించడంలో మరింత అగ్రస్థానంలో నిలిచే దిశగా జిల్లా ఉన్నతాధికారులు కృషిచేస్తున్నారు.

# ఈనాడు
# వరంగల్

శనివారం 22 జూన్ 2002 ★ 12 పేజీలు


## మోసాలు చేసే వారికి సంఘ బహిష్కరణ సరైన శిక్ష

### జేసీ రాంగోపాల్

జనగామ, జూన్ 21 (న్యూస్‌టుడే): ప్రజలను మోసం చేసే వారిని సాంఘిక బహిష్కరణయే సరైన శిక్షగా జాయింట్ కలెక్టర్ రాంగోపాల్ వ్యాఖ్యానించారు. శుక్రవారం జనగామలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, రుద్రమదేవి మహిళా పొదుపు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా ప్రసంగించారు. సదస్సుకు ఆర్డీఓ మాణిక్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఖర్చు చేసిన ప్రతి పైసాకు ఫలితం ఆశించేప్పుడు నాణ్యత, ప్రమాణాల విషయంలో ఎలాంటి మోసం జరగకూడదని భావించడం వినియోగదారుని కనీస బాధ్యత అని వ్యాఖ్యానించారు. వినియోగదారులను మోసం చేసినప్పుడు వారికి శిక్ష విధించడం, జరిమానా విధించడం, నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకునేందుకు చట్టాలున్నా వాటిని అమలు చేయడం ఏ ఒక్కరితో సాధ్యం కాదన్నారు. ఏ చట్టమైనా సక్రమంగా అమలు జరగాలంటే ప్రజల సహకారం పూర్తిగా అవసరమన్నారు. ప్రతి మోసాన్ని చట్టం దృష్టికి తీసుకురావడం కష్టమని, అలా మోసం చేసే వారిని ప్రజలే సాంఘికంగా బహిష్కరిస్తే సమాజంలో వినియోగదారులకు మోసాలు జరగకుండా అడ్డుకోగలుగుతారన్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సు సత్ఫలితాలనిస్తుందన్నారు. వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ మాట్లాడుతూ వినియోగదారుల్లో చైతన్యం కల్గించే సదస్సులు కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామ స్థాయిలో చేపట్టాలనే ఉద్దేశంతో మొట్టమొదటి సారిగా జనగామ డివిజన్‌లో సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సదస్సులో ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి. రాజలింగం, ఆర్డీఓ మాణిక్‌రావు, ఎమ్మార్వో గోవిందరాజులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, తూనికలు, కొలతల అధికారి సత్యనారాయణ, వరల్డ్ విజన్ మేనేజర్ సుదర్శన్‌రెడ్డి, రుద్రమదేవి పరస్పర పొదుపు సంస్థ కోఆర్డినేటర్లు సుంకరి యాదగిరి, తాల్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న జేసీ రాంగోపాల్

### విద్యతోనే క్రమశిక్షణ జీవన ప్రమాణాలు అభివృద్ధి

జనగామటౌన్, జూన్ 21 (న్యూస్‌టుడే): విద్య ద్వారా క్రమశిక్షణ, జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందుతాయని, మారుమూల గ్రామాల్లోని ప్రజలంతా విద్యావంతులైతే దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని జాయింట్ కలెక్టర్ కె.రాంగోపాల్ అన్నారు. శుక్రవారం జనగామలో వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో 1,400 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి వరల్డ్ విజన్ మేనేజర్ కె.సుదర్శన్‌రెడ్డి అధ్యక్షత వహించగా జేసీ రాంగోపాల్ ముఖ్యఅతిధిగా ప్రసంగించారు. సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందుకు స్వచ్ఛంద సంస్థల సేవలు తోడైతే మరింత ఫలితం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

ఆర్డీఓ మాణిక్‌రావు మాట్లాడుతూ లింగాలఘనపురం, దేవరుప్పుల మండలాల్లోని పేద విద్యార్థులకు వరల్డ్ విజన్ సంస్థ చేస్తున్న సేవల్ని అభినందించారు. వరల్డ్ విజన్ మేనేజర్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ లింగాలఘనపురం, దేవరుప్పుల మండలాల్లోని 36 గ్రామాలకు చెందిన 1,400 మంది పేద విద్యార్థులకు నోటు బుక్స్ అందజేస్తున్నామని తెలిపారు. ఇందుకు రు.1.35 లక్షలను వరల్డ్ విజన్ సంస్థే భరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎ.డి. రాజలింగం, జనగామ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రాజు, వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.దామోదర్, పి.సి. జాషువా, సి.డి.ఒ.లు ఆనందం, సాల్మన్, దేవసహాయం, వెంకటేశం, డయాన, శాంత, వెంకటేశ్వర్‌రావు, కృపావరం తదితరులు పాల్గొన్నారు.

వరంగల్
ఆంధ్రభూమి
శనివారం 22, జూన్ 2002
8 పేజీలు




జనగామలో జరిగిన వినియోగదారుల చైతన్యసదస్సులో ప్రసంగిస్తున్న జాయింట్ కలెక్టర్ రాంగోపాల్- న్యూస్‌ఫ్లాష్, జనగామ

# మోసాలకు పాల్పడితే సాంఘిక బహిష్కరణ

## వినియోగదారులకు జాయింట్ కలెక్టర్ పిలుపు

న్యూస్‌ఫ్లాష్

జనగామ, జూన్ 21:వినియోగదారులను మోసంచేసి అక్రమంగా సంపాదిస్తున్న వ్యాపారుల వద్ద క్రయవిక్రయాలు జరుపకుండా ప్రజలు ఐక్యంగాఉంటూ సాంఘికబహిష్కరణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంగోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇక్కడ వరంగల్‌కు చెందిన సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల చైతన్య సదస్సుకు జనగామ ఆర్డీఓ మాణిక్‌రావు అధ్యక్షత వహించగా, జె.సి రాంగోపాల్, వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సలహాసంఘం జిల్లా అధ్యక్షుడు పల్లెపాడు దామోదర్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులు వ్యాపారుల మోసాలకు అధికంగా గురవుతుంటారని, తూకంలో మోసం, వస్తువులను కల్తీచేసే వ్యాపారుల వద్ద ప్రజలు క్రయవిక్రయాలు జరుపకుండా ఐక్యంగా సాంఘికబహిష్కరణ చేయడం ద్వారా తగిన గుణపాఠం చెప్పినట్లవుతోందన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న వ్యాపారుల మోసాలను అరికట్టేందుకు వినియోగదారులు చైతన్యవంతం కావాలని, అప్పుడే అక్రమార్కుల ఆగడాలకు కళ్ళెం వేయడం సాధ్యమవుతోందన్నారు. వ్యాపారులు చేసే మోసాలకు, కల్తీ, తూకం వంటి అంశాల్లో వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇందుకు అవసరమైన అవగాహన కల్పించుకోవాలన్నారు. వినియోగదారులను వ్యాపారులు వివిధ రకాలుగా మోసాలుచేసే అవకాశం ఉందని, మోసపోయిన వినియోగదారుడు ఈ అంశంపై ఎవరికి ఫిర్యాదుచేయాలో తెలియక కొందరు, చిన్న విషయంగా భావించి మరికొందరు మనకెందుకని వదిలేస్తుండటంవల్ల వ్యాపారుల మోసాలను కొనసాగిస్తున్నారని జె.సి ఆందోళన వ్యక్తంచేసారు. కల్తీని పూర్తిగా అరికడితేనే సగటు మనిషి జీవన ప్రమాణం పెరుగుతోందని, విదేశాల్లో వినిమయ వస్తువుల కొనుగోలు విషయంలో అక్కడి వ్యాపారులు ప్యాకింగ్ పద్ధతిని పాటించడంవల్ల మోసాలకు ఆస్కారం ఉండదని, ఆ విధానం ఇక్కడ కూడా రావాల్సిఉందని రాంగోపాల్ అభిప్రాయపడ్డారు. ప్రతి వినియోగదారుడికి హక్కుల రక్షణపై తప్పనిసరి అవగాహన ...

... స్వచ్ఛంధసేవా సంస్థలు ముందుకు వచ్చి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకొని మరికొందరికి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తిచేసారు. చట్టాలపై నియంత్రణ, అధికారుల తనిఖీలు ఉన్నప్పటికీ, వినియోగదారుడు చైతన్యవంతుడు కాకపోతే సమస్యకు పరిష్కారం ఉండదని చెప్పారు. ఎంఆర్‌పి కంటే అదనంగా ఏదైనా వస్తువును విక్రయించే వారి దుకాణాల్లోకి కొనుగోలుకు వెళ్లకుండా వెలివేయాలని జాయింట్ కలెక్టర్ మహిళలను కోరారు. వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.దామోదర్ మాట్లాడుతూ వినిమయ వస్తువులను కొనుగోలు చేసేవారు తప్పనిసరి ఎక్స్‌పైడ్ తేది, ఎంఆర్‌పితోపాటు ప్యాకింగ్, ఐఎస్ఐ ముద్రను తప్పనిసరి తనిఖీచేసుకొని సరైన రశీదు పొందాలని కోరారు. పక్కా రశీదు, సాక్ష్యాధారాలు సరిగాఉంటేనే నష్టపోయిన వినియోగదారులు పోరం ద్వారా పరిహారం పొందవచ్చునన్నారు. ఈ సదస్సులో ఎస్సీ కార్పొరేషన్ ఇడి రాజలింగం, జనగామ ఎమ్మార్వో ఎం.గోవిందరాజులు, వరల్డ్‌విజన్ మేనేజర్ సుదర్శన్‌రెడ్డి, చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ...

వరంగల్

వార్త

శనివారం 22, జూన్ 2002 20 పేజీలు




# అక్రమాలకు పాల్పడే వ్యాపారులను బహిష్కరించాలి : జెసి

జనగామ, జూన్ 21 (ప్రభాతవార్త) : వ్యాపారస్తులు వినియోగదారులను అనేక రకాలుగా మోసాలు చేస్తుంటారని, వారిని అడ్డుకోవాలంటే వినియోగదారులు చైతన్యవంతులు కావాలని జాయింట్ కలెక్టర్ రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం జనగామలో జరిగిన వినియోగదారులు చైతన్య సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు ఎవరంతట వారు తాము నష్టపోతున్న విషయంలో పట్టింపులేని ధోరణిలో వ్యవహరిస్తే మోసాలను అరికట్టలేమని అన్నారు. కడుపులో బిడ్డగా ఉన్నప్పటి నుండి మరణించే వరకు ప్రతి ఒక్కరు వినియోగదారులేనని డబ్బులు ఇచ్చి వస్తువులు కొనుగోలు చేస్తున్నప్పుడు తప్పకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకోవాలని, డబ్బులకు తగిన ఫలితం పొందాలని అన్నారు. వ్యాపారస్తులు వినియోగదారులను అనేక రకాలుగా మోసం చేస్తుంటారని, తూకాలలో, కొలతలలో, ప్యాకింగ్‌లో, ధరలో, కల్తీలో, నకిలీతో ఇలా జరుగుతున్న మోసాలను అరికట్టాలంటే గ్రామాలలో ప్రజలంతా ఒక్కతాటిపై ఉండి మోసాలు చేసే వ్యాపారస్తులను సంఘ బహిష్కరణ చేసి ఆయన వద్ద ఎవరు ఏ వస్తువు కొనకుండా జాగ్రత్త పడాలని అలాంటప్పుడే వినియోగదారులు మోసాలను అదిగమించగలుగుతారని అన్నారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహకులైన వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు వాటికి వినియోగదారుల ఫోరం ద్వారా చేసిన పరిష్కారాలను వివరించారు.

ఆర్.డి.ఓ మాణిక్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్వో గోవిదంరాజులు, వరల్డ్ విజన్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, ఎస్.సి కార్పోరేషన్ ఇడి రాజలింగం, తూనికలు, కొలతల అధికారి సత్యనారాయణ, రుద్రమాదేవి బ్యాంక్ చైర్మన్ సుగుణమ్మ తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంఘాల ప్రతినిధులు యాదగిరి, లక్ష్మన్, పన్నీరు సత్యం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.




# పొదుపు సంఘాలకు రాజకీయ గాలి సోకకుంటే బాగుంటుంది

జనగామ, జూన్ 12 (న్యూస్ టుడే): పొదుపు సంఘాలకు రాజకీయ గాలి సోకకుంటే బాగుంటుందని చేర్యాల ఎమ్మెల్యే ఎన్.రాజలింగం సూచించారు. బుధవారం జనగామ పట్టణంలోని రుద్రమదేవి పొదుపు పరస్పర సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ఎరువుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి ఛైర్మన్ బీర్రు సుగుణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజలింగం మాట్లాడుతూ గతంలో కరీంనగర్ జిల్లాలోని ముల్కనూరు సొసైటీ కూడా పొదుపు విప్లవాన్ని ప్రారంభించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందని, అదే విధంగా రుద్రమదేవి సంస్థ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలన్నారు. కాకతీయులు పాలించిన ఈ గడ్డపై ప్రారంభించిన రుద్రమదేవి సంస్థ తెలంగాణాకే తలమాణికంగా నిలిచిందని, మహిళలతో కూడిన పొదుపు సంస్థ నిర్విఘ్నంగా మూడు పూవులు, ఆరు కాయలుగా విరాజిల్లాలని తెలిపారు. రుద్రమదేవి సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన ఎరువుల దుకాణం పరోక్షంగా కల్తీ నిరోధక శక్తిగా ఎదగాలని సూచించారు. ప్రధానంగా రైతులు కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలతో ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడుతోందని

## ఎమ్మెల్యే రాజలింగం

భవిష్యత్తులో అలాంటి సమస్య తలెత్తకుండా మహిళలే ఎదుర్కోవాలని చెప్పారు. అనంతరం కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ జగన్మోహన్ మాట్లాడుతూ సమష్టి పొదుపుతో సంచలనాన్ని సాధించారన్నారు. అనంతరం కె.జి.బి. మేనేజర్ అప్పారావు మాట్లాడుతూ రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీకి విజయ పాల ఉత్పత్తి అమ్మకాలు ప్రారంభించినప్పుడు రూ.80 లక్షల రుణం మంజూరు చేశామని, ప్రస్తుతం ఫర్టిలైజర్స్ కోసం 20 లక్షల రూపాయల రుణంతో పాటు కంప్యూటర్ సిస్టం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఓస్వాల్ జనరల్ మేనేజర్ ఎస్.ఎన్.పిళ్లై, మేనేజర్ వేణుగోపాల్, ఏరియా మేనేజర్ రాంరెడ్డి, ఎ.డి.ఎ. స్తంబాద్రిరెడ్డి, రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ కోఆర్డినేటర్లు సుంకరి తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజలింగం

# ఈనాడు వరంగల్

గురువారం 13 జూన్ 2002 ★ 16 పేజీలు


ఈనాడు వరంగల్

## జనగామ డివిజన్ సమాచారం



## పొదుపు సంఘాలకు రాజకీయ గాలి సోకకుంటే బాగుంటుంది

జనగామ, జూన్ 12 (న్యూస్‌టుడే): పొదుపు సంఘాలకు రాజకీయ గాలి సోకకుంటే బాగుంటుందని చేర్యాల ఎమ్మెల్యే ఎన్.రాజలింగం సూచించారు. బుధవారం జనగామ పట్టణంలోని రుద్రమదేవి పొదుపు పరస్పర సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ఎరువుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి చైర్మన్ బిర్రు సుగుణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజలింగం మాట్లాడుతూ గతంలో కరీంనగర్ జిల్లాలోని ముల్కనూరు సొసైటీ కూడా పొదుపు విప్లవాన్ని ప్రారంభించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందని, అదే విధంగా రుద్రమదేవి సంస్థ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలన్నారు. కాకతీయులు పాలించిన ఈ గడ్డపై ప్రారంభించిన రుద్రమదేవి సంస్థ తెలంగాణాకే తలమాణికంగా నిలిచిందని, మహిళలతో కూడిన పొదుపు సంస్థ నిర్విఘ్నంగా మూడు పూవులు, ఆరు కాయలుగా విరాజిల్లాలని తెలిపారు. రుద్రమదేవి సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన ఎరువుల దుకాణం పరోక్షంగా కల్తీ నిరోధక శక్తిగా ఎదగాలని సూచించారు. ప్రధానంగా రైతులు కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలతో ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడుతోందని

### ఎమ్మెల్యే రాజలింగం

భవిష్యత్తులో అలాంటి సమస్య తలెత్తకుండా మహిళలే ఎదుర్కోవాలని చెప్పారు. అనంతరం కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మన్ జగన్మోహన్ మాట్లాడుతూ సమష్టి పొదుపుతో సంచలనాన్ని సాధించారన్నారు. అనంతరం కె.జి.బి. మేనేజర్ అప్పారావు మాట్లాడుతూ రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీకి విజయ పాల ఉత్పత్తి అమ్మకాలు ప్రారంభించినప్పుడు రూ.80 లక్షల రుణం మంజూరు చేశామని, ప్రస్తుతం ఫర్టిలైజర్స్ కోసం 20 లక్షల రూపాయల రుణంతో పాటు కంప్యూటర్ సిస్టం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఓస్వాల్ జనరల్ మేనేజర్ ఎస్.ఎన్.పిళ్లై, మేనేజర్ వేణుగోపాల్, ఏరియా మేనేజర్ రాంరెడ్డి, ఎ.డి.ఎ. స్తంభాద్రిరెడ్డి, రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ కోఆర్డినేటర్లు సుంకరి తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజలింగం

# వరంగల్ వార్త



గురువారం 13, జూన్ 2002 16 పేజీలు







## మహిళలు చైతన్యవంతులు కావాలి : ఎమ్మెల్యే రాజలింగ

జనగామ టౌన్, జూన్ 12 (ప్రభాతవార్త) : సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళలు అభివృద్ధి సాధించాలంటే ఆయా రంగాలలో చైతన్యవంతులు కావాలని చేర్యాల ఎమ్మెల్యే నాగపురి రాజలింగం అన్నారు. బుధవారం స్థానిక రుద్రమదేవి స్వయం సహాయక సహకార పొదుపు సంఘం ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కరీంనగర్ జిల్లా ముల్కనూర్ సహకార సంఘం శాఖోపశాఖలుగా విస్తరించి ఆసియాలోనే అతిపెద్ద సహకార సంఘంగా రూపొంది రుద్రమదేవి లాంటి సహకార పొదుపు సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కరవు ప్రాంతమైన జనగామలో రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం హర్షించదగిన విషయమన్నారు. రైతులు ఎరువుల వాడకంలో ఎన్నో రకాల మోసాలకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో ఇలాంటి స్వయం సహాయక సంఘాలు కల్తీలేని ఎరువులను అందించాలని సూచించారు. సహకార రంగంలో తెలంగాణా ప్రాంతం వెనుకబడిందని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశలో పయనిస్తున్నదని మహిళలు పొదుపు చేసుకోవడం ద్వారా ఆర్థిక వ్యవస్థలోనే పెను మార్పులు రాగలవన్నారు. ఈ కార్యక్రమానికి పొదుపు సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణ అధ్యక్షత వహించగా ,కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ జగన్ మోహన్‌రావు, డి.ఎ.పి, క్రిబ్‌కో సంస్థల ప్రతినిధులు ఎస్.ఎన్.పిళ్ళై, రామిరెడ్డి, వేణుగోపాల్, కౌన్సిలర్ బాలసోమయ్య, పొదుపు సంఘం ప్రతినిధులు యాదగిరి, లక్ష్మణ్, బచ్చన్నపేట ధరణి మహిళా పొదుపు సంఘం ప్రతినిధి పన్నీర్ సత్యంలతో పాటు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన పొదుపు సంఘం సభ్యురాలు నిమ్మాల మణెమ్మ కుటుంబీలకు ఎమ్మెల్యే రూ.5 వేల నగదు అందజేశారు.

### ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథకాల అమలు

రఘునాథపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త): కరవు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వాలు నిర్వహించే సంక్షేమ పథకాలలో ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించి దళారుల బెడద
కాపాడుకోవాలని ఎమ్మెల్యే నాగపురి
లింగం అన్నారు. బుధవారం మండల స
భ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని
ట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే చెరువు
తీతలు, చెక్‌డ్యాంలు నిర్మాణాల వంటి
ను స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తుందని
టిపై ప్రజలు నిఘా పెట్టాలని సూచించార
లాగే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధు
పరస్పర సహకారంతో ఉంటూ ప్రజలకు
బుదారులుగా ఉండాలన్నారు. సభలకు
జరుకాని అధికారులపై చట్టరీత్యా చర్య తీ
వడానికి తన పరిధిలో ఉన్నతాధికారుల
ర్చిస్తానన్నారు. మండలంలో రూ.50 లక్ష
చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టారని, వాటిని
యోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు
న్నేళ్ళుగా జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థి
నేపథ్యంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెం
ధంగా తగిన చర్య తీసుకోవాల్సిన బాధ్యత
దరిపైన ఉందన్నారు.

వరంగల్
ఆంధ్రభూమి
గురువారం 13, జూన్ 2002 8 పేజీలు

# మహిళా చైతన్యం సహకార రంగానికి స్ఫూర్తి

న్యూస్‌ఫ్లాష్

జనగామ, జూన్ 12: ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సహకార రంగానికి రుద్రమదేవి మహిళ పరపతి పొదుపుసహకార సంస్థ చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిగా నిలుస్తాయని చేర్యాల ఎమ్మెల్యే నాగపురి రాజలింగం అన్నారు. బుధవారం రుద్రమదేవి పొదుపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎరువుల డిపోను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సంఘం వ్యవస్థాకురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కరీంనగర్ జిల్లాలో ములకనూరు సహకార సంఘం ప్రపంచదేశాల్లో సహకార స్ఫూర్తికి నిదర్శనంగా నడుస్తోందని, సభ్యులు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి ప్రధాతలుగా నిలుస్తున్నారని చెప్పారు. సహకార రంగ పటిష్ఠతకు సంఘంలోని ప్రతి సభ్యుడు కృషిచేయాలని, ఇతర సంఘాలకు ఆదర్శప్రాయంగా కార్యక్రమాలను చేపట్టి మన్ననలు పొందాలని ఆయన కోరారు. తెలంగాణ జిల్లాల్లో ప్రభుత్వరంగ సంస్థలుగా పనిచేస్తున్న సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిన ఫలితంగానే సహకారసంస్థలు భ్రష్టుపట్టిపోతున్నారని, ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని ప్రస్తుతం కొన్ని సంఘాలు మనుగడ ప్రశ్నార్థకంగా మారాయని రాజలింగం ఆందోళన వ్యక్తంచేసారు. కాకతీయ సామ్రాజ్యాన్ని ఏలిన రాణి రుద్రమదేవి పేరుతో స్థాపించిన పరస్పర పొదుపుసంఘం ఇంతింతై వటుడింతై అన్నట్లు కోట్ల టర్నోవర్‌కు ఎదగడం హర్షనీయమన్నారు. మహిళా బ్యాంకుగా దినదిన ప్రవర్ధమానం చెందుతున్న సంఘంలో రాజకీయ జోక్యం ఉండకుండా చూడాలని ఆయన విజ్ఞప్తిచేసారు. అన్నివర్గాల మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తున్న సంఘ కార్యకలాపాలను డివిజన్ వ్యాపితంగా విస్తరించాలన్నారు.

# ఈనాడు వరంగల్

గురువారం 30 మే 2002 ★ 16 పేజీలు


## రుద్రమదేవి పొదుపు సంఘ నూతన కమిటీ ఎన్నిక

జనగామటౌన్, మే 29 (న్యూస్‌టుడే): రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం అధ్యక్షురాలిగా మేకల వెంకటలక్ష్మి ఎన్నిక కాగా ఇతర కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఉన్న చిర్ర సుగుణమ్మ పదవీ కాలం ముగిసినందున ఆ సొసైటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎన్.స్తంభాద్రిరెడ్డి సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సొసైటీ ఉపాధ్యక్షురాలిగా నిర్మాల శాంతమ్మ, కార్యదర్శిగా కొయ్యేడి అరుణ, డైరెక్టర్లుగా మేళ్ళ లక్ష్మి, గుంటిపల్లి భారతి, మల్ల అంజమ్మ, రామగిరి లలిత, ఆవుల ప్రమీలమ్మ, బండి విజయలక్ష్మి, టి.మహేశ్వరి, పి.సత్యవతి, జి.పద్మ, గొట్టం నిరంజని, కె.సరళాదేవి, బి.రాజేశ్వరిలు ఎన్నికైనట్లు ఆ సంస్థ కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎస్.కె.అప్పారావు పాల్గొన్నారు.

# మహిళా సూపర్‌మార్కెట్ ప్రారంభం

న్యూస్‌ప్లాష్

జనగామ, ఏప్రిల్ 19: జనగామ పట్టణంలోని రుద్రమాదేవి మ్యాక్స్ సొసైటీ ఆధర్యంలో ఇక్కడి అంబేద్కర్‌నగర్‌లో మహిళా సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన ఒక కార్యక్రమానికి చిత్ర సుగుణ అధ్యక్షత వహించగా, ఆర్డీఓ మాణిక్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మార్కెట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఎపి డైరీ డెవలప్‌మెంట్ ద్వారా మహిళాసంఘం జనగామ డివిజన్‌లోని అన్ని మండలాల్లో విజయడైరీ ఉత్పత్తులను విక్రయిస్తుందని సంస్థ ప్రతినిధులు చెప్పారు. కాకతీయ గ్రామీణ బ్యాంకు ఐదులక్షల రూపాయల ఆర్థిక సహాయంతో వ్యాపారాన్ని ప్రారంభించిందన్నారు. సుప్రభాతం పాలు, సుగంధపాలు, నెయ్యి, మజ్జిగ, పాలపదార్థాలను విక్రయిస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో జనగామలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో గోవిందరాజులు, కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అప్పారావు, సంస్థకో-ఆర్డినేటర్ సుంకరి యాదగిరి, తాల్క లక్ష్మణ్, శాఖ మేనేజర్ పోగుల కవితతోపాటు 150మంది మహిళలు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
శనివారం 9 మార్చి 2002 ★ 12 పేజీలు

# 'రుద్రమ' నారీ లోకానికి ఆదర్శం

## డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్

జనగామ, మార్చి 8 (న్యూస్‌టుడే): రుద్రమదేవి రాజ్యపాలన చేసి మహిళలకు ఆదర్శమైతే ఈనాడు 'రుద్రమ మాక్స్ సొసైటీ' మహిళల్లో పొదుపు చేయించి నారీ లోకానికి ఆదర్శంగా నిలిచిందని డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జనగామలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి రుద్రమదేవి సొసైటీ అధ్యక్షురాలు చిర్ర సుగుణ అధ్యక్షత వహించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్టీసీ జనగామ డీఎం శ్రీలత

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ మహిళలు సమస్యల నుంచి బయటపడినప్పుడే నిజమైన చైతన్యం అంటారని అన్నారు. కాకతీయ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ జగన్మోహన్ మాట్లాడుతూ రుద్రమ సొసైటీకి ఇప్పటి వరకు ఒక కోటి 32 లక్షల 51 వేల రూపాయలు అప్పుగా ఇచ్చామని అన్నారు. డీఎస్పీ స్వామినారాయణపవార్ మాట్లాడుతూ మహిళలకు అనేక చట్టాలు మేలు చేసేందుకు రూపొందించినప్పటికీ ఆ చట్టాల గురించి అవగాహన లేక చట్టాలు మరుగున పడ్డాయని ఆవేదన వెలిబుచ్చారు. నాబార్డు ఎం.జి.ఎం. సత్యప్రసాద్ మాట్లాడుతూ మగవారికి గతంలో బ్యాంకులు రుణాలిచ్చినప్పటికీ నమ్మకంగా తిరిగి చెల్లించకపోవడంతో బ్యాంకులే నమ్మని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాని నేడు మహిళలకు ఇస్తున్న ప్రతి పైసా తప్పక తిరిగి వస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్.బి.ఐ. ఎ.జి.ఎం. జగదీష్‌బాబు, జనగామ ఎం.పి.పి. దూపటి రాజేశ్వరి, కోఆపరేటివ్ అధికారి బిక్షపతి, పాలకేంద్రం మేనేజర్ రవీంద్రబాబు, ఐ.సి.డి.ఎస్. సి.డి.పి.ఒ. ఉమారాణి, ప్రజాచైతన్య సేవా సంస్థ డైరెక్టర్ పస్నీరు సత్యం, డిప్యూటీ డైరెక్టర్ రామానుజాచార్యులు, బేఫ్ సంస్థ కోఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, రుద్రమ కోఆర్డినేటర్లు ఎస్.యాదగిరి, తాల్క లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. సభ్యులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొనేందుకు వీలుగా రూ.38 లక్షల రుణాన్ని కాకతీయ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ చిర్ర సుగుణమ్మకు అందజేశారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

బాల్య వివాహాలను రూపుమాపేందుకు మహిళలు కృషి చేయాలని ఎంపీపీ గట్టు శోభ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘన్‌పూర్‌లో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎంపీడీఓ విద్యాసాగర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మార్వో సత్తయ్య, ఎమ్మెల్వో కె.బిక్షపతి, కోఆప్షన్ సభ్యులు ముస్తుంకర్, ఎంపీటీసీ రాంప్రసాద్‌రెడ్డి, వీరభద్రయ్య, చంద్రకళ, ప్రమీల, జి.విజయలు పాల్గొన్నారు.

### లింగాలఘనపురంలో..

మహిళలు ప్రగతిని సాధించాలంటే ముఖ్యంగా బాల్య వివాహాలు జరుగకుండా నియంత్రించాలని లింగాలఘనపురం ఎస్.ఐ. బాలగంగిరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని కుందారంలో రుద్రమదేవి మహిళా మండలి, మైత్రి సంఘం అధ్వర్యంలో ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రుద్రమదేవి మహిళా మండలి అధ్యక్షురాలు కాచరాజు సరళాదేవి అధ్యక్షత వహించగా ఎస్.ఐ. ముఖ్యలతిదిగా ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచి నర్సింహులు, ఎంపీటీసీ సభ్యులు గట్టు మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బిట్ల బాబు, యూత్ ఫోరం నాయకులు దారం అశోక్, టి.డి.పి. నాయకులు నాగరాజు, మాజీ సర్పంచి నరేందర్‌రెడ్డి, గీతాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### దేవరుప్పులలో..

మహిళలను తమతో సమానంగా గుర్తించి, సాధికారత కల్పనకు అన్ని వర్గాల వారు సహకరించాలని వక్తలు పిలుపునిచ్చారు. దేవరుప్పుల ఎంపీపీ కె.ఉప్పలయ్య అధ్యక్షతన కామారెడ్డి గూడెంలో మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవించి, వారి జీవనాన్ని సుగమం చేయాలని, వారి అభ్యున్నతికి సహకరించాలన్నారు. ఎంపీడీఓ బి.సుధాకర్‌రావు, ఐ.సి.డి.ఎస్. కొడకండ్ల ప్రాజెక్టు డైరెక్టు వసుంధర, ఐ.సి.డి.ఎస్. దేవరుప్పుల సూపర్‌వైజర్ శ్రీదేవి తదితరులు మాట్లాడారు. మహిళల సాధికారతను వివరించే ప్లే కార్డులు, నినాదాలతో బస్టాండు నుంచి కామారెడ్డి గూడెం వరకు ప్రదర్శన నిర్వహించారు.



జనగామ మండలం పెద్దపహాడ్‌లో మహిళల ర్యాలీ

## మహిళ దినోత్సవ సందర్భంగా ర్యాలీ

జనగామటౌన్, మార్చి 8 (న్యూస్‌టుడే): అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. జనగామ ఎంపీపీ దూపటి రాజేశ్వరి, ఎండీఓ సరితలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం.ఎల్.ఓ. విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఇ.కొము రయ్య, గ్రామ కార్యదర్శి రాజయ్య, రుద్రమదేవి పొదుపు సంఘ అధ్యక్షురాలు సుశీల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### రాయపర్తిలో..

సమాజంలో ఎదురయ్యే సవాళ్లను, ఆటంకాలను ధైర్యంతో ఎదుర్కొని ముందుకు నడిచిన నాడే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సార్థకత చేకూరుతుందని రాయపర్తి ఎంపీపీ శ్రీపాది ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి 'మారి' కార్యదర్శి మురళి అధ్యక్షత వహించారు. కేర్ ఆఫీసర్ చంద్రిక, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు వేదాంతం, ఎంపీడీఓ ఎం.నవీన్ కుమార్, ఎమ్మార్వో సీతారామారావు తదితరులు ప్రసంగించారు.

### వర్ధన్నపేటలో ..

వర్ధన్నపేటలో విద్యార్థులు, మహిళలు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కన్నం స్వరూప హాజరుకాగా ఎంఈవో అబ్దుల్ కరీం, ఎంపీటీసీ సభ్యుడు సారంగపాణి, సర్పంచి కొండేటి శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరంగల్
ఆంధ్రభూమి
శనివారం 9, మార్చి 2002 8 పేజీలు

## పొదుపు, అక్షరాస్యతతోనే మహిళాభ్యుదయం

న్యూస్‌లైన్

లింగాలఘణపురం, మార్చి 8: మహిళలు ప్రత్యేక శ్రద్ధతో చేస్తున్న పొదుపుతోపాటు అక్షరాస్యులుగా మారినప్పుడే మహిళాభ్యుదయం జరుగుతుందని ఎస్సై బాలగంగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుందారం గ్రామంలో అంతర్జాతీయ మహిళదినోత్సవాన్నిపురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహిళా అవగాహన సదస్సులోఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ సమాజాభివద్ధికి మహిళలు, యువజన సంఘాలు ప్రధాన భూమికలని వారి అభివృద్ధే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలు అక్షరాస్యతను సాధించినపుడే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు సమాజంలోమహిళల బాధ్యతల విషయంపై వివరిస్తూ ఎల్లవేలల సమస్యల పరిష్కారానికి మీవెంటే ఉంటామన్నారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు గట్టు మల్లయ్య, కుందారం రుద్రమాదేవి పొదుపు సంఘం అధ్యక్షురాలు సరళాదేవి, దారం విజయ, జనగామ వ్యవ సాయ మార్కెట్ కమిటీ సభ్యులు నాగరాజు, గీతాప్రసాద్ నవచైతన్య యూత్‌క్లబ్ కన్వీనర్ అశోక్, ఎండి.పాషా, విద్యాకమిటీ చైర్మెన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల వైద్యశాల సేవలను
వినియోగించుకోండి



డా॥ చెరువూరి చంద్రమౌళి
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్,
కొత్తగూడ, వరంగల్

రైతు మిత్రులకు అన్నిరకముల ఎరువులు, పురుగు మందులు సరసమైన
ధరల్లో విక్రయిస్తున్న....
శ్రీ సీతారామ ఫర్టిలైజర్స్ కు విచ్చేయండి !!
ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, వ్యాపారాభివృద్ధికి సహకరిస్తున్న
వారందరికి మా ధన్యవాదములు



ఓమ కృష్ణమోహన్
ప్రోప్రయిటర్

# శ్రీ సీతారామ ఫర్టిలైజర్స్

మెయిన్‌రోడ్, పరకాల, వరంగల్ జిల్లా
ఫోన్: 41458 (08713)

రూపి రెడ్డి గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు గ్రామంలో
వాటర్ ట్యాంక్ నిర్మాణం, సి.సి. రోడ్లు, ఓపెన్‌కెల్, సైడ్ కాల్వలు, పాఠశాల
ప్రహరి గోడ, నిర్మాణాల్లో సహకరించిన విధంగానే పంచాయతి కార్యాలయ
భవన నిర్మాణానికి ప్రజలు అధికారులు సహకరించాలని కోరుకుంటూ...





ముదితవపల్లి శంకరయ్య
సర్పంచ్,
మరియు వార్డు సభ్యులు

రూపిరెడ్డి పల్లి గ్రామ సచివాలయము, రేగొండ మండలము, వరంగల్ జిల్లా


# పొదుపుసంఘం నుండి బ్యాంకు స్థాయికి...

'చుట్టూ ఉన్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవ డం కంటే చేతనైతనంతలో చిరుదీపాన్ని వెలిగిం చాలి' అన్న సూక్తితో స్ఫూర్తి పొందేవారు సాధించే ఫలితాలు అద్భుతాలనిపిస్తాయి. సంచ లనాలు సృష్టిస్తాయి. వారుచేసే పనులు ఇతరు లకు మార్గదర్శకాలవుతాయి.

అరేకోపకు చెందిన కొందరు మహిళలు 1994లో జనగామ మండలం పెద్దరాంచర్లలో ఒక చల్లని సాయంకాలం యథాకచోట చేరారు. అందులో అరవైఏళ్ళ వృద్ధురాలు చిత్ర సుగు ణమ్మ తన అనుభవాన్ని జోడించి ఆత్మీయామ రాగాలతో అక్కడికి చేరిన వారితో ముచ్చటిం చింది. తనకు తెలియకుండానే పొదుపుపై ఉప న్యాసం ఇచ్చేసింది. 'ఈ రోజు మనంచేసే పొదుపు— రేపటి జీవితానికి మదుపు'అంటూ కేవలం మగవారి సంపాదనపైనే ఆధారపడితే పూట గడవటం కష్టం..మన కాళ్ళమీద మనం నిలబడాలని చేసిన ఉపన్యాసం బాగా పనిచే సింది. అంతే తలా 20 రూపాయలు పొదుపు ఖాతాలో జమచేశారు. ఎవరికి అవసరం వస్తే వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ఆ డబ్బు విని యోగించాలని నిశ్చయించారు. అంతే. వ్యక్తులు వ్యవస్థగా మారారు.

ఏరి ఆలోచనాధోరణి మరో మజిలీకి చేరే సహ కారం వీరికి లభించింది. జనగామలోని బలహీన వర్గాల అభివృద్ధి సేవాసంఘం దాని కో ఆర్డినే టర్లు పొదుపుసంఘాలు ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్న తరుణంలో ఈ సంఘం పనితీరు ఆకర్షించింది. అంతే తమ పొదుపు ఉద్యమాన్ని ఇక్కడినుండే ప్రారంభించారు. రుద్రమదేవి పొదుపు సంఘంగా పెద్దరామంచర్లలో రూపుది ద్దుకున్న ఈ సంఘశాఖలు జనగామ, బచ్చన్న పేట, రఘునాథపల్లి, లింగాల ఘన్‌పూర్ మండ లాల్లోని 48 గ్రామాలకు విస్తరించడం ద్వారా రుద్రమదేవి మహిళా పరస్పర సహాయ సహ కార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్‌గా మారింది. బలహీనవర్గాల అభివృద్ధి సేవాసం ఘం చైర్మన్ జోజి, కె. ఆరోగ్యం సంఘానికి తోడ్పాటు అందిస్తుండడంతో ఇప్పుడా సంఘస భ్యుల సంఖ్య 6500కు పెరిగింది. అరవపడిలో కూడా సుగుణమ్మ ఇంతమంది సభ్యులను ఒకే తాటిపై నడిపిస్తున్నది.

## 'రుద్రమ'కు తోడుగా కాకతీయ

రుద్రమదేవి ఎదుగుదల చూపిన స్థానిక కాక తీయ గ్రామీణ బ్యాంకు లింకేజీ పథకం కింద 10 లక్షల రూపాయలు సమకూర్చింది. ఈ సొమ్మును సంఘసభ్యులు తొమ్మిదినెలల కాలం లోనే బ్యాంకుకు తిరిగి చెల్లించారు. దానితో బ్యాంకు చైర్మన్ హస్తీశ్వర్‌రావు పాడిగేదల పెంపకానికి మరో 50 లక్షల రూపాయలు సంఘానికి అరికసహాయం అందజేశారు.

అలా కాకతీయ గ్రామీణ బ్యాంకు నుండి ఈ సంఘం కోటి రూపాయలకు పైగా అప్పు తీసు కుని సభ్యుల ఉపాధి పథకాలకు అందజేసింది. 48 గ్రామాలకు విస్తరించిన రుద్రమ సంఘం నిర్వహణకై 17 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. 8మంది 10 గ్రామాలను ఒక ఏరి యాగా విభజించి, ఒక్కో ఏరియాలో రుణం ఇవ్వడానికి ముగ్గురు డైరెక్టర్లకు చెక్‌పవర్ కల్పిం చారు. ఒక్కో ఏరియాలో ప్రతినెల 1.25 వేల వరకు పొదుపు సమకూరుతుంది. మహిళల పొదుపు సొమ్ముకు 12 శాతం వడ్డీని డిపాజిట్ చేస్తారు. వారికిచ్చే రుణాలకు 24 శాతం వడ్డీ తీసుకుంటారు. సంఘంలోని 500మందిని ఎంపిక చేసి మూడు బ్యాచ్‌లుగా విభజించి బ్యాంకు నుండి అందిన రుణాన్ని ఒక్కొక్కరికి పది వేల చొప్పున ఇచ్చి ముర్రాజాతి గేదెలు కొనుగోలు చేశారు. నేడు ఆ కుటుంబాలన్నీ పాలవెల్లవతో కాసులు పండించుకుంటున్నాయి.

## 'మరణ విపత్యసహాయక'

సంఘంలో కేవలం ఆర్థిక అవసరాలకు ఒకరి కోసం మరొకరు అనే భావన మాత్రమేగాక, అన్ని రంగాల్లో మహిళలు ఒకరికొకరు అనే భావన కల్పించారు. సంఘ సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే వారిని ఆదుకునేందుకు 'మరణవిపత్య హాయక పథకం' ద్వారా ఆర్థిక సహాయం అంద జేస్తారు.

ప్రతీ సభ్యురాలు సంఘంలో చేరేప్పుడు ఈ పథకంలో సభ్యత్వం కోసం వంద రూపాయలు చెల్లిస్తారు. ఇప్పటికి ఆరు లక్షల 50వేల రూపా యలు జమయ్యాయి. దీనిపై వచ్చే వడ్డీతో ఇప్ప టివరకు మరణించిన 43 మందికి 5వేల రూపా

## సహకార స్ఫూర్తికి ప్రతీక 'రుద్రమ'

యల చొప్పున ఇచ్చి వారి కుటుంబాలకు ఆర్థి కంగా తోడ్పడింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక మహిళ పొదుపు అవశ్యకతను —సంఘశక్తిని వివరించి రుద్రమ పేరును సార్థకం చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో అతిఎక్కువ సభ్యులున్న పొదుపు సంఘంగా, మ్యాక్స్ సొసైటీగా ఈ సంఘం నిలిచింది. నెలకు 20 రూపాయల చొప్పున పొదుపుచేస్తూ ఆరు సంవత్సరాల్లో రుద్రమ్మ సంఘం రెండుకోట్ల రూపాయలు పొదుపుసొమ్ముకి ఎదిగింది. ఏటా 3 కోట్లరూపా యల టర్నోవర్ కలిగి ఇప్పుడు జనగామలో బ్యాంకును ఏర్పాటు చేసుకుంది. గ్రామాల్లో సభ్యుల సంఖ్య పెరిగితే పొదుపు సంఘాలను ఎక్కువచేసి చక్కని పేర్లతో వాటిని పిలుస్తారు. సాహితి, సంఘమిత్ర, క్రాంతి, జనజీవన, స్నేహ శీల, మదర్‌థెరిసా, స్వర్ణోదయ లాంటి పేర్లను నామకరణం చేస్తున్నారు. గ్రూపు లీడర్లు సంఘ సమావేశాలు నిర్వహిస్తారు. సూపర్ వైజర్ల పర్య వేక్షణలో ఎప్పటికప్పుడు ఖాతా పుస్తకాలు, మినిట్స్ పుస్తకాలు సవరిస్తారు.

ఇంత ప్రగతిని సాధించిన ఈ సంఘానికి రీజ ర్‌డిఓ 50వేల విలువైన కంప్యూటర్‌ను ఇచ్చింది. నాబార్డ్ ఎజిఎం సత్యప్రసాద్ కృషితో పాడిగే దల ఇన్సూరెన్స్ కోసం లక్ష 50వేలు ఇచ్చారు. ఎన్నికల ద్వారా బోర్డు డైరెక్టర్లను, ఏరియా పాల కవర్గాలను ఏర్పాటు చేసుకుని పారదర్శకతతో రుద్రమ ముందుకు సాగుతున్నది. అన్నీ కలిసి వస్తే మహిళా సూపర్‌బజార్ ఏర్పాటుచేయా లని లక్ష్యంగా పెట్టుకుంది రుద్రమ సంఘం. ఈ సంఘం చేస్తున్న కృషిని స్వయంగా చూసేం దుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు వస్తు న్నారు. అనేక సంస్థలు దీనిని ఆదర్శంగా తీసు కుంటున్నాయి. కేర్ స్వచ్ఛంద సంస్థ ఇంటర్నేష నల్ డైరెక్టర్ సర్రోవాల్ వాకర్ జర్మనీకి చెందిన జోహన్నాబస్, ఐడిఏబీలు ఈ సంఘాన్ని సంద ర్శించినవారిలో ఉన్నారు.

—శ్రీభాష్యం శేషాద్రి —జనగామ

2. 2. 2002.

# వరంగల్ వార్త



16 పేజీలు

గురువారం 21, ఫిబ్రవరి 2002


## మహిళా రైతులకు శిక్షణ

జనగా
ఆచార్య ఎన్.జి రంగా విశ్వవిద్యాలయం, జిల్లా డాట్ కేంద్రం సహకారంతో బుధవారం జనగా
మ నియోజకవర్గంలోని మహిళా రైతులకు వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. రుద్రమాదేవి
మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్య
వసాయ పరిశోధకుడు డాక్టర్ కులకర్ణి మహిళా రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దపా
డు ప్రదర్శనా క్షేత్రంలో ఎపిహెచ్ఆర్ వరివంగడాన్ని రైతులకు చూపించారు. ఈ శిక్షణా శిబిరంలో
లింగాలఘణపురం, రఘునాథపల్లి, జనగామ మండలాల్లోని 25 మంది మహిళలు శిక్షణ పొం
దారు. ఈ సందర్భంగా డాట్ కో ఆర్డినేటర్ భూపాల్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఆదినారా
యణ రెడ్డి, రఘురాంరెడ్డి, సుబ్రమణ్యేశ్వర్ రెడ్డి, డాక్టర్ బిందుమాదురి, సంస్థ కో ఆర్డినేటర్ యా
దగిరి, లక్ష్మన్ తదితరులు ప్రసంగించారు.

ఈనాడు
వరంగల్
గురువారం 21 ఫిబ్రవరి 2002 ★ 12 పేజీలు

# పప్పు ధాన్యాలు, నూనె గింజల సాగుతోనే అధిక లాభాలు

## ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్శిటీ ప్రిన్సిపల్ సైంటిస్టు

జనగామ, ఫిబ్రవరి 20 (న్యూస్‌టుడే): బావులు, బోర్ల కింద నిరంతరం వరి పంట వేసే బదులు పప్పు ధాన్యాలు, నూనె గింజలు పండిస్తే బాగుంటుందని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్శిటీ ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ కులకర్ణి అన్నారు. బుధవారం జనగామ రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ, మహిళా రైతు సభ్యులకు 'డాట్' శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి వ్యవసాయ సహాయ సంచాలకులు స్తంబాద్రి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కులకర్ణి మాట్లాడుతూ ముఖ్యంగా వరి హైబ్రిడ్ పంట విషయంలో ఆశించే పురుగు, మందుల విషయంలో నూతన సేద్య పద్ధతులను అవలంబిస్తే బ్రహ్మాండమైన దిగుమతులను సాధించవచ్చన్నారు. ప్రస్తుతం సాగుకు అనువైన వరి వంగడం ఎ.పి.హెచ్.ఆర్.2 డి.ఆర్.ఆర్.హెచ్-1లని పేర్కొన్నారు. ఎకరాకు 8 కిలోల విత్తనం వాడి కుదురుకు కుదురుకు మధ్య 15 సెంటీమీటర్ల వ్యత్యాసంతో ఒకటి లేక రెండు మొక్కలు నాటుకుంటే హైబ్రిడ్‌లలో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.

హైబ్రిడ్ వరికి ఎరువుల వాడకం మామూలు వరికి వేసినట్లుగానే వేసి యజమాన్య పద్ధతులు సరైన విధంగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. 'డాట్' కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి మొలకెత్తిన వరి విత్తనాలను నాటే విత్తనాల గురించి వివరించారు. నేరుగా వరి విత్తడం ద్వారా నారు పెంచడం, నాటు వేయడం లాంటి ఖర్చులను తగ్గించుకోగలుగుతామన్నారు. నాటు వేసిన వరి పొలాలను సమానంగా దిగుబడులు సాధించవచ్చన్నారు. ఇద్దరు మనుషులు కలిసి రోజుకు ఒక ఎకరం చొప్పున విత్తగా వరి నాటు యంత్రం ద్వారా 3 ఎకరాల వరకు విత్తనాలను నాటవచ్చన్నారు. గోపరాజుపల్లి గ్రామంలో ఈ పరికరంతోనే గత ఖరీఫ్‌లో పంట వేసి మంచి దిగుబడిని సాధించారన్నారు. సొసైటీల ద్వారా క్రాస్ ట్రైగర్, కోత, నూర్పిడి, యంత్రాలను కొనుగోలు చేసుకుని కేవలం ఎకరాకు 1000 రూపాయల ఖర్చుతో కోత, నూర్పిడి, ధాన్యం బస్తాలలో నింపే వరకు పనులు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీనియర్ సైంటిస్టులు పి.సత్యనారాయణ రెడ్డి, జి.శివనారాయణ, పి.రఘురామిరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ బిందుమాధురి, రుద్రమదేవి మహిళా పొదుపు సంస్థ ఛైర్మెన్ చిత్ర సుగుణమ్మ, కోఆర్డినేటర్లు సుంకరి యాదగిరి, తాళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న 'డాట్' కోఆర్డినేటర్ భూపాల్‌రెడ్డి

ఈనాడు

వరంగల్

గురువారం 21 ఫిబ్రవరి 2002 ★ 12 పేజీలు


# పప్పు ధాన్యాలు, నూనె గింజల సాగుతోనే అధిక లాభాలు

## ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్శిటీ ప్రిన్సిపల్ సైంటిస్టు

జనగామ, ఫిబ్రవరి 20 (న్యూస్ టుడే): బావులు, బోర్ల కింద నిరంతరం వరి పంట వేసే బదులు పప్పు ధాన్యాలు, నూనె గింజలు పండిస్తే బాగుంటుందని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్శిటీ ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ కులకర్ణి అన్నారు. బుధవారం జనగామ రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ, మహిళా రైతు సభ్యులకు 'డాట్' శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి వ్యవసాయ సహాయ సంచాలకులు స్తంబాద్రి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కులకర్ణి మాట్లాడుతూ ముఖ్యంగా వరి హైబ్రిడ్ పంట విషయంలో ఆశించే పురుగు, మందుల విషయంలో నూతన సేద్య పద్ధతులను అవలంబిస్తే బ్రహ్మాండమైన దిగుబడులను సాధించవచ్చన్నారు. ప్రస్తుతం సాగుకు అనువైన వరి వంగడం ఎ.పి. హెచ్.ఆర్.2 డి.ఆర్.ఆర్. హెచ్-1లని పేర్కొన్నారు. ఎకరాకు 8 కిలోల విత్తనం వాడి కుదురుకు కుదురుకు మధ్య 15 సెంటీమీటర్ల వ్యత్యాసంతో ఒకటి లేక రెండు మొక్కలు నాటుకుంటే హైబ్రిడ్‌లలో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.

హైబ్రిడ్ వరికి ఎరువుల వాడకం మామూలు వరికి వేసినట్లుగానే వేసి యజమాన్య పద్ధతులు సరైన విధంగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. 'డాట్' కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి మొలకెత్తిన వరి విత్తనాలను నాటే విత్తనాల గురించి వివరించారు. నేరుగా వరి విత్తడం ద్వారా నారు పెంచడం, నాటు వేయడం లాంటి ఖర్చులను తగ్గించుకోగలుగుతామన్నారు. నాటు వేసిన వరి పొలాలను సమానంగా దిగుబడులు సాధించవచ్చన్నారు. ఇద్దరు మనుషులు కలిసి రోజుకు ఒక ఎకరం చొప్పున విత్తగా వరి నాటు యంత్రం ద్వారా 3 ఎకరాల వరకు విత్తనాలను నాటవచ్చన్నారు. గోపరాజుపల్లి గ్రామంలో ఈ పరికరంతోనే గత ఖరీఫ్‌లో పంట వేసి మంచి దిగుబడిని సాధించారన్నారు. సొసైటీల ద్వారా క్రాస్ ట్రైగర్, కోత, నూర్పిడి, యంత్రాలను కొనుగోలు చేసుకుని కేవలం ఎకరాకు 1000 రూపాయల ఖర్చుతో కోత, నూర్పిడి, ధాన్యం బస్తాలలో నింపే వరకు పనులు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీనియర్ సైంటిస్టులు పి.సత్యనారాయణ రెడ్డి, జి.శివనారాయణ, పి.రఘురామిరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ బిందుమాధురి, రుద్రమదేవి మహిళా పొదుపు సంస్థ చైర్మన్ చిర్ర సుగుణమ్మ, కోఆర్డినేటర్లు సుంకరి యాదగిరి, రాల్కు లక్ష్మయ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న 'డాట్' కోఆర్డినేటర్ భూపాల్‌రెడ్డి

వరంగల్
వార్త

శనివారం 9, మార్చి 2002 16 పేజీలు



# పొదుపుతోనే మహిళలలో ఆర్థిక స్థైర్యం

జనగామ, మార్చి 8 (ప్రభాతవార్త) : స్వయం శక్తి ద్వారా డబ్బు సంపాదించిన మహిళలు పొదుపు చేయడం ద్వారా ఆర్థిక స్థైర్యం పెరుగుతుందని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రుద్రమాదేవి మహిళ పొదుపు సంఘం అధ్వర్యంలో ఆ సంఘం చైర్మన్ సుగుణమ్మ అధ్యక్షతన శుక్రవారం స్థానిక పాలశీతలీకరణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ జిల్లాలో 3 వేల గ్రూపులతో మహిళలు పొదుపు సంఘాలను నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మరోఅతిథిగా పాల్గొన్న కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ జగన్మోహన్ మాట్లాడుతూ రుద్రమాదేవి సొసైటీ మహిళల ఆర్థిక ప్రణాళికకు చేస్తున్న కృషి ఆదర్శమని ఆర్థికాభివృద్ధి దృష్టిలో పెట్టుకొని రుద్రమాదేవి సొసైటీకి ఇప్పటికే కోటి 32 లక్షల రూపాయలను అప్పుగా ఇచ్చామని అన్నారు. డిఎస్‌పి స్వామి నారాయణ పవార్ మాట్లాడుతూ చట్టాలను వినియోగించుకోవడం ద్వారా అన్ని విధాలుగా రక్షణ పొందవచ్చునని అన్నారు. నాబార్డు ఎజిఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం అప్పులు ఇచ్చే విషయంలో షావుకారులపై నమ్మకం లేకుండా పోయిందని మహిళలు చేస్తున్న పొదుపు, ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంకులు మహిళలకు అప్పులు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఎ.జ.ఎం జగదీష్ బాబు, ఎంపిపి దూపటి రాజేశ్వరి, మున్సిపల్ చైర్మన్ కరుణాకర్ రాజు, కో ఆపరేటీవ్ అధికారి బిక్షపతి, పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రవింద్రబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి, మర్రి పాపిరెడ్డి, కృష్ణ, సత్యం, రామానుజచార్యులు, గోపాల్ రెడ్డి, సుంకరి యాదగిరి, టి. లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

*మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ*

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రమాదేవి సొసైటీ, ఐసిడిఎస్, సాంఘీక సంక్షేమ గురకుల పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ ర్యాలీని ఆర్.డి.ఓ మాణిక్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఆర్.డి.ఓ కార్యాలయంనుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పురవీధుల గుండా సభాస్థలి పాల కేంద్రం వరకు కొనసాగింది.

*రుద్రమకు రూ.38 లక్షల రుణం*

రుద్రమాదేవి మహిళా సంఘం సొసైటీకి ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కాకతీయ గ్రామీణ బ్యాంక్ ద్వారా రుద్రమాదేవి సభ్యులు చిన్న వ్యాపారులు ప్రారంభించుటకు అభివృద్ధి చేసుకొనుటకు 38 లక్షల రూపాయలు చెక్ అందజేశారు.

*లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ...*

లయన్స్‌క్లబ్ జనగామ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సబల సదస్సు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో లయన్ సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.సి డిపో మేనేజర్ శ్రీలత ముఖ్యఅతిధిగా, ఎంపిపి దూపటి రాజేశ్వరి, ఎంపిడిఓ సరితలు గౌరవ అతిధులుగా పాల్గొన్నారు.

*పెద్దపాడులో...*

జనగామ మండలంలోని పెద్దపాడు గ్రామంలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్.సి కాలనీలో ఎంపిడిఓ,ఎంపిపిలు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరిగిన సమావేశానికి సర్పంచ్ చంటి సిద్దులు అధ్యక్షత వహించగా, ఎంపిడిఓ సరిత, ఎంపిపి సరిత, ఎం.ఎల్.ఓ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడి మహిళా దినోత్సవ విశిష్టతను వివరించారు.

*బచ్చన్న పేటలో...*

బచ్చన్నపేట, మార్చి 8 (ప్రభాతవార్త) : గ్రామీణ ప్రాంత మహిళలు అన్ని రంగాలలో చైతన్యవంతులైనప్పడే సమసమాజ నిర్మాణం సాధ్యమౌతుందని బచ్చన్నపేట ఎస్.ఐ చినమల్లయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే మహిళల పాత్ర ప్రధానంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండకింది శింగరయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భాగ్య, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

*అక్షరంతోనే మహిళాభివృద్ధి సాధ్యం : ఎంపిపి గట్టు శోభ*

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 8 (ప్రభాతవార్త) : మహిళలు అక్షరాస్యులై చైతన్యవంతులైతే సమానత్వం, ఆర్థిక స్వాలంభనతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి గట్టు శోభ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆ చారు. సమావేశంలో ఎమ్మార్వో సురభి సత్యయ్య, ఎంపిటిసిలు వి.రాంప్రసాద్, భూర్ల లత, గాండ్ల విజయ, కో-ఆప్షన్ సభ్యుడు ఎం.డి. ముస్తంకార్, ఎమ్మెల్యో కోతి బిక్షపతి, డ్వాక్రా సంఘం నాయకురాళ్ళు బెల్లం పద్మ, గుర్రం కొమురమ్మ, గ్రామ సచివాలయం అసిస్టెంట్ క్లర్క్ జీ.వీరభద్రయ్య, సర్పంచ్ గట్టు రాజయ్య, విద్యా కమిటీ డైరెక్టర్ గట్టు చేరాలు, సింగాపురం యాదగిరి, గోరంతల అశోక్, ఎస్.రవి, తాటికొండ యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం డ్వాక్రా గ్రూపు మహిళలు, విద్యార్థులు ప్లేకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.

*మహిళలను చైతన్యపర్చడమే అంబేద్కర్ ధ్యేయం*

రాంచంద్రాపురం (సంగెం), మార్చి 8 (ప్రభాతవార్త) : అణచివేతకు గురయ్యే మహిళలను చైతన్యపర్చడమే అంబేద్కర్ ధ్యేయమని జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.రవి అన్నారు. సంగెం మండలం రాంచంద్రాపురం గ్రామంలో నిర్మించనున్నడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు శుక్రవారం కాపుల కనిపర్తి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ దోపతి సమ్మయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సంపత్, స్థానిక సర్పంచ్ జక్క మల్లయ్య, స్థానిక ఆయుర్వేద వైద్యులు సత్యనారాయణ, కంపౌండర్ శ్యాంకుమార్, ఆంజనేయులు, వార్డు సభ్యులు బాబు, కమలమ్మ, లక్ష్మి, కుమారస్వామి, నర్సయ్య, దిలీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

*బొల్లికుంటలో ఘనంగా మహిళా దినోత్సవం*

బొల్లికుంట (సంగెం), మార్చి 8 (ప్రభాతవార్త) : సంగెం మండలం బొల్లికుంట గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ సోత్తి భూమాత అధ్యక్షతన శుక్రవారం మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా నాయకురాళ్ళు గుడిమల్ల సుభాషిణి, అడ్వకేట్ భారతీ, కుమారిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

*గీసుకొండలో...*

గీసుకొండ : గీసుకొండ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీసీ వీరగోని కవిత, ఎంపిడిఓ జె.సుమ... మ్మార్వో రాజారాం, సర్పంచ్ రడం వినోద... ఇ.ఓ. రాజారత్నం, ఎమ్మార్వోలు పద్మ, పు... దర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమిత్రాదే... ద్మలత, ఎమ్మెల్యో శ్రీలక్ష్మి, అదనపు గ్రా... వికి మాధవి, గ్రామదీపికలు, మదర్స్ కమి... టీలు అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశా... ద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

*మహిళలు అక్షరాస్యులైతే దేశ పురోగతి సాధ్యం*

తాడ్వాయి, మార్చి 8 (ప్రభాతవార్త) : ...లు అక్షరాస్యులైతే దేశ ప్రగతి సాధ్యమవు... ని, దీన్ని దృష్టిలో ఉంచుకుని తన వంతు... తగా మహిళలు అక్షర జ్ఞానాన్ని పెంపొ... చుకుని మహిళలు ముందుకు రావాల... డ్వాయి జెడ్పీటీసీ ఆర్.శ్రీనివాస్‌రెడ్డి అ... తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం... న ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్ర... పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఎల్.... ధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జెడ్పీటీ... జరయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ... వైవిధ్య వేత్త కె.దామోదర్ మాట్లాడుతూ ... లు ముందుచూపు కలిగి అభివృద్ధి సాధ... దుకు అధిక కృషి చేయాలని కోరారు.

*మహిళలు ధైర్యంతో సమస్యల్ని ఎదిరించి రాణించాలి*

రాయపర్తి, మార్చి 8 (ప్రభాతవార్త) : ఆ... లో సగం, అవనిలో సగం అంటూ కీర్తిస్తు... తివకు అడుగడుగునా అన్యాయమే ఎదు... తుందని, మహిళలు చైతన్యమై ధైర్యంతో... షలకు తీసిపోని విధంగా అన్ని రంగాల... ణించాలని ఎంపిపి శ్రీపాద ఈశ్వరమ... న్నారు.శుక్రవారం రాయపర్తిమండల కేంద్ర... మారి సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ... ళా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ... య్యారు. ఈ కార్యక్రమానికి సంస్థ కార... మురళి అధ్యక్షత వహించారు. ప్రముఖ ... జిక ఉద్యమకారుడు వేదాంతం మాట్లా... ప్రపంచంలో రెండే రెండు జాతులున్నాయ... వి ఆడ, మగ అని అలాంటపుడు రెండు ... సమానంగా ఉండాలని కాని నేటి సమా... మహిళలపై చులకన భావం ఉందన్నారు...

2 ఆంధ్రప్రభ హైదరాబాద్ శుక్రవారం 15 ఫిబ్రవరి 2002

# సస్పెండైన జనగామ కె.జి.బి. మేనేజర్

(ఆంధ్రప్రభ విలేఖరి)

కాజీపేట, ఫిబ్రవరి 14: కాకతీయ
గ్రామీణ బ్యాంకులో 13 లక్షలు రూపా
యల దుర్వినియోగానికి పాల్పడిన జన
గామ శాఖ మేనేజర్ మహేందర్ రెడ్డిని
సస్పెండ్ చేసి, అతనినుండి దుర్విని
యోగమైన మొత్తాన్ని రికవరీ చేసినట్లు
కాకతీయ గ్రామీణ బ్యాంకు చైర్మన్
వి.జగన్మోహన్ గురువారం తెలిపారు.

కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామ
శాఖలో స్థానిక రుద్రమదేవి పొదుపు సం
ఘానికి చెందిన వారి ఖాతాకు సంబం
ధించిన డబ్బు దుర్వినియోగం జరిగిం
దని వచ్చిన ఆరోపణలు మాత్రం వాస్త
వంకాదని చైర్మన్ జగన్మోహన్ పేర్కొ
న్నారు. ఖాతాదారుల డబ్బును ఎలాంటి
పరిస్థితుల్లో దుర్వినియోగం కాకుండా
తగిన జాగ్రత్త చర్యలు తీసుకుని, బ్యాంకు
అభివృద్ధి దిశగా వ్యాపార కార్యకలా
పాలు సాగిస్తున్నామని ఆయన తెలిపాం
ు. ప్రజలు, ఖాతాదారులు ఎలాంటి
అపోహలకు గురికావద్దని ఆయన విజ్ఞప్తి
చేశారు. జనగామ శాఖలో ఖాతాదారు
లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా
అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేశామని
అన్నారు.

కెజిబి జనగామ శాఖ లో 13 లక్షల
దుర్వినియోగంలో తనదే బాధ్యతగా
మహేందర్‌రెడ్డి అంగీకరించడంతో
బ్యాంకు నిబంధనలమేరుక ఆయనపై
చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ జగ
న్మోహన్ తెలిపారు.

13/12

వార్త

వరంగల్ 11

# కెజిబిలో అంతుచిక్కని 'లెక్కలు'?

## నిధుల దుర్వినియోగంపై గందరగోళం

(జనగామ - ప్రభాతవార్త)

జనగామ పట్టణంలోని కాకతీయ గ్రామీణ బ్యాంక్‌లో సుమారు రూ.13 లక్షల నిధులు దుర్వినియోగం జరిగినట్టు జరిగిన ప్రచారంతో ఖాతాదారులంతా గందరగోళానికి గురయ్యారు. బ్యాంక్ అధికారి ఒకరు బ్యాంక్‌లోని లాకర్‌లో ఉన్న క్యాష్ ఆన్ హ్యాండ్ (బ్యాంక్‌లో నిలువ ఉండే డబ్బులు) నిధులు స్వప్రయోజనానికి వాడుకున్నట్టు సమాచారం అందింది. ఈ సమాచారం అందగానే మూడు రోజుల క్రితం జిల్లా స్థాయి అధికారులు వచ్చి కంప్యూటర్‌లో బ్యాలెన్స్ షీట్లను పరిశీలించిన సుమారు రూ. 13 లక్షల తేడాలు ఉండడంతో వారు వెంటనే ఖాతాలన్నీ సీజ్ చేసి రికార్డులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

అంతేకాకుండా సంబంధిత దుర్వినియోగం జరిగినట్టు రుజువైన డబ్బులను కూడా ఆ అధికారి నుండి రికవరీ చేశారని తెలిసింది. అయితే ఈ విషయాలు బయటకు పొక్కకుండా జిల్లా స్థాయి అధికారులు కూడా స్థానిక అధికారులకు సహకరించడంతో ఖాతాలన్నీ ఎప్పటికీలాగే సర్దుబాటు చేసినట్టు తెలిసింది. నిధుల దుర్వినియోగం జరిగినట్టు ప్రచారం జరగగానే ఖాతాదారులంతా సోమవారం జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్‌కు వచ్చి వారి ఖాతాలన్నీ పరిశీలించుకున్నారు. అయితే విలేకరులు బ్యాంక్‌కు వెళ్ళి రికార్డులు పరిశీలిస్తే ఏ ఖాతాలో కూడా నిధులు దుర్వినియోగం జరిగలేదన్నట్టుగానే ఉంది. అంతేకాకుండా బ్యాంకు అధికారులు కూడా ఈ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేవలం ఇది దుష్ప్రచారమని ఖండిస్తున్నారు. ముఖ్యంగా జనగామ పట్టణంలో ఉన్న ఒక మహిళా బ్యాంక్ ప్రతి నెల సుమారు 40 లక్షల రూపాయలు కెజిబిలో ఖాతా నడిపిస్తుందని ప్రతి రోజు సుమారు రెండు మూడు లక్షల రూపాయలు ఖాతాలో వేస్తుందని దాంతో ఈ నిధుల దుర్వినియోగం జరిగిందనే సమాచారం తెలియగానే వారు తమ ఖాతాలలో గందరగోళం జరిగిఉంటుందని అనుమానించి వారి రికార్డులన్నీ పరిశీలించుకున్నారు. అంతేకాకుండా ఈ విషయం తెలిసిన నాబార్డు అధికారులు సైతం ఆ మహిళా బ్యాంక్‌కు సంబంధించిన రికార్డులను వెంటనే పరిశీలించుకోవాలని సూచించారని తెలిసింది. ఇదిలా ఉండగా, కాకతీయ గ్రామీణ బ్యాంక్‌లో లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారనే సమాచారం గత రెండు రోజులుగా పట్టణంలో ప్రచారం జరుగుతున్నా బ్యాంక్‌కు సంబంధించిన అధికారులు ఎవరు ఈ విషయాన్ని బయటకు రాకుండా చూస్తుండడంతో సమాచారం బయటకు పొక్కలేదు. అయితే సోమవారం ఖాతాదారులంతా వారి ఖాతాలను పరిశీలించుకోవడంతో విషయం బట్టబయలయింది. కాగా నిధులు దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమని అయితే దుర్వినియోగాన్ని పసిగట్టిన అధికారులు వెంటనే గుర్తించి సంబంధిత అధికారి నుండి మొత్తం డబ్బులను రాబట్టారని తెలిసింది. దాంతో ప్రజల డబ్బులు ఎప్పటికీలాగే అన్ని ఖాతాలలో సర్దడంతో నిధుల దుర్వినియోగం రికార్డులలో లేకుండా చేయగలిగారని సమాచారం.

**మేనేజర్ వివరణ**

ఈ విషయమై బ్యాంక్ మేనేజర్ మహేందర్ రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా బ్యాంక్‌లో ఏవిధమైన నిధుల దుర్వినియోగం జరగలేదని అన్నారు. అలాంటి వార్తల పుకార్లు రావడంతో కొంతమంది ఖాతాదారులు వారి ఖాతాలను పరిశీలించుకున్నారే తప్ప ఎలాంటి అవకతవకలు లేవని అన్నారు. ఉన్నతాధికారులు వచ్చి రికార్డులను పరిశీలించిన విషయం అవాస్తమని చెప్పారు.




వరంగల్

ఆంధ్రభూమి

మంగళవారం 12, ఫిబ్రవరి 2002 — 8 పేజీలు


# కెజిబిలో లక్షలు గల్లంతు నిజమే..ఛైర్మన్ వెల్లడి

## కొనసాగుతున్న విచారణ

ఆంధ్రభూమిబ్యూరో

వరంగల్, ఫిబ్రవరి 11: కాకతీయ గ్రామీణ బ్యాంకు జనగామశాఖలో 13లక్షలరూపాయల సొమ్ముగల్లంతు సంఘటనను 'ఆంధ్రభూమి' దినపత్రిక సోమవారం బయటపెట్టడంతో అధికారుల్లో కదలిక మొదలయింది. సొమ్ము గల్లంతుచేసిన అధికారిచే తిరిగి కట్టించే ప్రయత్నంలో ఈ వ్యవహారం బయటకుపొక్కకుండా గోప్యంగా వ్యవహరించిన బ్యాంకు ఉన్నతాధికారులు సోమవారం విచారణ ఆరంభించారు. 'జరిగిన సంఘటన నిజమే..దీనిపై విచారణ నిర్వహిస్తున్నాం...' అని బ్యాంకు ఛైర్మన్ వి.జగన్మోహన్ ఈ ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు. ఇంతకుమించి ఏమీ చెప్పలేమని ఆయన వ్యాఖ్యానించారు. అయితే రుద్రమదేవి మాక్ సొసైటికి సంబంధించిన డబ్బు గల్లంతుకాలేదని లెక్కల్లో తేలిందని బ్యాంకువర్గాలు చెప్పాయి. గల్లంతయిన సొమ్ము ఏ ఖాతాలకు సంబంధించిందన్న వివరాలు తెలపకుండా జాగ్రత్త వహిస్తున్నారు.

# ఈనాడు వరంగల్

మంగళవారం 12 ఫిబ్రవరి 2002 ★ 16 పేజీలు




# డబ్బు గల్లంతుతో ఖాతాదారుల్లో కలవరం

జనగామ, ఫిబ్రవరి 11 (న్యూస్‌టుడే): జనగామ పట్టణంలోని కాకతీయ గ్రామీణ బ్యాంకులోని డబ్బు గల్లంతు అయ్యిందన్న విషయం దావానంలా వ్యాపించడంతో సోమవారం ఆ బ్యాంకు ఖాతాదారుల్లో కలవరం ఏర్పడింది. ముఖ్యంగా ఆ బ్యాంకు నుంచి రుణాలు పొందిన స్వయం సహాయ గ్రూపులు అధికంగా ఉండటంతో తాము బ్యాంకులో చెల్లించిన డబ్బు భద్రంగా ఉందా లేదా అనే విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నించారు. బ్యాంకులో దాదాపు 20 రోజులుగా క్యాషియర్ 'లీవ్'లో ఉండటం, దానికి తోడు బ్యాంకు మేనేజర్ స్వయంగా దాదాపు 13 లక్షల రూపాయలు సొంత అవసరాలకు ఉపయోగించుకున్నట్లు విచారణలో తేలిందని తెలియవచ్చింది. బ్యాంకులో ఖాతాదారుల నుంచి స్వీకరించిన డబ్బు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేయవల్సి ఉండగా అలా చేయకపోవడం వల్ల అసలు సమస్య తలెత్తిందని సమాచారం. బ్యాంకుకు సంబంధించిన ఉన్నతాధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బ్యాంకు నుంచి సొంతంగా వాడుకున్న డబ్బు వెంటనే చెల్లించాలని ఆ శాఖాధికారులు డిమాండ్ చేయడంతో హడావుడిగా అదే రోజు రాత్రి 6 లక్షల రూపాయలు ఆయన చెల్లించినట్లు, మిగతా డబ్బు మరుసటి రోజు చెల్లించినట్లు తెలియవచ్చింది. గల్లంతు అయిన డబ్బులో సగం చెల్లించినప్పటికి మిగతా డబ్బు ఆకస్మికంగా అవసరం కావడంతో ఆ బ్యాంకు మేనేజర్ స్థానికంగా ఖాతాదారులనే సర్దమని కోరినట్లు తెలిసింది. పట్టణంలోని రుద్రమదేవి పొదుపు పరస్పర సహకార సంస్థకు సంబంధించిన సొమ్ము ఆ బ్యాంకులోనే పొదుపు చేస్తుండటంతో బ్యాంకులో డబ్బు గల్లంతు అయ్యిందన్న విషయం తెలియడంతో ఆ ఖాతాదారులు వారు స్వయంగా వెళ్లి తమ ఖాతాల్లో డబ్బు జమ చేశారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. బ్యాంకు అధికారులు సైతం బ్యాంకుకు సంబంధించిన ఖాతాలను పరిశీలించి వెళ్లారు. బ్యాంకుకు సంబంధించిన పుస్తకాలతో ఖాతాదారుల పాస్ పుస్తకాలను పోల్చి చూడటమే కాకుండా బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి... తెలియవచ్చింది. ఈ విషయమై కాక... గ్రామీణ బ్యాంకు మేనేజర్ మహేందర్... 'న్యూస్‌టుడే' వివరణ కోరగా బ్యాంకులో ... గల్లంతు కాలేదన్నారు.



# వరంగల్

# ఆంధ్రభూమి

సోమవారం 11, ఫిబ్రవరి 2002 — 8 పేజీలు


2002

## ...ు గ్రామీణబ్యాంక్‌లో

# ...లక్షల గల్లంతు

### గుట్టుగా జరుగుతున్న దర్యాప్తు

ఆంధ్రభూమిబ్యూరో

వరంగల్, ఫిబ్రవరి 10: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నయీంనగర్ బ్రాంచిలో జరిగిన కోటిపాతిక లక్షల రూపాయల కుంభకోణం దర్యాప్తుముగియకముందే..భారతీయ స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ గ్రామీణబ్యాంక్‌లో మరో కుంభకోణం బయటపడింది. కాకతీయ గ్రామీణబ్యాంక్ జనగామశాఖలో జరిగిన ఈ కుంభకోణం శుక్రవారం నాడే బయటపడినప్పటికీ బ్యాంక్ ఉన్నతాధికారులు గోప్యంగా పెట్టి దర్యాప్తు జరుపుతున్నారు. జనగామశాఖలో 13లక్షలరూపాయలు గల్లంతు అయినట్లు ప్రాథమికంగా బయటపడిన సమాచారం మేరకు కెజిబి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అంజిరెడ్డి ఆదివారం ఈ విషయంపై విచారణ జరిపేందుకు వరంగల్‌నుంచి వెళ్లినట్లు తెలిసింది. జనగామ కెజిబిలో పెద్దఖాతాను నిర్వహిస్తున్న (రుద్రమదేవి మాక్‌సొసైటి)పొదుపుసంఘానికి చెందిన డబ్బును హెడ్ ఆఫీస్‌కు పంపించకుండా బ్రాంచిలో ప్రధాన బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి ఒకరు 13లక్షలరూపాయలను సొంతవ్యాపారానికి ఉపయోగించుకున్నారని వెలుగులోకి వచ్చింది. ఈ శాఖకు చెందిన డబ్బులను ఏరోజుకారోజు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమచేస్తారు. అయితే రుద్రమదేవి మాక్ సొసైటీకిచెందిన డబ్బురోజుకు 2,3లక్షలరూపాయలు ఇదే శాఖలో జమచేస్తారు. ఈ పొదుపు సంఘానికి చెందిన వారంరోజుల డబ్బును ఎస్‌బిఐలో జమచేయకుండా అక్రమాలకు పడిగట్టినట్లు ప్రాథమికంగా బయటపడింది. బ్యాంకులో జమచేసిన డిపాజిట్ మొత్తానికి రుద్రమదేవి సొసైటి చెక్ జారీచేసింది. అయితే సరిపడేంతటి డబ్బుఖాతాలో లేదని 'చెక్‌బౌన్స్'కావడంతో ఈ కుంభకోణం బయటపడిందని బ్యాంక్‌వర్గాలు తెలిపాయి. ఇదిఇలా ఉండగా 13లక్షలరూపాయలను సొంతవ్యాపారానికి ఉపయోగించుకున్న సదరు అధికారి వ్యవహారం బయటపడిన తరువాత డబ్బులను బ్యాంక్‌లో తిరిగి జమచేస్తానని హామీ యిచ్చారని తెలిసింది. సదరు అధికారిని రక్షించేందుకు కెజిబి ఉన్నతాధికారే ఒకరు 13లక్షలరూపాయల గల్లంతుకేసును తిమ్మినిబమ్మిచేసేందుకు యత్నిస్తున్నారని బ్యాంక్‌వర్గాల కథనం.

## జనగామ కె.జి.బి.లో రూ. 13లక్షలు దుర్వినియోగం

(ఆంధ్రప్రభ విలేఖరి)

కాజీపేట,ఫిబ్రవరి 10: జనగామ డివిజన్ కేంద్రంలోని కాకతీయ గ్రామీణ బ్యాంకు సాఖలో 13 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఆడిట్ తనఖీలో వెలుగు చూసింది. బ్రాంచి మేనేజర్ మహేందర్‌రెడ్డి ఈ నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారుల విచారణలో స్పష్టమైంది. దుర్వినియోగ పర్చిన నిధుల్లో సుమారు 10లక్షల రూపాయలు రికవరి చేశారు. మరో మూడు లక్షల రూపాయలు చెల్లించేందుకు బ్రాంచి మేనేజర్, చైర్మెన్ వి. జగన్‌మోహన్ గడువు ఇచ్చినట్లు తెలిసింది.

# ఈనాడు
## వరంగల్

మంగళవారం 1 జనవరి 2002 ★ 24 పేజీలు

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

మా సొసైటీ మహిళా పొదుపుసభ్యురాళ్ళకు, జనగామ డివిజన్ ప్రజలకు మరియు శ్రేయోభిలాషులకు 2002 నూతన సంవత్సర శుభాకాంక్షలు




ఎస్.యాదగిరి

రుద్రమ మాక్స్ సొసైటీ లిమిటెడ్,
జనగామ
చైర్మన్, బోర్డు డైరెక్టర్స్ & సిబ్బంది
ముఖ్య కార్యనిర్వహణాధికారి: సుంకరి యాదగిరి
కో-ఆర్డినేటర్: తాళ్ళ లక్ష్మణ్



టి.లక్ష్మణ్

## వరంగల్
# వార్త



మంగళవారం 1, జనవరి 2002 20 పేజీలు

### 2002 నూతన సంవత్సర శుభాకాంక్షలు



సుంకర యాదగిరి

మహిళా పొదుపు సంఘాల ప్రతినిధులకు, సభ్యులకు మరియు మిత్రులకు 2002 నూతన సంవత్సర శుభాకాంక్షలు...

ఇట్లు
సుంకరి యాదగిరి
ముఖ్య కార్యనిర్వహణాధికారి
రుద్రమ మాక్స్ సొసైటీ లిమిటెడ్

ఈనాడు
వరంగల్
ఆదివారం 23 డిసెంబరు 2001 ★ 16 పేజీలు

## కుర్చపల్లిలో పశువుల కృత్రిమ గర్భధారణ శిబిరం

రఘునాథపల్లి, డిసెంబరు 22 (న్యూస్‌టుడే):రఘునాథపల్లి మండలం కుర్చపల్లిలో శనివారం పశువుల కృత్రిమ గర్భధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, జనగామ పాల కేంద్రం మేనేజర్ ఎస్.రవీంద్రబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 70 పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, పలు పశువులకు కృత్రిమ గర్భధారణ జరిపారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారులు లక్ష్మినారాయణ, నవీన్‌రెడ్డి, రుద్రమదేవి సంస్థ కోఆర్డినేటర్ సుంకరి యాదగిరి, బేఫ్ సంస్థ అధికారులు సిద్ధేశ్వర్‌రెడ్డి, రాజాగౌడ్‌లు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
మంగళవారం 25 డిసెంబరు 2001 ★ 12 పేజీలు

మంగళవారం 25 డిసెంబరు 2001

## 60 పాడి గేదెలకు వైద్య పరీక్షలు

జనగామటౌన్, డిసెంబరు 24 (న్యూస్‌టుడే): జనగామ మండలం చౌడారం గ్రామంలో సోమవారం రుద్రమాదేవి మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి 60 పాడి గేదెలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా జనగామ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ డా॥ టి.రవీందర్ మాట్లాడుతూ పాడి గేదె లు, ఆవుల పోషణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవి ఏదేని అనారోగ్యానికి గురికాగానే వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆ సంస్థ కోఆర్డినేటర్ యాదగిరి కూడా మాట్లాడారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచి యాదగిరితో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
సోమవారం 24 డిసెంబరు 2001 ★ 12 పేజీలు

సోమవారం 24 డిసెంబరు 2001

## పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

జనగామటౌన్, డిసెంబరు 23 (న్యూస్‌టుడే): పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తూ ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని జనగామ వ్యవసాయ సహాయ సంచాలకులు స్తంభాద్రిరెడ్డి కోరారు. ఆదివారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం సమీక్ష సంఘం జరిగింది. ఈ సమావేశంలో ఎ.డి.ఎ. స్తంభాద్రిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు పాడి పశువులు, గేదెల పోషణలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం కోసం ముఖ్య పాత్ర పోషించాలని ఆయన మహిళలను కోరారు. రానున్న రోజుల్లో ప్రకృతి సిద్ధమైన ఎరువులనే వాడి అధిక దిగుబడి సాధించడానికై కృషి చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో 'మహిళ మిత్ర' క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రుద్రమదేవి మహిళ పొదుపు సంఘం కోఆర్డినేటర్ యాదగిరి మాట్లాడుతూ పెంబర్తి గ్రామంలోని సంఘ సభ్యులకు లింకేజీ కార్యక్రమం ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. రుణాలు తీసుకోనున్న వారు సక్రమంగా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం.మహేందర్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ అధికారి బిక్షపతి, మాజీ సర్పంచి చెన్నారెడ్డిలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఆదివారం కాకతీయ మహిళ పొదుపు సంఘం, రుద్రమ మ్యాక్స్ సొసైటీ పాలశీతలీకరణ కేంద్రాలు సంయుక్తంగా ఉచిత ఆరోగ్య పశువైద్య శిబిరం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రుద్రమ సంస్థ కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, అధ్యక్షురాలు చిత్ర సుగుణ, పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు వరంగల్




సోమవారం 24 డిసెంబరు 2001

## పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

జనగామటౌన్, డిసెంబరు 23 (న్యూస్‌టుడే):పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తూ ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని జనగామ వ్యవసాయ సహాయ సంచాలకులు స్తంబాద్రిరెడ్డి కోరారు. ఆదివారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం సమీక్ష సంఘం జరిగింది. ఈ సమావేశంలో ఎ.డి.ఎ. స్తంబాద్రిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు పాడి పశువులు, గేదెల పోషణలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం కోసం ముఖ్య పాత్ర పోషించాలని ఆయన మహిళలను కోరారు. రానున్న రోజుల్లో ప్రకృతి సిద్ధమైన ఎరువులనే వాడి అధిక దిగుబడి సాధించడానికై కృషి చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో 'మహిళ మిత్ర' క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రుద్రమదేవి మహిళ పొదుపు సంఘం కోఆర్డినేటర్ యాదగిరి మాట్లాడుతూ పెంబర్తి గ్రామంలోని సంఘ సభ్యులకు లింకేజీ కార్యక్రమం ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. రుణాలు తీసుకోనున్న వారు సక్రమంగా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కాకతీయ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం.మహేందర్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ అధికారి బిక్షపతి, మాజీ సర్పంచి చెన్నారెడ్డిలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఆదివారం కాకతీయ మహిళ పొదుపు సంఘం, రుద్రమ మ్యాక్స్ సొసైటీ పాలశీతలీకరణ కేంద్రాలు సంయుక్తంగా ఉచిత ఆరోగ్య పశువైద్య శిబిరం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రుద్రమ సంస్థ కోఆర్డినేటర్ తాల్క లక్ష్మణ్, అధ్యక్షురాలు చిర్ర సుగుణ, పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

వరంగల్

బుధవారం 26 డిసెంబరు 2001 ★ 12 పేజీలు

## మహిళలు పొదుపును పాటించాలి

రఘునాథపల్లి, డిసెంబరు 25 (న్యూస్‌టుడే): మహిళలు తాము సంపాదించే ఆదాయంలో ఎక్కువ భాగం పొదుపు చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలని రఘునాథపల్లి ఎంపీపీ బొల్లపల్లి పుష్ప అన్నారు. మంగళవారం కోమాల్లలో రుద్రమాదేవి మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పొదుపు చేసుకున్నాక మిగిలిందే ఖర్చు చేయాలని తెలిపారు. ఈ సంస్థ కో-ఆర్డినేటర్ సుంకరి యాదగిరి కూడా మాట్లాడారు. ఈ సమావేశంలో పర్యవేక్షకురాలు వసంత తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రభూమి

వరంగల్

మంగళవారం 18, డిసెంబర్ 2001 — 8 పేజీలు


## పాడిపరిశ్రమపై ప్రత్యేకశ్రద్ధ

న్యూస్‌లైన్

జనగామ, డిసెంబర్ 17: పాలతో ఆరోగ్యం, ఆదాయం సమకూర్చి పెడుతున్న పాడిగేదె, ఆవుల ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకశ్రద్ధ వహించడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుందని జనగామ మండల వెటర్నటీ డాక్టర్ టి.రవీందర్ అన్నారు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో సోమవారం రుద్రమ మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆ సంఘ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ జనగామ డివిజన్ కరువుప్రాంతంలో కల్పతరమైన పాడిపరిశ్రమపై అత్యధిక శ్రద్ధ కనపరుస్తున్నారన్నారు. జనగామ పాలశీతల కేంద్రం మేనేజర్ ఎన్.రవింద్రబాబు మాట్లాడుతూ సంకరజాతి పాడి గేదెలు, ఆవుల గురించి ఆయన వివరించారు. రుద్రమదేవి కో-ఆర్డినేటర్ సుంకరి యాదగిరి మాట్లాడుతూ పెద్ద పహాడ్ గ్రామంలో 1,69,250రూపాయలు పొదుపు కొరకు 14,64,050 అప్పులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ లక్ష్మణ్, ఎన్ఐఏ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఫణీకుమార్ పాల్గొన్నారు.

ఈనాడు

శనివారం 22 డిసెంబరు 2001




## మాదారంలో పశువైద్య శిబిరం

రఘునాథపల్లి, డిసెంబరు 21 (న్యూస్‌టుడే): రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జనగామ పాలకేంద్రం మేనేజర్ రవీందర్‌బాబు ప్రారంభించి పశువుల వ్యాధులు, జాగ్రత్తలు, మందుల గురించి వివరించారు. పశువైద్యాధికారులు లక్ష్మీనారాయణ, నవీన్‌రెడ్డి, రుద్రమదేవి మహిళా పొదుపు సంస్థ కోఆర్డినేటర్ యాదగిరి, మాదారం సర్పంచి శ్రీనివాస్, ప్రశాంతి మహిళా పొదుపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

గురువారం 20, డిసెంబర్ 2001

12 పేజీలు




## రుణాలను సద్వినియోగం చేసుకుంటేనే అభివృద్ధి

సిద్దెంకి (జనగామ టౌన్), డిసెంబర్ 19 (ప్రభాతవార్త): రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే తాము అభివృద్ధి చెందడమే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి కల్పించిన వారవుతారని ఆ సంఘం కో- ఆర్డినేటర్ సుంకరి యాదగిరి అన్నారు. బుధవారం జనగామ మండలం సిద్దెంకి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ పశు వైద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ పశువులను పెంపకం, వీటి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అప్పారావు, గ్రామ సర్పంచ్‌తో పాటు 150 మంది మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పొదుపుతోనే బంగారు భవిష్యత్

నిడిగొండ (రఘునాథపల్లి), డిసెంబర్ 19 (ప్రభాతవార్త): సంపాదించే దానిలో నుంచి ఏ కొంచమైన పొదుపు చేయగలిగితే ఆ వ్యక్తికి బంగారు భవిష్యత్ సమకూరుతుందని నిడిగొండ గ్రామ సర్పంచ్ బీర్రు లక్ష్మి ఉద్బోదించారు. బుధవారం నిడిగొండ గ్రామంలోని పాల కేంద్రం వద్ద జరిగిన సరోజినీ నాయుడు మహిళా పొదుపు సంఘం సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఇప్పటికే పొదుపు అలవర్చుకున్నారని, ప్రతి ఒక్కరు పొదుపును పాటిస్తే అది వారి జీవితాన్ని ఆనందమయం చేస్తుందని ఆమె అన్నారు. మాజీ సర్పంచ్ పెద్దగోని అంజయ్య, పలువురు వార్డు మెంబర్లు, మహిళలు సమావేశంలో పాల్గొని ప్రసంగించగా సుమారు రెండు వందల మంది మహిళలు హాజరయ్యారు.

# వరంగల్ వార్త



మంగళవారం 18, డిసెంబర్ 2001 | 12 పేజీలు


## పాడి పరిశ్రమపై శ్రద్ధ వహించాలి

పెద్దపహాడ్ (జనగామ టౌన్), డిసెంబర్ 17 (ప్రభాతవార్త) : పాలతో ఆరోగ్యం, ఆదాయం సమకూరుతున్నందున కరువు ప్రాంతమైన జనగామ మండలం రైతులు పాడి పరిశ్రమపై శ్రద్ధ వహించాలని జనగామ వెటర్నిటీ డాక్టర్ టి.రవీందర్ అన్నారు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో రుద్రమ దేవి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వివిధ సంస్థలు పాడి గేదెల కోసం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా జనగామ పాలకేంద్రం మేనేజర్ ఎన్. రవీందర్‌బాబు, సుంకరి యాదగిరి, టి. లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం 17, నవంబర్ 2001

ఆంధ్రప్రభ

# పొదుపు సంఘానికి రూ. 26 లక్షల పంపిణీ

(ఆంధ్రప్రభ విలేఖరి)

జనగామ, నవంబర్ 16: జనగామలోని రుద్రమదేవి పరస్పర సహాయ పొదుపు సంఘాని శుక్రవారం 26 లక్షల రూపాయలను కాకతీయ గ్రామీణ బ్యాంకు అందజేసింది. 288 సభ్యులకు గాను35లక్షల రూపాయలు మంజూరు కాగా మొదటి విడతగా 26 లక్షలను విత రణ చేశారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షతన స్థానిక పాల శీతలీకరణ కేంద్రంలో జరిగిన సమావేశంలో జనగామ ఎంఎల్ఏ పొన్నాల లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రంలోనే ఉత్తమ యాక్స్ సొసైటీగా అవార్డును సాధించిన రుద్రమదేవి పొదుపు సంఘం తన ప్రతిష్టను అవిధంగానే కాపాడుకోవాలన్నారు.

6300 మంది సభ్యులతో 38 గ్రామాల్లో విస్తరించిన ఈ సంఘానికి కాకతీయ గ్రామీణ బ్యాంకు మూడవవిడతగా కోటి రూపాయలను అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఈ లాంటి సంఘాలుండడం ఆర్థిక ప్రగతికి నిదర్శనమన్నారు.

పాల ఉత్పత్తిలోకూడా ఈ సంఘం ఎంతో చొరవ తీసుకుంటుందని, వ్యవసాయ ఇతర రంగాల్లో చొరవ తీసుకోవాలన్నారు.

నాబార్డ్ ఎజిఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ తీసుకున్న అప్పులను సభ్యులు తిరిగి సకాలంలో చెల్లించినప్పుడే ప్రగతి సాధిస్తుందన్నారు.

కృషి బ్యాంకు వ్యవహారం తర్వాత ప్రజలు తమ డబ్బు విషయంలో నమ్మకాన్ని కోల్పోతున్నారని, బ్యాంకులు నిబంధనలను మరింత జటిలం చేశాయన్నారు.

కెజిబి చేర్మెన్ జగన్‌మోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక ప్రగతిని సాదించడంద్వారా సమాజంలో వారికి గౌరవం పెరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మాణిక్యరావు, పాల ఉత్పత్తుల సమాఖ్య డిడి రామానుజాచారి, జిల్లా సహకార అధికారి నరసింహాచారి, సబ్ డివిజనల్ సహకార అధికారి బిక్షపతి, బలహీనవర్గాల అభివృద్ధి సేవాసంఘం చేర్మెన్ పి. జజి, నిర్వాహకులు ఎస్. యాదగిరి, లక్ష్మణ్, జనగామ మునిసిపల్ చేర్మెన్ డాక్టర్ కరుణాకర్‌రావు, ఎంఆర్ఓ గోవిందరాజు, పోతన సూపర్ బజార్ చేర్మెన్ చంచారపు శ్రీనివాసరెడ్డి, పాల ఉత్పత్తిదారుల జిల్లా అధ్యక్షులు మర్రి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.